ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 8, 2016,

ఇరవై ఆరవ సమావేశం, సంపుటం– I, నంబరు–1,

మన్మథ నామ సం. మాఘ బ.14

**TUESDAY, THE 8TH DAY OF MARCH, 2016,**

**TWENTY SIXTH SESSION, VOLUME - I, NO.1**

**18th PHALGUN, 1937 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**ప్రధాన అధికారులు**

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ వాకాటి నారాయణ రెడ్డి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు<br>శ్రీ మెట్టు గోవింద రెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## మంగళవారం, మార్చి 8, 2016.

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం – ప్రకటన

(2) ప్రశ్నోత్తరాలు

(3) సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

అ) 2014, జూన్ 1వ తేదీతో ముగిసే సంవత్సరానికి, ఆంధ్రప్రదేశ్ నూతన మరియు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ లిమిటెడ్ 45వ వార్షిక నివేదిక, 1956 కంపెనీల చట్టంలోని 617,619 (1), 619(ఎ) (1)(ఎ),619–ఎ(3) సెక్షన్ల క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.

ఆ) 2009–2010,2010–2011 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ లిమిటెడ్, 49వ, 50వ వార్షిక నివేదికల 1956, కంపెనీల చట్టంలోని 619(2) సెక్షను కింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ

(4) సభా సమక్షంలో పెట్టబడిన పత్రం

2016, మార్చి 5 వతేదీన జరిగిన కార్యక్రమ సలహా సమితి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై నివేదిక ప్రతి సమర్పణ.

(5) మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి పీతల సుజాత చేయు ప్రకటన

(6) గవర్నరు ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానం

----

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

## మంగళవారం, 8వ తేది, మార్చి, 2016

----

(వందేమాతరం గీతాలాపనతో ఉ.10.00 గంటలకు సభ ప్రారంభమైనది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

* * *

MR. CHAIRMAN:

**1. సభా కార్యక్రమం – ప్రకటన:**

**ANNOUNCEMENT**

I have to acquaint the House that on 5th March, 2016 the Governor was pleased to address the Members of both the Houses of Legislature and a true copy of the address has been laid on the Table of the House.

Now, Question Hour. First Question [LCQ No.8831 (Starred)] postponed at the request of the Member. Second Question (LCQ No.8805).

## 2.ప్రశ్నోత్తరాలు :

### ఇ–పాస్ వ్యవస్థ ద్వారా బియ్యం

ప్రశ్న నెం. 8805 (2)
శ్రీ బి.చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రజా పంపిణీ వ్యవస్థలో ఇటీవల ప్రవేశపెట్టిన ఇ–పాస్‌లో వేలిముద్రను వినియోగించుకోవడంలో కొన్ని బిపిఎల్ కుటుంబాలు విఫలమైనందున వారికి సబ్సిడీ బియ్యాన్ని నిరాకరించడమయిందన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, వారికి బియ్యాన్ని సమకూర్చడానికి తీసుకున్న ప్రత్యామ్నాయ చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీమతి పరిటాల సునీత):

అ) లేదండీ.

ఆ) కార్డుదారులు బయోమెట్రిక్ గుర్తింపు విఫలమైనచో ఐరిస్ గుర్తింపు తీసుకోబడును. రెండు విధాల గుర్తింపు విఫలమైనచో విఆర్‌ఓ ప్రమాణీకరణ ద్వారా నిత్యావసర సరకులను పంపిణీ చేయబడుతుంది. ఆవిధంగా కార్డుదారులకు నిత్యావసర సరుకుల పంపిణీ నిరాకరించకుండా చర్యలు తీసుకోబడుతున్నవి.

శ్రీ బి. చంగల్ రాయుడు (శాసనసభ నియోజక వర్గం) : అధ్యక్షా, నేను మొన్న జన్మభూమి కార్యక్రమంలో మా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు వెళ్లాను. చాలా చోట్ల వేలిముద్రలు పడలేదని, అలాపడని వారికి ఐరిస్ ద్వారా బియ్యాన్ని ఇస్తామని ఆదేశాలు జారీ చేశారు. అవి రెండూ పని చేయనందువల్ల డిసెంబరు మరియు జనవరి నెలల్లో అసలు బియ్యం ఇవ్వలేదు. ఇది నగ్న సత్యం. మేము ఇంతకు ముందే ఒక చిన్న సూచన చేశాము. అదేమంటే పెన్షన్ తీసుకునే వారు మూడు నెలలు వెయిట్ చేస్తున్నారు. వారికి మూడునెలలది కలిపి ఒకేసారి ఇస్తున్నారు. అదేవిధంగా ఎవరికైతే వేలిముద్రలు, ఐరిస్ పనిచేయక బియ్యం రాలేదో వారికి కూడా పెన్షన్ ఇచ్చినట్లుగానే, బియ్యాన్ని కూడా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అలాగే, చిత్తూరు జిల్లాలో 11 లక్షల రేషన్ కార్డులు ఉంటే, డిసెంబరు నెలలో దాదాపు 97 వేల కార్డుదారులకు బియ్యం ఇవ్వలేదు. జనవరి నెలలో దాదాపు అది 85 వేలకు పడిపోయింది. రాష్ట్రం మొత్తం మీద పది లక్షల మంది కార్డుదారులకు బియ్యం ఇవ్వలేదు. ఇది నగ్న సత్యం దీనిలో ఏమాత్రం అనుమానం లేదు. దీనికి ఆల్టర్నేటివ్ కనుక్కోమన్నాను. వేలిముద్రలు పడనందువల్ల మంత్రిగారు వరదలలో లెప్రసీ కాలనీకి వెళ్లారు. వారు మౌఖికమైన ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ డిసెంబరు నెలలో వారికి బియ్యం ఇవ్వలేదు. జనవరి మరియు ఫిబ్రవరి నెలలలో

ఇచ్చారు. ఇప్పటివరకు కూడా మొత్తం మీద వేలిముద్రలతోను, ఐరిస్ తోను సరిపోలని వారి సంఖ్య చాలా ఉంది. ఈ సందర్భంగా మీ ద్వారా కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఏదోఒక మోడల్‌ని తీసుకుని ప్రభుత్వం బియ్యం ఇవ్వాలి. రానటువంటి వారికి రెవెన్యూ డిపార్టుమెంటు ద్వారా విఆర్‌ఓల ద్వారా గుర్తించి బియ్యం ఇస్తామంటున్నారు. ఇప్పటివరకు బియ్యం ఇవ్వనటువంటి వారి సంఖ్యను సభ దృష్టికి తీసుకురావాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నేను ప్రజానీకంలోకి వెళ్లినప్పుడు వాళ్లు నాతో ప్రాక్టికల్‌గా అన్న మాటలేమంటే తాము స్వయంగా డీలరు దగ్గరకు వెళ్లినప్పటికీ మీరు పనికి రారు, మీ వేలిముద్రలు, మీ కళ్లు మాత్రమే పనికి వస్తాయని తమని డీలర్లు వెనక్కి పంపిస్తున్నారన్నారు. తాము ఒకటికి రెండు మూడుసార్లు తిరగవలసి వస్తున్నదని, 15వ తారీఖు లోపే వెళ్లినప్పటికీ బియ్యం తమకి రావడం లేదని, ఏదో ఒక రూపంలో బియ్యం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకురమ్మని ప్రజానీకం చెబుతున్నారు. అధ్యక్షా, సంక్రాంతికి ఉప్పు, పప్పు, బియ్యం ఇవ్వడానికి చాలా మంచి మంచి పేర్లు పెట్టారు.

MR. CHAIRMAN: Changal rayudu garu, are you making a statement or seeking information?

SRI B. CHANGAL RAYUDU: It is not a statement. It is only a suggestion to the Government through you Sir. ఈ ఇ-పాస్ విధానం ద్వారా బియ్యం ఇవ్వనటువంటి వాళ్లకు, ఈ ఇ-పాస్‌కు తెలుగులో మంచి పేరు పెట్టవలసిందిగా నేను ప్రతిపాదిస్తున్నాను. ఆ పేరును మీరు పెట్టినా సరే. లేదా నన్ను సజెషన్ ఇవ్వమన్నా ఇస్తాను. "చంద్రన్న ఎగనామం " అని పేరు పెట్టి......

శ్రీమతి పి. శమంతకమణి (శాసనసభ నియోజక వర్గం) : చెంగల్ రాయుడు గారు మీరు పెట్టిన పంగనామాలు చాలు.

MR. CHAIRMAN: Changal Rayudu garu, let the Minister answer. You are inferring conclusions. Don't provoke, let the House go smooth. You have told the defects. Why do you provoke the Government unnecessarily?

శ్రీమతి టి. రత్నబాయి (నామినేటెడ్) : అధ్యక్షా, వేలిముద్రల సమస్య గిరిజన ప్రాంతాలలో చాలా ఎక్కువగా ఉంది. చాలా దూరం నుండి అక్కడికి వచ్చిన వాళ్లు వేలి ముద్రలు పడడం లేదు, మీ ఐరిస్ కార్డులు బాగోలేవని అంటున్నారు. ఐటీ శాఖ కంప్యూటర్లు కూడా పని చేయడం లేదు. అక్కడకు వచ్చిన జనం చాలా దూరం నుంచి వస్తున్నారు. వాళ్ల దగ్గర డబ్బులు లేకపోయినా వారు చాలా దూరం నుంచి వస్తే, వారికి బియ్యం లేవంటున్నారు. గిరిజనులకు ఎంతశాతం బియ్యం ఇచ్చారనేది దయచేసి మంత్రిగారిని చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. Thank you Sir.

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు (శాసనసభ నియోజక వర్గం) : అధ్యక్షా, ఈ వేలిముద్రల వ్యవహారం ప్రతి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ దగ్గర, అటు పెన్షన్‌లు ఇచ్చే దగ్గర, ఇటు రేషన్ ఇచ్చే దగ్గర తీవ్రమైన సమస్యలు కల్పిస్తున్నది. దీనికి అదనంగా ఇ-పాస్ సిస్టమ్ ఇంట్రడ్యూస్ చేసిన తరువాత కొన్ని రోజులు సర్వర్ పనిచేయకపోవడం, కొన్నిరోజులు కరెంటు పోవడంతో ఈ రేషన్ సప్లైలో తీవ్రమైన విఘాతం కలుగుతోంది. అనేక సందర్భాల్లో ఈ విషయాన్ని అధికారుల దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకువెళితే ఒక నెలా, రెండు నెలలలో సరి చేస్తామని సమాధానం చెప్పారు. అయితే అది ఇంకా కొనసాగుతోంది.

మరొక విషయం ఏమిటంటే, ఎన్ని మిషన్లలో థంబ్ ఇంప్రెషన్‌కు సంబంధించి ఎంతమందికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి? ఐరిస్‌లో ఎంతమందికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి? ఈ ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ఒక నెల, రెండు నెలలు అయినా వారికి రేషన్ దొరకకపోతే, మూడవ నెలకు అయినా, పై రెండు నెలల సరుకులను ప్రభుత్వం అందించే అవకాశం లేదు ఎందుకంటే, సిస్టంలో ఆ రకంగా ఉంది. గడచిన రెండు నెలల సరుకులు అందించడానికి అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు కాబట్టి, ఏ పొరపాట్ల వలనైనా కానీ, పేదలకు రేషన్ కానీ, పెన్షన్ కానీ దొరకక పోయినట్లయితే, అన్ని నెలల పెండింగు సొమ్మును, సరుకును వారికి ఇచ్చేందుకు ప్రభుత్వం తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా, గిరిజన తండాలు, గిరిజన ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాలు మొదలైన మారుమూల ప్రాంతాలలో కూడా రేషన్ షాపులు, వృద్ధాప్య పింఛన్ తీసుకునే కార్యాలయాలు చాలా దూరంగా ఉంటున్నాయి. ప్రస్తుత ప్రభుత్వానికి అవకాశం దొరికితే, గత ప్రభుత్వాలు వృద్ధాప్య పింఛన్లు ఏర్పాటు చేసినట్లుగానే అధికారులు ఆ వృద్ధుల ఇళ్ళకు వెళ్ళి వారికే పెన్షన్లు అందించే విధంగా చర్యలు తీసుకుంటేనే ఇది సాధ్యమవుతుందని తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయాన్ని ప్రభుత్వం గతంలోనే ఆలోచించి, అమలు చేస్తున్నామని చెబుతున్నారు కానీ, గిరిజన ప్రాంతాలలో మాత్రం ఆచరణలో ఎక్కడా అమలు జరగడం లేదు. కాబట్టి, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తగిన విధంగా స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ రాము సూర్యారావు (ఉపాధ్యాయ నియోజక వర్గం– తూర్పు మరియు పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో రేషన్‌ను ఇంటికి వెళ్ళి ఇచ్చే కార్యాక్రమాన్ని ప్రభుత్వ యంత్రాంగం చేపట్టింది. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తే మంచిదనేది నా అభిప్రాయం.

శ్రీ మేకా శేషుబాబు (స్థానిక సంస్థలు–పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, ఈ సమస్య ప్రతిచోటా ఉన్నది. ఈ సమస్యల వలన పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దానికితోడు ఈ పేర్లను ఆన్‌లైన్‌లో పెట్టడం వలన చాలామంది పేర్లు లేకుండా పోవడం వలన వారందరూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. మా పాలకొల్లు నియోజక వర్గంలో సుమారు 1500 మందికి రేషన్ రావడం లేదని వారందరూ ఫిర్యాదులు చేయడం జరిగింది. అన్ని ప్రాంతాలలో కూడా ఆన్‌లైన్‌లో పేర్లు లేకపోవడం వల్ల వారికి రేషన్ ఇచ్చే పరిస్థితి ఉండడం లేదు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని గౌరవ మంత్రిగారు వారందరిని పరిరక్షించే విధంగాను, మరియు వారికి తక్షణమే రేషన్ వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, ఈ–పాస్ విధానం పెట్టిన తరువాత నూటికి 90 శాతం మంది ఎవరైతే అర్హులు ఉన్నారో, వారందరూ రేషన్ తీసుకుంటున్నారు. 1, 2 శాతం మంది మాత్రం థంబ్ ఇంప్రెషన్ సరిగా పడకపోవడం, మొదలైన కారణాలవల్ల కొంతమంది ఇబ్బందులు పడుతున్నారు. అయితే, గత ప్రభుత్వంలో నాయకులు

ఇళ్ళ వద్దే కూర్చుని సుమారు 100 కార్డులు, 50 కార్డులు పెట్టుకోవడం, బినామీ కార్డులు పెట్టుకుని, ఆ బియ్యాన్ని పశువులకు వేస్తున్నారు. అప్పుడు కేవలం ఆ బియ్యం పశువులు తినేవి. ఇప్పుడు నూరు శాతం ప్రజలు ఆ బియ్యాన్ని తింటున్నారు. గతంలోకి, ఇప్పటికీ అది తేడా. ఎక్కడైతే థంబ్ ఇంప్రెషన్ వల్ల పేద ప్రజలు రేషన్ దొరకక ఇబ్బంది పడుతున్నారో, వాటినన్నింటిని రెక్టిఫై చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. కొంతమంది వృద్ధాప్య పింఛను దారులకు కూడా వారి వేలి ముద్రలు టాలీ కావడం లేదు కావున, వాటినన్నింటిని ఏ విధంగా పరిష్కరించాలో ఆలోచించి, సత్వరమే వారికి న్యాయం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. ఈ విధంగా నూరు శాతం మనం ఎచీవ్ అయినట్లయితే అందరికీ ఉపయోగంగా ఉంటుంది. అయితే, గౌరవ సభ్యులు శ్రీ బి. చంగల్ రాయుడు గారు చెప్పినట్లుగా, కొన్ని పేర్లు గత ప్రభుత్వంలో పెట్టవలసిన పేర్లు అవి. ప్రస్తుతం ఆయన ఇంకా అలవాటు పడలేదు. ఇప్పుడు మార్చాలని చూస్తున్నారు. ప్రభుత్వం నూరు శాతం చెప్పిన పెన్షన్లు అయినా, రేషన్ అయినా కూడా ఈ-పాస్ విధానం వచ్చిన తరువాత మధ్యలో ఉండే బ్రోకర్లు, దళారులు చాలామంది ఎలిమినేట్ అయిపోయారు. థంబ్ ఇంప్రెషన్ అని ఎప్పుడైతే అన్నారో, 20 ఎకరాలు, 30 ఎకరాలు ఉన్న వారు కూడా వ్యక్తిగతంగా షాపులకు వెళ్ళాలి కాబట్టి, వారందరూ అవమానంగా భావించడం వలన ఆ శాతం కూడా తగ్గింది. అటువంటి వివరాలను కూడా వెల్లడించాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బి. చంగల్ రాయుడు గారు మాట్లాడింది చాలా పొరపాటు. ఎందుకంటే, పెద్దలు మా ప్రభుత్వం గురించి, చేస్తున్న పనుల గురించి చాలా గొప్పగా చెబుతారు, పొగడతారని అనుకున్నాను. ఎందుకంటే, ఇ-పాస్ మిషన్లు పెట్టిన తరువాత ప్రభుత్వానికి చాలా వరకు ఖర్చులు మిగిలాయని మీ అందరికీ తెలుసు. కానీ, చాలావరకు ఇ-పాస్‌లు పెట్టడం వలన కొన్ని పొరపాట్లు, ఇబ్బందులు జరగడమనేది వాస్తవం. ఇప్పుడు ఇ-పాస్‌లు పెట్టడం వలన సుమారు ఒక కోటి, 37 లక్షల రేషన్ కార్డులు, ఇ-పాస్ ద్వారా సుమారు ఒక కోటి, 15 లక్షల మందికి వేలి ముద్రల ద్వారా, ఐరిస్ ద్వారా సుమారు 1,60,000 మందికి కార్డులు ఇవ్వడం, విఆర్‌ఓల ద్వారా సుమారు 43,000 మందికి కార్డులను అందజేయడం జరిగింది. తద్వారా కేవలం ఫిబ్రవరి నెలలో రేషన్‌ను అందించడం జరిగింది. ఇక ఈ నెలలో ఇప్పటివరకూ చూసినట్లయితే, దాదాపు 75 శాతం ఇ-పాస్ ద్వారా రేషన్‌ను అందించడం జరిగింది. సుమారు కోటీ మూడు లక్షల మంది కార్డు దారులు రేషన్‌ను తీసుకున్నారు. అదేవిధంగా, వేలి ముద్రల ద్వారా సుమారు కోటీ ఎనభై వేల మందికి ఐరిస్ ద్వారా 1,62,000 మందికి, విఆర్‌ఓల ద్వారా సుమారు 30,000 మందికి రేషన్‌ను ఈరోజు వరకు అందజేయడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అంతేగాకుండా, ఇ-పాస్ పెట్టడం ద్వారా మన ప్రభుత్వానికి కూడా కొంత శాతం మేర బియ్యం కూడా మిగిలాయని తెలియజేస్తున్నాను. అదేవిధంగా, గిరిజన ప్రాంతాలలో కూడా పాత పద్ధతిలోనే అక్కడి ప్రజలకు రేషన్ అందజేయడం జరుగుతోంది. గిరిజన ప్రాంతాలలో ఇ-పాస్‌ను ఉపయోగించడం లేదు. ఎందుకంటే, అక్కడ సిగ్నల్ సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి కావున పాత పద్ధతిలోనే రేషన్‌ను అందించడం జరుగుతోంది. గత రెండు మాసముల నుంచి అక్కడ టవర్లను ఏర్పాటు చేయడం వలన ప్రస్తుతం సిగ్నల్ సమస్యలు కూడా లేవని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రస్తుతం ఈ నెలలో ఇప్పటివరకూ సుమారుగా కోటీ మూడు లక్షల మంది వరకూ రేషన్‌ను అందించడం జరిగిందని మరొకసారి గౌరవ సభ్యులకు తమ ద్వారా

తెలియజేస్తున్నాను. ఒకవేళ ఎవరికైనా థంబ్ ఇంప్రెషన్ వలన కానీ, ఇతర కారణాల వలన ప్రజలు ఏవైనా సమస్యలను ఎదుర్కొనేటట్లయితే, విఆర్ఓల ద్వారా వారికి రేషన్‌ను అందించే విధంగా తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇదే అంశాన్ని తాము ఆయా జిల్లాల కలెక్టర్లకు, జె.సి.లకు కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. విఆర్ఓల ద్వారా పేద ప్రజలకు రేషన్ పంపిణీ కూడా జరుగుతోంది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, ఎంతమంది పేదవారికి రేషన్ సప్లయ్ చేయలేకపోయారో చెప్పవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత: అధ్యక్షా, ఇప్పటివరకూ సుమారు 86 శాతం మేర ఈ-పాస్ ద్వారా పేద ప్రజలందరికీ రేషన్ అందిస్తున్నాము. మిగిలిన 14 శాతం మందికి అంటే, ఎవరికైనా థంబ్ ఇంప్రెషన్ పడకపోయినా, ఐరిస్ ద్వారా ఏదైనా సమస్యలు వచ్చినా కూడా వారికి విఆర్ఓల ద్వారా రేషన్ అందించే ఏర్పాట్లు చేస్తున్నాము. ఎందుకంటే ఈ పథకం పేదవారికి పంపిణీ చేసేది కాబట్టి ఏ పేదవారు కూడా రేషన్ అందక ఉపవాసం ఉండకూడదనే ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారు పెట్టిన పథకం ఇది. గత 10 సంవత్సరాలలో డీలర్లు చాలా రకాలుగా రేషన్‌ను దోచుకుంటూ, పేదవారికి పంపిణీ చేయని పరిస్థితులలో ఉన్నారని గౌరవ సభ్యులు పలుమార్లు చెప్పారు. కానీ, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఇ-పాస్ విధానం ద్వారా ప్రతి కార్డుదారుడు స్వయంగా వెళ్ళి రేషన్ తీసుకుంటున్నారని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. ఇ-పాస్ విధానం ద్వారా బియ్యంలో కేంద్రానికి సుమారు రూ.370కోట్లు, మన రాష్ట్రానికి సుమారు రూ.100 కోట్ల వరకు మిగులు వచ్చింది. పంచదారలో కూడా కేంద్రానికి రూ.15కోట్లు, రాష్ట్రంలో రూ.1,77 లక్షలు మిగిలిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే, గోధుమ పిండికి సంబంధించి కేంద్రానికి సుమారు రూ. 6 కోట్లకు పైగా మిగిలింది. మన రాష్ట్రంలో ఇ-పాస్ విధానం పెట్టిన దగ్గర నుంచి దాదాపు రూ.493కోట్లు ప్రభుత్వానికి మిగల్చడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఏ ప్రాంతంలోనైనా ఇ-పాస్ ద్వారా సక్రమంగా పంపిణీ జరగకపోతే, వాటిని మా దృష్టికి తీసుకురావాలని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## గీతా మందిరాలు

ప్రశ్న నెం.8802 (3)
శ్రీ గౌనివారి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో గీతా మందిరాలను నిర్మించేందుకు టిటిడి ఏదేని కార్యక్రమాన్ని చేపట్టిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పి. మాణిక్యాలరావు):

(అ) అవునండీ.

| | | | |
|---|---|---|---|
| (ఆ) | (i) | మంజూరైన గీతా మందిరాల సంఖ్య | 374 |
| | (ii) | పూర్తయిన గీతా మందిరాల మొత్తం సంఖ్య | 67 |
| | (iii) | (అ) జిల్లా కలెక్టర్లకు విడుదల చేసిన మొదటి వాయిదా | 51 |
| | | (ఆ) జిల్లా కలెక్టర్లు వాపసు చేసిన మొదటి వాయిదా | 20 |
| | (iv) | వాపసు చేసిన రూ.15,000/ల విరాళ మొత్తం (మార్గదర్శకాలను నెరవేర్చనందున) | 127 |
| | (v) | నెరవేర్చవలసిన మార్గదర్శకాలు | 109 |

అధ్యక్షా, ఈ స్కీము 2003వ సంవత్సరం నవంబరు నెలలో ప్రారంభమై, జూలై, 2004తో ముగిసింది. ఆ సమయంలో అప్లై చేసిన వారు మరియు గీతా మందిరాల నిర్మాణాన్ని మొదలు పెట్టిన వారు, మధ్యలో ఉన్న నిర్మాణాలను పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు నిర్ణయం తీసుకోవడం జరిగింది.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు (నామినేటెడ్): అధ్యక్షా, ఈ గీతా మందిరాలను గ్రామాలలో నిర్మించాలనే ఉద్దేశ్యం, ధర్మ ప్రచార పరిషత్ ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం చేసే కార్యక్రమాలతో పాటు, గ్రామాలలో కూడా ఒక దేవాలయాన్ని నిర్మిస్తే బావుంటుందన్న ఆలోచనతో గత ప్రభుత్వం 2003వ సంవత్సరంలో నిర్ణయం తీసుకుంది. అప్పుడు నేను కూడా అక్కడ బోర్డు సభ్యుడిగా ఉన్న సందర్భంలో ఈ స్కీమును తీసుకురావడం జరిగింది. అప్పట్లో మందిరాల నిర్మాణ వ్యయాన్ని సుమారు రూ.1,50,000గా అంచనా వస్తే, 10 శాతం చొప్పున ప్రభుత్వాలు గ్రామాలకు సమకూర్చడం, గ్రామస్థుల సహకారంతో కూడా చాలామంది ముందుకు వచ్చి, ఆ కార్యక్రమాలను చేసుకోవాలని అనుకున్నారు. కానీ, కొన్ని కారణాలవలన ఏమయినాయో నాకు తెలియదు కానీ, 2004వ సంవత్సరం తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని నిలిపివేయడం జరిగింది. మా రిక్వెస్టు ఏమిటంటే, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలను చేస్తున్నారు. తిరుపతిలో దేవుడి హుండీకి కూడా హిందువులు ఎక్కువగానే డబ్బులు సమర్పిస్తున్నారు కాబట్టి, చాలా భాగం ఎక్కువగానే హరిజన, గిరిజన వాడలు, మరికొన్ని గ్రామాలలో బి.సి.లు, ఇతర కులాల వారు ఉన్నచోట్ల ఈ గీతామందిరాలను ఏర్పాటు చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. ప్రస్తుత అంచనా వ్యయం ప్రకారం ఈ గీతా మందిర నిర్మాణాలను కొనసాగిస్తే చాలా మంచిదని, మంచి ఫలితాలు ఇస్తాయని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇది చాలా మంచి కార్యక్రమం. ధర్మ ప్రచార పరిషత్ ద్వారా చేసే కార్యక్రమాలలో గీతామందిరాలను గ్రామాలలో పెట్టడం, శాంతిపురం మండలం రామకుప్పంలో ఒక బ్రహ్మాండమైన దేవాలయాన్ని చాలా బాగా కట్టడం జరుగుతోంది. కొన్ని గ్రామాలలో ఈ విధంగా చాలా బ్రహ్మాండంగా ఈ దేవాలయాల నిర్మాణాన్ని చేస్తున్నారు కాబట్టి, ఇటువంటి కార్యక్రమాలను కొనసాగించాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

**ఉ.10.20**

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు : అధ్యక్షా, సభ్యులు శ్రీ గౌనివారి శ్రీనివాసులు గారు చెప్పిన విషయాలను తప్పకుండా పరిశీలిస్తాము. ఇప్పటికి కూడా దేవాలయాల నిర్మాణ పథకం కొనసాగుతోంది. గీతా మందిరాల నిర్మాణం మాత్రమే ఆగింది తప్ప, దేవాలయాల నిర్మాణం

మాత్రం కొనసాగుతోంది. అలాగే, ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.5 లక్షలతో ఒక దేవాలయం, రూ.8 లక్షలతో ఒక దేవాలయం నిర్మించేలా రెండు పథకాలను ప్రారంభించడం జరిగింది. రూ.5 లక్షలతో చేపట్టే పథకంలో ఎలాంటి కంట్రిబ్యూషన్ లేకుండానే ఆ ప్రాంతంలో దేవాలయం కట్టాలని నిర్ణయించడం జరిగింది. అయితే, రూ.8 లక్షలతో చేపట్టే పథకంలో లక్ష రూపాయల వరకు స్థానికుల కంట్రిబ్యూషన్ ఉండాలని ఒక నిర్ణయం తీసుకుని ఈ పథకాన్ని కూడా అమల్లోకి తీసుకురావడం జరిగింది.

అధ్యక్షా, ఎక్కడైనా ఒక దేవాలయం నిర్మించాలంటే, ఆ ప్రాంతం ఎస్సీ, ఎస్టీ, బీసీ ఏరియా అయితే, ఆ ప్రాంతానికి సంబంధించిన ఎవరైనా ఒక వ్యక్తి అర్చకత్వంలో శిక్షణ పొంది ఉండి దేవాలయంలో అర్చకుడిగా బాధ్యతలు తీసుకుంటే, వాళ్లకు ధూపదీప నైవేద్యం పథకం క్రింద నెలకు రూ.5000 మొత్తాన్ని ఆ వ్యక్తికి ఇచ్చి ఆ దేవాలయాల్లో నిరంతరం పూజా కార్యక్రమాలు జరిగే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. సభ్యులు సూచించిన విధంగానే దేవాలయాల నిర్మాణ పథకం ఉంది. ఆయన చెప్పిన విధంగా ఇంకా ఏ రకంగా ధర్మ ప్రచారం చేయగలుగుతామన్న విషయంలో తప్పనిసరిగా సభ్యులతో మాట్లాడి, అవకాశం ఉంటే అదనపు సేవలందించడానికి కూడా ప్రయత్నం చేస్తాము.

## రైతుల ఆత్మహత్యలపై నివేదిక

ప్రశ్న నెం.8864 (4)
సర్వశ్రీ పీరుకట్ల విశ్వప్రసాద రావు, మహమ్మద్ జానీ, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రైతుల ఆత్మహత్యలపై నివేదిక సమర్పించాలని హైకోర్టు ఉత్తరువులు జారీ చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ, అగ్రి-ప్రాసెసింగ్, మార్కెటింగ్, గిడ్డంగుల, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రివర్యులు (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):

అ) అవునండీ.
ఆ) ఈ విషయం గౌరవ హైకోర్టులో ఇంకా పెండింగులోనే ఉన్నది. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

**శాసనపరిషత్తు ప్రశ్న నెం.8864 లోని (బి) ఖండానికి సమాధానం**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో రైతుల ఆత్మహత్యలను నివారించడానికి దార్శనిక చర్యలను తీసుకోవడానికి ఆదేశించాలని కోరుతూ వ్యవసాయ జన చైతన్య సమితి అధ్యక్షులు శ్రీ రామయ్య యాదవ్ మరియు ఇతరులు హైకోర్టులో నెం.279/2015 ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు.

సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలను సమకూర్చడం, సాగు వ్యయాన్ని తగ్గించడం కోసం సకాలంలో సాంకేతిక అంశాలను అందించడం, సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడం, ఇన్‌పుట్ సబ్సిడీ మొదలైనవి అందించడం ద్వారా మరియు రైతులకు అవసరమైన అన్ని అవసరాలను నెరవేరుస్తూ ప్రభుత్వం వీలయిన అన్ని చర్యలను తీసుకుంటుందని తెలుపుతూ శ్రీ రామయ్య యాదవ్ మరియు ఇతరులు దాఖలు చేసిన రిట్ పిటీషన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సవివరమైన కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేసింది.

పిటీషనర్లు / రైతు సంఘాలతో ఒక సమావేశం ఏర్పాటుచేయాలని 21-12-2015న హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. తదనుసారంగా, వ్యవసాయ & సహకార శాఖ, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి 31-12-2015న సమావేశాన్ని నిర్వహించి రైతు సంఘాల నుండి సూచనలను ఆహ్వానించారు.

ఆపదలో ఉన్న రైతుల సమస్యలను ప్రత్యక్షంగా గానీ / పరోక్షంగా గానీ పరిష్కరించగలిగే అనేక/వివిధ సమస్యలను పరిష్కరించవలసిందిగా సమావేశానికి హాజరైన వివిధ సంఘాల సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

పరిపాలనా స్థాయిలో తక్షణమే పరిష్కరించగలిగే అంశాలను తెలియజేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వ్యవసాయ) ఫోరంను కోరారు. విధానపరమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, బ్యాంకులు, బీమా కంపెనీలు మొదలైన వాటి ద్వారా పరిష్కరించడమవుతుంది.

04-01-2016న ప్రభుత్వం స్థాయి వివరణను దాఖలు చేసింది. 04-01-2016 నాటి తన మరొక ఉత్తరువులో రైతు సంఘాలు చేసిన సూచనలపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రభుత్వాలను హైకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ఆత్మహత్యలను నివారించడానికి/తగ్గించడానికి కొన్ని నిర్ధిష్ట సూచనలను వారు కోర్టుకు సమర్పించడానికి వీలుగా తమ నివేదికలు పరస్పరం మార్చుకొని ఆ నివేదికలను అధ్యయనం చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను ఆదేశించింది.

హైకోర్టు ఆదేశాల ఆధారంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ఫిర్యాదు దారులు/ రైతు సంఘాలు చేసిన సూచనలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సవివరమైన కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేసింది. 15-02-2016న హైకోర్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆదేశాలను ఇవ్వలేదు. తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే ఆదేశాలు జారీ చేసింది. 08-03-2016న కేసు విచారణకు రానున్నది.

శ్రీ పీరుకట్ల విశ్వప్రసాదరావు (స్థానికసంస్థలు–శ్రీకాకుళం): అధ్యక్షా, రైతుల ఆత్మహత్యలకు సంబంధించి క్షేత్రస్థాయిలో దీన్ని అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. రైతుల ఆత్మహత్యలకు సంబంధించి అనేక కారణాలున్నాయి. ఈ ఆత్మహత్యలు కొనసాగడానికి కారణమేమంటే – చిన్న, సన్నకారు రైతులకు సరైన సమయంలో పెట్టుబడి పెట్టే పరిస్థితులు లేకపోవడం, ఒకవేళ పెట్టుబడి పెట్టినా కూడా వర్షాభావం వల్ల గానీ, సైక్లోన్లు వచ్చి దెబ్బతిన్న పంటలకు తగిన నష్టపరిహారం ఇవ్వకపోవడం వల్ల, ప్రభుత్వం సరైన నష్టపరిహారం చెల్లించకపోవడం వంటివి రైతుల ఆత్మహత్యలకు ప్రధానమైన కారణాలు. అలాగే కొన్ని ప్రాంతాల్లో సక్రమంగా సాగునీరు అందించకపోవడం కూడా పంటలు దెబ్బతినడానికి కొంత కారణంగా ఉంది.

ఏదేమైనా ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు, కోస్టల్ బెల్ట్‌లో చూస్తే హుదూద్, లైలా, జల్, పైలీన్ వంటి తుఫాన్లు ప్రతి సంవత్సరం రావడం వల్ల రైతాంగం పెట్టుబడులు పెట్టి చాలావరకు నష్టపోతున్నారు. పెట్టుబడి పెట్టిన డబ్బులు కూడా తిరిగి రాకపోవడమన్నది రైతులు ఆత్మహత్యలకు పాల్పడడానికి గల మరొక కారణంగా చెప్పాలి.

అలాగే, రైతులకు సంబంధించి విత్తనాల సరఫరా విషయంలో గతంలో శ్రీకాకుళంలో జిల్లా సమావేశంలో కూడా మేము అడిగాము. లాస్ట్ టైం సప్లై చేసిన విత్తనాల్లో బియ్యం గింజలు వచ్చాయి. దానికి కారణాలు ఏమిటని అడిగితే, సాలూరు క్షేత్రం నుండి అవి రావడం జరిగిందని అధికారులు చెప్పడం జరిగింది. దాని మీద జిల్లా సమావేశంలో సరైన చర్చ కూడా జరిగింది. అయినా, వారి మీద సరైన యాక్షన్ తీసుకోకపోవడం వల్ల చాలామటుకు రైతులు కల్తీ విత్తనాల వల్ల ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి, ప్రభుత్వం ఈ ఆత్మహత్యలను తగ్గించడానికి కారణాలు అన్వేషించి, ఏదైతే ఆ రోజున స్వామినాథన్ కమీషన్ వేశారో, ఆ కమిటీ సిఫార్సుల మేరకు రైతులను అన్ని విధాలా ఆదుకోవాల్సిన పరిస్థితి ఉందని ఈ సభ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : హైకోర్టులో పెండింగులో ఉందని చెప్పారు కదా. అది ఎంతవరకు వచ్చింది?

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, ఈ రోజు హైకోర్టులో హియరింగ్ ఉంది. ఇవాళే ఒక డైరెక్షన్ కూడా వచ్చే అవకాశముంది.

శ్రీ మహమ్మద్ జానీ(శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఒక్క ప్రశ్న వేస్తాను.

మిస్టర్ ఛైర్మన్: క్వశ్చన్ ఆల్‌రెడీ వేశారు. మంత్రి గారు జవాబు కూడా చెప్పారు. అదంతా అయిపోయింది.

శ్రీ మహమ్మద్ జానీ: చిన్న ప్రశ్న వేస్తాను. మంత్రి గారు దాని మీద జవాబు చెబుతారు.

మిస్టర్ ఛైర్మన్: రైతుల ఆత్మహత్యలపై హైకోర్టులో ఈ రోజు కేసు విచారణ ఉంది కదా. దాని మీద ముందే ఎందుకు మాట్లాడటం? మీ సప్లిమెంటరీ ఏమిటో చెప్పండి.

శ్రీ మహమ్మద్ జానీ : అధ్యక్షా, హైకోర్టు తీర్పిచ్చిన తరువాత మంత్రి గారు రైతు సమావేశాలు పెట్టారు. రైతులు చాలామంది సలహాలు ఇచ్చారు. ఆ సలహాల మీద ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? రైతులు గవర్నమెంట్‌కు సలహాలిచ్చారు. ఇలా చేస్తే బాగుంటుందని కూడా చెప్పారు. ఆ సలహాల ఆధారంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో తెలపాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మేకా శేషుబాబు: అధ్యక్షా, మా ప్రాంతంలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. గతంలో అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడానికి 80 పర్సంట్, 90 పర్సంట్ ఫుల్ డ్యామేజీ క్రింద రెవిన్యూ, వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేయడం జరిగింది. కానీ, ఇప్పటివరకు ఎక్కడా కూడా ఇన్‌పుట్ సబ్సిడీ జారీ చేయలేదు. గతంలో అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోతే, ఈ రోజేమో నీరందక చాలా చోట్ల పంటలు వేయలేదు, పంటలు వేసిన చోట్ల వ్యవసాయానికి నీరులేక ఇప్పుడు చాలా ఇబ్బంది పడుతున్నారు. పాతిక, ముప్పై వేల వరకు పెట్టుబడి పెట్టి రైతులు ఎదురుచూస్తున్నటువంటి పరిస్థితి, నష్టపోయినటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి, దీని గురించి కూడా మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను.

డా.ఎం.గేయానంద్ (పట్టభద్రుల నియోజక వర్గం-కడప, అనంతపూర్, కర్నూలు): సార్, ఒక్క నిమిషం.

MR.CHAIRMAN: This matter is before the Hon'ble High Court. ఈ విషయంపై మీరు ఎక్కువ డిస్కస్ చేయడమెందుకు? కావాలంటే పోస్ట్‌పోన్ చేసుకోవచ్చు. ఇక్కడ ఒకటి, అక్కడ ఒకటి డిస్కస్ చేస్తే బాగుండదు.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (స్థానిక సంస్థలు-గుంటూరు): సార్, ఈ ఇష్యూ హైకోర్టులో ఉంది. ఈ రోజు క్వశ్చన్ వచ్చింది కాబట్టి ఈ సందర్భంగా ఒక్క విషయం మాత్రం అడుగుతున్నాను. హైకోర్టులో జరిగే చర్చల్లో ఇంటర్‌ఫియర్ కానటువంటి క్వశ్చన్ ఇది. మెయిన్‌గా రెండు విషయాలకు

సంబంధించి ఈ రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి కాబట్టి, కొందరు హైకోర్టు వరకు వెళ్లడం జరిగింది.

అందులో ఒకటేమిటంటే – రైతులకు మినిమం సపోర్టు ప్రైస్ సక్రమంగా రావడం లేదనే దాని మీద చర్చ జరుగుతోంది. ఆ మినిమం సపోర్టు ప్రైస్ రైతులకు అందించడానికి తీసుకున్నటువంటి చర్యలేమిటో మంత్రి గారు తెలిపితే బాగుంటుంది. ఇందులో హైకోర్టులో జరిగే చర్చలో ఇంటర్‌ఫియర్ కావడానికి ఏమీ లేదు. దాన్ని కొంచెం వివరించాల్సిందిగా కోరుతున్నాను.

రెండవదేమంటే – రైతులకు సంబంధించి 184వ ఎస్ఎల్‌బిసి (స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ) ప్రకారం ఉన్నటువంటి బకాయిలు, అలాగే, 192వ ఎస్ఎల్‌బిసి ప్రకారం ఉన్నటువంటి బకాయిలు పోల్చి చూస్తే, రూ.7,433 కోట్లు ప్రభుత్వం వారు రైతుల అకౌంట్లకు జమచేయడం జరిగిందని గణాంకాలు ఇచ్చారు. అయితే, 184వ ఎస్ఎల్‌బిసి ప్రకారం ఉన్నటువంటి రూ.87,612 కోట్లు కాస్తా, 192వ ఎస్ఎల్‌బిసికి వచ్చేటప్పటికి రూ.95,455 కోట్లకు పెరిగింది. రూ.7,433 కోట్లు మీరిచ్చిన తరువాత కూడా ఇంకా పెరిగింది. అంటే ఇచ్చిన మొత్తం వడ్డీలో సగానికి కూడా సరిపోలేదు. రెండో విడత డబ్బులు రిలీజ్ చేస్తామన్నారు. ఎన్నాళ్లకి రిలీజ్ చేస్తారు? రాష్ట్రంలోని రైతులు శాశ్వతంగా రుణగ్రస్తులుగా ఉండేటటువంటి పరిస్థితి ఉత్పన్నమౌతోంది.

**ఉ.10.30**

కాబట్టి, ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం రూ.1,50,000 రుణాల వరకూ రూ.24,50,000 కోట్లు ఇస్తామన్నారు. రోజు రోజుకీ బకాయిలు పెరుగుతున్నాయి. శాశ్వతంగా వారు ఋణగ్రస్తులుగానే ఉండే పరిస్థితి ఏర్పడుతున్నది కాబట్టి ఆ norms ఏవైతే ఉన్నాయో, వాటిని రివైజ్ చేయడానికి ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచిస్తున్నదా అని నేను అడుగుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, సభ్యులు శ్రీ పి. విశ్వ ప్రసాద రావు గారు రైతుల ఆత్మహత్యల మీద మాట్లాడడం జరిగింది. ఈ రోజు కోర్టులో హియరింగ్ కూడా ఉన్నది. వీటిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను కూడా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తాము. చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం వచ్చిన తరువాత రైతుల ఆత్మహత్యలను నివారించడానికి అనేక విధానాలను రూపకల్పన చేశాము. సాయిల్ టెస్ట్‌లను నిర్వహిస్తున్నాము. సాయిల్ హెల్త్ కార్డ్స్ ఇస్తున్నాము. Micro nutrients కి 50 percent సబ్సిడీ ఇస్తున్నాము. విత్తనాలపై 33 శాతం సబ్సిడీ ఇస్తున్నాము. ఫామ్ మెకనైజేషన్ విషయంలో కూడా 70 శాతం వరకూ సబ్సిడీని రైతాంగానికి అందజేస్తున్నాము. అదే విధంగా విత్తనాల అంశమై ఎక్కడైనా కంప్లైంట్ వస్తే వెంటనే వెరిఫై చేసి వారి మీద కేసులను నమోదు చేస్తున్నాము. అటువంటి కంపెనీల మీద యాక్షన్ తీసుకోవడం జరుగుతోంది. గతంలో ఆత్మహత్యలు చేసుకున్నవారికి ఇచ్చే పరిహారం మొత్తం లక్షన్నర ఉండగా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.5 లక్షల వరకూ ఇవ్వడం జరుగుతోంది. సభ్యులు శ్రీ మహ్మద్ జానీ గారు రైతులు ఇచ్చిన సలహాలపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని అడిగారు. రైతు సంఘాలతో హైకోర్టుకు వెళ్లినటువంటి వ్యవసాయ జన చైతన్య సమితి అధ్యక్షులు శ్రీ రామయ్య యాదవ్‌గారు మున్నగువారందరితో సమావేశం ఏర్పాటు చేశాము. వారు ఇచ్చిన సూచనలను

అన్నింటినీ రికార్డ్ చేసి హైకోర్టుకు సబ్మిట్ చేయడం జరిగింది. వాటిమీద ఏ విధంగా చర్యలు తీసుకోవాలనే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోబోతున్నాము.

సభ్యులు శ్రీ మేకా శేషుబాబు గారు నీటి గురించి అడిగారు. ఈ సంవత్సరం అవకాశం ఉన్నంతవరకూ ఆయా జిల్లాలకు ప్రతి ఎకరాకు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఇంకా ఎక్కడైనా సమస్య వచ్చిందంటే, అది శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాంతంలో వచ్చింది కానీ, నాకు తెలిసి గోదావరి జిల్లాలలో నీటి సమస్య అంతగా రాలేదు. అది నా పోర్ట్‌ఫోలియో కాకపోయినా ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో సమస్య ఎక్కువగా వచ్చింది. శ్రీశైలం, నాగార్జునసాగర్ దిగువన ఉన్నటువంటి కృష్ణా పరీవాహక ప్రాంతంలో నీళ్లు లేవు కాబట్టి అక్కడ ఎక్కువ సమస్య వచ్చింది. వాస్తవంగా అక్కడ నీళ్లు లేని దరిమిలా మూడున్నర లక్షల హెక్టార్లలో పంటలు కూడా వేయలేదు. రెండవది, నీళ్లు లేనందువల్ల గానీ, వర్షాలు సకాలంలో పడనందువల్ల గానీ 7 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. అందువల్లనే agricultural growth కూడా తగ్గింది.

పెద్దలు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు MSP గురించి అడిగారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఎమ్ఎస్‌పి తక్కువగా ఉన్నప్పుడు ప్రభుత్వం intervene అయింది. గత సంవత్సరం ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసింది. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్‌లో ఉంటేనే కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తామని చెప్పినా, రాష్ట్రప్రభుత్వమే భరించి 2 లక్షల టన్నుల మొక్కజొన్నలను కొనుగోలు చేశాము. జొన్నలు 30,000 టన్నులు కొనుగోలు చేశాము. అదే విధంగా 3 సంవత్సరాల నుండి నిల్వ ఉన్న శనగలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగింది. పొగాకు విషయంలో కూడా రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి, ధర చాలీ చాలకుండా ఉందని, కిలోకి రూ.20 చొప్పున ఇన్సెంటివ్ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ఏ పంట ఉత్పత్తులకు ఎమ్ఎస్‌పి లేదన్నా వెంటనే ప్రభుత్వం ఇంటర్వీన్ అయి కొనుగోలు చేయడం జరిగింది. పెద్దలు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు చెప్పినట్లు ఋణమాఫీ విషయంలో కూడా రూ.7,433 కోట్లు ఇప్పటివరకూ రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది. మిగతాది కూడా వీలైనంత త్వరగా జమ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నది. రూ.50,000లు ఉన్న ఋణమాఫీని ఏకమొత్తంగా ఒకేసారి పే చేశారు. అంతకన్నా ఎక్కువ మొత్తం ఉన్నవి 4 ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇవ్వవలసి ఉన్నది. రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వం సమాయత్తమవుతున్నది. వీలైనంత త్వరగా రైతుల ఖాతాలలో రెండవ ఇన్‌స్టాల్‌మెంట్‌ను జమ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : ఎమ్ఎస్‌పి పెంచడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా అని నేను అడిగాను. దానికి సమాధానం చెప్పకుండా మంత్రి గారు ధరల స్థిరీకరణ నిధి కింద సరుకులను కొంటున్నామని చెప్పారు. నేను అడిగిన ప్రశ్న వేరు, మంత్రిగారు చెప్పినది వేరు. ఎమ్ఎస్‌పి పెంచడానికి కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తున్నారా? అని నేను అడిగాను. కానీ, ఎక్కడైతే అమ్ముడుపోని సరుకులు ఉన్నాయో వాటిని ప్రభుత్వం కొంటున్నది. అది ధరల స్థిరీకరణ ఖాతా కింద కొంటున్నారు. ఎమ్ఎస్‌పి లేదు కాబట్టి, ఇవన్నీ చేస్తున్నారు. ఎస్ఎల్‌బిసి గురించి నేను చెప్పాను. ఆనాడు రూ.87,612 కోట్లు ఉంది, ఇప్పుడు అది రూ.95,455 కోట్లు వరకూ పెరిగింది. సుమారు రూ.7,433 కోట్లు జమ అయ్యాక పెరిగింది. ఇది ఇలా పెరుగుతూనే ఉంటుంది. ఋణమాఫీ కింద ఇంత ఇవ్వాలి అని పెట్టుకున్నదానిని పెంచడానికి ప్రభుత్వం

ఆలోచిస్తున్నదా? లేకుంటే, వీళ్లు జీవితంలో, జన్మలో ఋణవిముక్తులయ్యే ప్రసక్తి లేనే లేదు. ఏమైనా చెయ్యాలనుకుంటే దాని గురించి చెప్పండి సార్.

డా. ఎమ్. గేయానంద్ : మా అనంతపురం జిల్లాలో జనవరి, ఫిబ్రవరిలో 26 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాయలసీమ మొత్తం అంతా కూడా దాదాపు 280 మంది రైతులు, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఒక్క అనంతపురం జిల్లాలోనే 218 మంది రైతులు ఈ రెండేళ్లల్లో ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రభుత్వాధికారులు ఆత్మహత్యలు చేసుకుంటున్నవారి కుటుంబాల వారిని సుమారుగా 13,15 రకాల సర్టిఫికేట్లు తీసుకురమ్మంటున్నారు. ఆ సర్టిఫికేట్లు తీసుకురావడానికి వీలుకాకపోతే కాంపన్సేషన్ ఇవ్వడానికి ఎగ్గొడుతున్నారు. ఎవరైనా వ్యక్తి చనిపోయిన వెంటనే అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్ నుండి గానీ, పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి గానీ, లేదా ఎమ్మార్వో వెళ్లి పంచనామా చేయాలని ఉంది. కానీ, ఆ పంచనామా చేయడానికి ఎవరూ వెళ్లడం లేదు. వాళ్లకు కాంపెన్సేషన్ రావాలంటే అధికారులు సర్టిఫికేట్ ఇవ్వాలి. కాబట్టి, రైతు కుటుంబాలకు కాంపెన్సేషన్ సరిగ్గా అందడానికి వ్యవసాయ శాఖకు కూడా బాధ్యత ఉంది. కాబట్టి, ఎంతమందికి కాంపెన్సేషన్ ఇస్తున్నారు, తీసుకుంటున్న చర్యలేమిటి, మిగతా డిపార్ట్‌మెంట్స్‌తో ఏ విధంగా కో ఆర్డినేట్ చేస్తున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సోము వీర్రాజు (శాసనసభ నియోజక వర్గం) : అధ్యక్షా, బయట కందిపప్పు కిలో రూ.200లకు అమ్ముతున్నారు. మొదట్లో కందులను క్వింటాలు రూ.10,000లకు కొన్నారు. ఇప్పుడు రైతుల దగ్గర నుండి కందులను రూ.7,000లకు కొంటున్నారు. అందువల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఆత్మహత్యలకు దారి తీస్తున్నది. ఇది చాలా ముఖ్యమైన అంశం. మార్కెట్‌లో కిలో కందిపప్పు రూ.200లకు విక్రయిస్తున్నారు. ఈ విధంగా ఉంటే, అధికారులు ఏం చేస్తున్నారు? ఈ విధంగా అయితే, రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి మార్గం సుగమం చేస్తున్నట్లు అవుతున్నది. గత సంవత్సరం మార్కెట్‌లో ఉల్లిపాయల ధర పెరిగినప్పుడు మంత్రివర్యులు చొరవ చూపించారు. ఈ సంవత్సరం ఉల్లిపాయల ధర విపరీతంగా తగ్గిపోయింది. రైతులు విపరీతంగా ఇబ్బంది పడుతున్నారు. దీని వల్ల కూడా రైతుల ఆత్మహత్యలు జరిగే పరిస్థితి వస్తున్నది. వీటిని కూడా కొనడానికి ఏమైనా అవకాశం ఉందా అని నేను మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. మార్కెట్‌లో రూ.200 కిలో కందిపప్పు అమ్ముతుంటే ప్రభుత్వం ఏం ఆలోచిస్తున్నది? ఈ రెండు విషయాలు స్పష్టంగా తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ రాము సూర్యారావు : రైతు సేవా కేంద్రాలు ఎఫెక్టివ్‌గా పనిచేసినట్లయితే రైతు ఆత్మహత్యలు జరగడానికి ఆస్కారమే ఉండదు. అసలు ప్రభుత్వ పథకాలు ఏ విధంగా ఉన్నాయో రైతులకు తెలియడం లేదు. రైతులకు ఆ పథకాల వివరాలు చెప్పే విధంగా యంత్రాంగం ఎఫెక్టివ్‌గా పనిచేస్తే ఇన్ని ఆత్మహత్యలకు అవకాశం ఉండదు. దయచేసి, ఆ విషయంలో మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN : The matter is sub judice. Today, the Hon'ble High Court is hearing the matter. Still you are discussing. దేనికైనా కొంచెం లిమిట్స్ ఉండాలి.

ఉ.**10.40**

శ్రీ మహ్మద్ జానీ (మైకు లేకుండా): సార్, నేను మిమ్మల్ని అడుగుతున్నాను, హైకోర్టు సభకంటే ఎక్కువ కాదు.

మిస్టర్ ఛైర్మన్: సభ సుప్రీం అనేది నాకు తెలుసు. అందువల్లనే ఈ అంశం కోసం నేను ఇరవై నిమిషాల కంటే ఎక్కువ సమయాన్ని కేటాయించాను. Still I have allowed. Please, take your seat. I have given enough time to all the Members. Mr. Jani, why do you go into the controversy ? It is also a Constitutional Body.

శ్రీ మహ్మద్ జానీ (మైకు లేకుండా): సార్, మేము సభకు కూర్చోవడానికి రాలేదు.

MR.CHAIRMAN: We have to maintain certain cordial relations between the judiciary and the Legislature. In spite of that, I have allowed many Members to discuss on this subject.

SRI M.V.S.SARMA (పట్టభద్రుల నియోజక వర్గం–శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : Sir, we are an independent entity. హైకోర్టుతో కో-ఆర్డినేషన్‌ను మెయిన్‌టెన్ చేయాలని మనం చాలా రెస్పాన్సిబుల్‌గా ఫీలవుతున్నాము. Sir, does the High Court maintains such co-ordination with the Legislature.

MR.CHAIRMAN: We must have cordial relations between the Constitutional Bodies.

SRI M.V.S. SARMA: We are talking about the rights of the Legislature. Sir, being the Chairman of the Legislative Council you are supposed to uphold the sacrosanct of the Upper House but, not the character of the Hon'ble High Court.

MR.CHAIRMAN: That is the reason why I have given 15 minutes time to the Members to discuss on this subject.

SRI M.V.S. SARMA: In stead of respecting the House you are diminishing the respect of the House. Sir, we strongly oppose your attitude.

MR.CHAIRMAN: Mr. Sarma, you are absolutely wrong. That's all.

శ్రీ మహ్మద్ జానీ (మైకు లేకుండా) : సార్, మేము అపోజ్ చేస్తున్నాము.

శ్రీ బి.చంగల్ రాయుడు (మైకు లేకుండా ): సార్, 30 సార్లు కోర్టు, కోర్టు అని అంటున్నారు. In what way, the Court is concerned ?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: ఆ అంశంపై మాట్లాడడానికి నేను సభ్యులందరికీ సమయం ఇచ్చాను. చివరగా వెంకటేశ్వర్లు గారు మాట్లాడిన తర్వాత గేయానంద్ గారికి అవకాశమిచ్చాను. వారి తర్వాత

వీర్రాజు గారికి, ఆ తర్వాత రాము సూర్యారావు గారికి కూడా అవకాశం ఇచ్చాను. I have given enough time and discussed on it. I have recalled, because the matter is posted. సభ్యులు మాట్లాడడానికి సమయం ఇవ్వకుండా ప్రారంభంలోనే నేను ఈవిధంగా చెప్పివుంటే, I could have agreed with Mr. Sarma.

SRI M.V.S.SARMA: Sir, it is not a question of time. మీరు మాలో కొంతమందికి సమయం ఇవ్వలేకపోయినా ఫర్వాలేదు. But, we are concerned about upholding the value of this House.

MR.CHAIRMAN: I have given enough time to the Members.

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, మీరు అవకాశం ఇవ్వలేదని కాదు. ఈరోజు ఈ ఇష్యూ ఇన్‌వాల్వ్ అయింది. Whether the sub judice matter can be discussed? There are umpteen number of precedents in the Parliament where they have discussed it. ఒక ముఖ్యమైన విషయం ఉంది. నాలాంటి ఒక వ్యక్తి కోర్టులో కేసు వేయవచ్చు. Any person can go to the Court and obtain Stay Orders from the Court. Whether we should not discuss on those matters? That is where the paramount importance of the House need to be established అనేది శర్మగారు, వాళ్లు చెప్పేది. చాలా డిస్కస్ చేశారు.

MR.CHAIRMAN: Ramachandraiah garu, I myself said that the House is supreme. That is the reason why I have allowed every Member who rose to speak. What else do you want? I have said that we should have cordial relations between the Constitutional Bodies. I have told generally and you have to take the very spirit of it. I only reminded the House and all the Members of the House should maintain cordial relations between the Constitutional Bodies. I have said that and again also I will say the same thing. It does not mean that we are not supreme.

SRI C.RAMACHANDRAIAH: Sir, the Court will feel very happy, when they came to know that we are discussing on this matter.

MR.CHAIRMAN: I have given enough time to every Member and gave a direction to the Government to answer on the Floor of the House. I have only reminded the cordial relations between Constitutional Bodies. Once again I will repeat that.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, పెద్దలు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు కనీస మద్ధతు ధరను పెంచడం విషయంలో ఏమి సిఫార్సు చేశారని అడిగారు. ఆ విధంగా కేంద్రప్రభుత్వానికి మేము సిఫార్సు చేసిన దానికి సంబంధించిన సమాచారం ప్రస్తుతం నా వద్ద అందుబాటులో లేదు. ఏ పంట ఉత్పత్తులకు కనీస మద్ధతు ధరను పెంచమని మేము కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగిందో ఆ సమాచారాన్ని నేను గౌరవసభ్యులకు పంపించడం జరుగుతుంది.

అదేవిధంగా, రుణమాఫీకి సంబంధించి 54,06,000 మందికి ఏదైతే ఫైనల్ చేశామో దానికే ప్రభుత్వం జవాబుదారీగా ఉంటుంది. ఆ తరువాత వచ్చే వాటిని పరిగణనలోకి తీసుకోవడం లేదు. రూ. 1.50 లక్షలలోపు తీసుకున్న రుణానికి సంబంధించి 54,06,000 మందిని ఏవైతే ఫైనల్ చేయడం జరిగిందో వాటివరకూ మాత్రమే రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది.

రూ. 50 వేలలోపు ఉన్న రుణాలను క్లియర్ చేయడం జరిగింది. అంతకంటే ఎక్కువ మొత్తం ఉన్న వాటిని నాలుగు వాయిదాల్లో మాఫీ చేయడానికి ప్రభుత్వం జవాబుదారీతనం తీసుకుంటుంది.

సభ్యులు శ్రీ గేయానంద్ గారు అనంతపురంలో జరిగిన కొన్ని ఆత్మహత్యల కేసుల విషయంలో డబ్బు రిలీజ్ కాలేదని చెప్పారు. ఈ విషయంలో ప్రతి జిల్లాలో ముగ్గురు సభ్యులతో కూడిన ఒక కమిటీని నియమించడం జరిగింది. అనంతపురం జిల్లాలో 2014వ సంవత్సరంలో 36 మంది, 2015వ సంవత్సరంలో 45 మందిని ఆ కమిటీ ఫైనలైజ్ చేయడం జరిగింది. స్పెసిఫిక్‌గా ఎక్కడైనా చెల్లింపులు కాని కేసులు ఇంకా ఏవైనా ఉంటే గౌరవసభ్యులు మా దృష్టికి తీసుకువస్తే, వాటిపై వెంటనే తగిన చర్యలు తీసుకుంటాము.

గౌరవసభ్యులు శ్రీ వీర్రాజు గారు కందిపప్పు ధర పెరుగుదల గురించి అడిగారు. నేడు NCDEX, MARKFED కలిసి కందిపప్పును కొనుగోలు చేయడం జరుగుతోంది. కందిపప్పు ధర మార్కెట్లో రూ. 200 లుగా ఉందని గౌరవసభ్యులు చెబుతున్నారు. మన పౌరసరఫరాల శాఖ మంత్రి గారు అంత ధర లేదని ఇంతకుముందే అన్నారు. గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని వెరిఫై చేసి కందిపప్పు ధరను కంట్రోల్ చేయడం కోసం తగిన చర్యలు తీసుకుంటామని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు (మైకు లేకుండా) : అధ్యక్షా, కిలో కందిపప్పు రూ.180 లుగా ఉంది.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : రూ.180 లు, రూ.200 లుగా కిలో కందిపప్పు ధర ఉండడానికి అవకాశం లేదు. అది నాకు సంబంధించిన అంశం కాకపోయినా, సంబంధిత మంత్రి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకువెళ్లి కందిపప్పు ధరను అదుపుచేయడం కోసం తగిన చర్యలు తీసుకుంటామని నేను తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉల్లిపాయల ధర వాస్తవానికి తక్కువగా ఉంది. కర్నూలులో కిలో ఉల్లిపాయలు రూ. 3.50 లు లేదా రూ.4 లు అమ్ముతుంటే, గౌరవ ముఖ్యమంత్రి గారితో చర్చించి రూ.6 ల నుంచి రూ.8 లకు గత 10 రోజుల నుంచి రోజుకు 50 టన్నుల నుంచి 100 టన్నుల వరకూ ఉల్లిపాయలను ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతోంది. క్వాలిటీ తక్కువగా ఉంటే రూ.6 లకు, క్వాలిటీ ఎక్కువగా ఉంటే రూ.8 లకు ఉల్లిపాయలను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుబజార్ల ద్వారా వినియోగదారులకు అందజేయడం జరుగుతోంది.

గౌరవసభ్యులు శ్రీ రాము సూర్యారావు గారు మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి మరింతగా తీసుకెళ్లడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అడిగారు. దానికోసమే ప్రతి వెయ్యి హెక్టార్లకు ఒక MPEOను నియమించడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినట్లు, ప్రభుత్వ పథకాలన్నింటినీ రైతులకు చేరడం కోసం తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని నేను తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

సభ్యులు శ్రీ శేషుబాబు గారు ఇన్‌పుట్ సబ్సిడీ గురించి అడిగారు. 2014-15 వ సంవత్సరంలోనే రూ. 692 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రిలీజ్ చేయడం జరిగింది. ఒక్క అనంతపురం జిల్లాకు రూ. 587 కోట్లు కేటాయించడం జరిగింది. 2014-15వ సంవత్సరం

కాకుండా అంతకుముందు సంవత్సరాలకు సంబంధించి ఏ జిల్లాలో అయినా ఏదైనా స్పెసిఫిక్ సమాచారం కావాలంటే అడగమనండి. ఆ సమాచారాన్ని నేను వారికి పంపిస్తాను. ఈ సంవత్సరానికి సంబంధించిన సబ్సిడీని ఇంకా రిలీజ్ చేయలేదు. అది ఇంకా ప్రాసెస్‌లో ఉంది. అది కూడా వీలైనంత త్వరగా చేస్తాము.

ఉ. 10.50

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, రైతుల ఆత్మహత్యల వంటి అంశాలున్నందున ఇది చాలా పెద్ద అంశమని, అందుకే దీనిని షార్ట్ డిస్కషన్‌లో చేపట్టమని మొన్న బి.ఏ.సిలో కూడా నేను అభ్యర్థించాను. అయితే రైతులకు సంబంధించిన అంశాలపై షార్ట్ డిస్కషన్ చర్చ గురించి లిస్టులో ఎక్కడా కూడా ఇవ్వలేదు. మంత్రిగారు కూడా సభలో ఉన్నందున రైతులు, రైతుల ఆత్మహత్యలు, ధరలు మొదలైనవన్నీ కూడా కొంచెం ఎక్కువగా చర్చించాల్సిన అవసరముంది. కనుక, ఈ అంశాన్ని షార్ట్ డిస్కషన్ చర్చగా లిస్టులో చేర్చి టేకప్ చేస్తే బాగుంటుంది.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: ఈ అంశంపై ఒకరోజు షార్ట్ డిస్కషన్‌లో చర్చించినా అభ్యంతరమేమీ లేదు.

## కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య

ప్రశ్న నెం. 9033 (06)
సర్వశ్రీ దేవసాని చిన్న గోవింద రెడ్డి, కోలగట్ల వీరభద్ర స్వామి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.సిలు.

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 2014-15, 2015-16 సంవత్సరాలకు కెజి నుండి పిజి వరకు అర్హతగల పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏదేని చర్య తీసుకుందా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి తరఫున (సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి డా. పల్లె రఘునాథరెడ్డి):

అ&ఆ) రాష్ట్రంలోని ప్రభుత్వ / ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఈ ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తున్నది. ప్రభుత్వ జూనియరు కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల నుండి ప్రభుత్వం ఎటువంటి బోధనా రుసుమును వసూలు చేయడం లేదు. తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి రూ.1,00,000/-ల కన్నా తక్కువ వున్నట్టి విద్యార్థుల కోసం అన్ని కళాశాలల్లో అండర్ గ్రాడ్యుయేటు మరియు పోస్ట్ గ్రాడ్యుయేటు కోర్సుల విద్యార్థులకు బోధనా రుసుం, హాస్టల్ నిర్వహణ ఫీజు, పరీక్ష ఫీజును కూడా ప్రభుత్వం తిరిగి చెల్లిస్తున్నది. నియమావళి ప్రకారం అర్హత గల

ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్‌లను కూడా సమకూర్చడమవుతున్నది. దీనికి అదనంగా, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలందరికీ ఉచితంగా క్రింది సదుపాయాలను కూడా సమకూర్చడమవుతున్నది.

(i) పాఠ్యపుస్తకాలు.
(ii) యూనిఫాంలు.
(iii) వ్రాత సామగ్రి.
(iv) మధ్యాహ్న భోజనం.
(v) మారుమూల ప్రాంతాలలో రవాణా భత్యం.
(vi) బడి మానేసిన బాలికలు, బడిలో చేరని పిల్లలకు నైవాసిక సదుపాయం.
(vii) కాలానుగుణ హాస్టళ్ళు.
(viii) ఆన్ సైట్ పాఠశాలలు.
(ix) ప్రత్యేక అవసరాలతో వున్న పిల్లల కోసం గృహ ఆధారిత విద్య (సిడబ్ల్యుఎస్‌ఎన్).
(x) సిడబ్ల్యుఎస్‌ఎన్‌కు సహాయ పరికరాలు, ఉపకరణాలు, ఫిజియోథెరపి సౌకర్యాలు, ప్రత్యేక శిక్షణను సమకూర్చడం.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మేనిఫెస్టోలో చాలా స్పెసిఫిక్‌గా పేదపిల్లలకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, కాలేజీ విద్యార్థులకు ఐప్యాడ్‌లు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యాబోధనలో మార్పులు అన్నారు. ఇక్కడ స్పెసిఫిక్‌గా ఉచిత విద్య అనే మాట అన్నారు. ఉచితవిద్యకు కేజీ నుండి పీజీ అని ఉన్నది కదా కనీసం దానికేమైనా చర్యలు ప్రారంభించారా? ఏదో మీరు ఈరోజే ఇచ్చేశారు, చేశారని కాదు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందించడానికి ఏమైనా చర్యలు మొదలయ్యాయా?

ఇక రెండవ అంశం విషయానికివస్తే – తరగతి గదులను పెంచి, వీటన్నింటికీ ప్రహరీగోడలు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు రెండేళ్ళలో పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వం వచ్చి రెండేళ్ళవుతోంది. ఈ రెండేళ్ళల్లో ఇటువంటి కనీస సౌకర్యాలేమైనా మొదలయ్యాయా? ప్రాథమిక పాఠశాలలు చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. ప్రస్తుతం సగం పాఠశాలలు మూసేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి ఇతర ప్రైవేటు పాఠశాలలకు పిల్లలు వెళ్ళిపోతున్నారు. ప్రాథమిక పాఠశాలలను మూసెయ్యకుండా వాటిని పునరుద్ధరించడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసనసభ నియోజక వర్గం): అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలందరికీ ఈ క్రింది సదుపాయాలు మేము ఇస్తున్నామని, యూనిఫాం గురించి కూడా మంత్రివర్యులు చెప్పడం జరిగింది. అయితే, తూర్పుగోదావరి జిల్లాలో ఒకటి నుంచి 8వ తరగతి వరకు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు ఉచితంగా ఇస్తామని చెప్పి 25.6.2015 న జీ.ఓ.నెం.181 ద్వారా సర్వశిక్షా అభియాన్ ద్వారా ప్రకటించడం జరిగింది. అయితే, 2015వ సంవత్సరం అయిపోయి 2016వ సంవత్సరంలోకి అడుగుపెట్టి విద్యా సంవత్సరం పూర్తయిపోతున్నా ఇప్పటివరకూ విద్యార్థులకు ఉచితంగా ఇస్తామన్న రెండు జతల యూనిఫాంలు తూర్పుగోదావరి జిల్లాలో ఏ ఒక్క పాఠశాలలో కూడా ఇవ్వడం జరగలేదు. ఈ బట్టలు ఈ సంవత్సరానికి ఇస్తారా? ఇస్తే ఎప్పుడిస్తారు? ఈ పిల్లలకు

యూనిఫాంలు ఇస్తారని ఆశ చూపించి ఇవ్వకపోవడంవల్ల నిరుత్సాహపడిపోయి పిల్లలందరి హాజరు తగ్గిపోతోంది. డ్రాపవుట్స్ పెరుగుతున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి మూసివేసే పరిస్థితి వస్తుందని చాలామంది బాధపడుతున్నారు. ఈ విద్యా సంవత్సరానికి ఇస్తారా, ఇవ్వరా? ఎప్పుడిస్తారో తెలియజేయమని తమ ద్వారా మంత్రివర్యులను అడుగుతున్నాము.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు (పట్టభద్రుల నియోజక వర్గం-కృష్ణా, గుంటూరు): అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో 1 నుంచి 10 వరకు ఉచిత విద్యనందిస్తున్నట్లు చెప్పారు. దాదాపుగా ఎయిడెడ్ పాఠశాలల్లో 8957 ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. వాటిని నింపకుండా నాణ్యమైన విద్య పాఠశాలల్లో లభించే అవకాశంలేదు. దానిమీద కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఆ పాఠశాలల్లో పోస్టులు నింపే అవకాశమున్నదా, లేదా తెలియజేయాలని సభలో మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి.చెంగల్‌రాయుడు: అధ్యక్షా, సర్వశిక్షా అభియాన్, మాధ్యమిక శిక్షా అభియాన్ ద్వారా కట్టిన భవనాలకు గత సంవత్సరం నుంచి పేమెంట్స్ జరగలేదు. భవనాలు నిర్మించి అందులో చేరారు. కాంట్రాక్టర్‌కు పేమెంట్ ఇవ్వకపోవడంతో వాళ్ళు తాళాలు వేసుకున్నారు. కాబట్టి ప్రభుత్వం చర్య తీసుకుని ఆ భవనాలు నిర్మించిన కాంట్రాక్టరుకు పేమెంట్ ఇచ్చే విధంగా చర్య తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

డా. పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు, పెద్దలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఆదిరెడ్డి అప్పారావు, బొడ్డు నాగేశ్వరరావు, చంగల్‌రాయుడుగార్లు ప్రశ్నలు అడిగారు. వాటికి సమాధానం తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి సారథ్యంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి, విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసుకురావాలి, ఏ వ్యవస్థ అయినా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లోనూ అనుకున్నంతగా అభివృద్ధి సాధించాలంటే విద్య అందరికీ అవసరమనే ఆలోచనతో అనేకరకమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. మేము చెప్పిన విధంగా ఎల్‌కేజీ నుండి పీజీ వరకు మాట తప్పకుండా, ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా ఉచిత విద్యను ఇస్తున్నాం. దాంట్లో ఏ మాత్రం సందేహం లేదు.

ఈ రాష్ట్రంలో 34,838 ప్రాథమిక పాఠశాలలు, 5188 ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయి. 6,111 ఉన్నత పాఠశాలలు, మొత్తం 46,137 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. దీంట్లో చదివే విద్యార్థులయొక్క సంఖ్య 41.51. వీళ్ళకు ఉచిత విద్యతోపాటు ఇంతవరకూ చెప్పినట్లు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, మారుమూల ప్రాంతాల విద్యార్థులకు రవాణా సౌకర్యాలు, బాలికలకు ప్రత్యేకమైన పాఠశాలలు, సీజనల్ హాస్టల్స్ ఉండే విధంగా, అనేక రకమైన సౌకర్యాలు నభూతో నభవిష్యత్ అనే విధంగా ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా కూడా చేయనట్లుగా ఇక్కడ చేయడం జరుగుతుంది. అంతేగాకుండా, గౌరవసభ్యులు అడిగిన విధంగా మరుగుదొడ్లుకానీ, ప్రహరీగోడల అంశం కూడా పైన చెప్పిన సౌకర్యాల కిందకు వస్తాయి.

ఉ.11.00

మొత్తం 46,137 పాఠశాలలు ఉంటే 42,318 పాఠశాలలకు త్రాగునీటి వసతి కల్పించాము. మిగిలిన పాఠశాలలకు కూడా వచ్చే సంవత్సరం బడ్జెటులో నిధులు కేటాయించుతాము. పెద్దలు, అనుభవజ్ఞులు సభ్యులు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు చెప్పినట్లు వాటన్నింటికి కూడా తూ.చ. తప్పకుండా త్రాగు నీటి వసతిని కల్పించుతాము. అంతేకాకుండా మేము టాయ్‌లెట్లు నిర్మించే కార్యక్రమాలు కూడా చేపట్టాము. ఈ ప్రాజెక్టులో 47,511 పాఠశాలలు ఉన్నాయి. అందులో బాలికల టాయ్‌లెట్స్ ఉన్న పాఠశాలలు సుమారు 45,643 అంటే దాదాపు 95 శాతం వరకు కూడా ఈ టాయిలెట్స్ ఇచ్చాము. బాలుర టాయ్‌లెట్స్ 30,571 ఉన్నాయి. మిగిలినవాటికి కూడా వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తాము. మౌలిక సౌకర్యాలు, భవనాలు, త్రాగునీరు, టాయ్‌లెట్స్, విద్యుత్తు సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా శానిటేషన్‌కు రూ.2000, రూ.2500, రూ.4000 చొప్పున చెల్లించే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. మౌలిక వసతులు బాగుండాలి. అదే సమయంలో విద్యా నాణ్యతను పెంచాలనే ఉద్దేశంతో అన్నీ రివైజ్ చేసి, రిఫార్మ్ చేయాలనే ఆలోచనతో ఉన్నాము. 41,123 పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం కల్పించాము. ఇంకా 3,806 పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి. ఈసారి ప్రోగ్రెస్‌లో పెట్టాము. 21,863 పాఠశాలలకు ప్రహరీగోడ సౌకర్యముండగా, 23,744 పాఠశాలలకు ఈ సౌకర్యం కల్పించాల్సి ఉంది. వీటన్నింటికీ వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించి వాటిని పూర్తిచేయాలనే ఆలోచన చేస్తున్నాము. అదేవిధంగా సర్వశిక్షా అభియాన్ భవనాల గురించి మాట్లాడారు. ఆ భవనాలకు సంబంధించిన బిల్స్‌కూడా కొంత పే చెయ్యడానికి ప్రయత్నం చేశాము. మిగిలిన అమౌంట్‌ను తొందర్లోనే చెల్లిస్తాము. 1128 పాఠశాలల్లో సర్వశిక్షా అభియాన్‌కు అదనపు గదుల నిర్మాణం కోసం ప్రయత్నం చేశాం. ఆర్.ఎం.ఎస్.ఎ. కింద 2853 ఉన్నత పాఠశాలల్లో మేజర్ రిపేర్ గ్రాంటు కింద రూ.37 కోట్లు ఇక్కడ ఖర్చుపెట్టగా, రూ.85 కోట్లు అక్కడ ఖర్చు పెట్టాము. ఫర్నీచర్ ఇచ్చాము. అదే విధంగా ఎయిడెడ్ పాఠశాల ఉద్యోగుల నియామకం, డి.ఎస్.సి ఉంది. దీనిమీద సభ్యుల సలహా తీసుకుని ఏ విధంగా చేస్తే ఫుల్‌ఫిల్ చేయచ్చో తప్పకుండా ఆ విధంగా చేస్తామని ఈ సందర్భంగా తెలయజేస్తున్నాము.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, పాఠశాలలో ఉచితంగా ఇచ్చే యూనిఫామ్స్ గురించి అడిగాము. అది చెప్పలేదు. దానికి సమాధానం రావాలి. తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పటికీ ఎవరికీ కూడా యూనిఫాం ఇవ్వలేదు.

శ్రీ విటపు బాల సుబ్రమణ్యం (ఉపాధ్యాయ నియోజక వర్గం–ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): మంత్రిగారూ మార్చి నెల వచ్చేస్తుంటే ఇంకెప్పుడు ఇస్తారు? ఒకేసారి రెండు సంవత్సరాలకు కలిపి నాలుగు యూనిఫామ్స్ ఇవ్వండి.

డా. పల్లె రఘునాథరెడ్డి: సభ్యుల ఆవేదన నాకర్థమయ్యింది. రాష్ట్రంలో 2,322 ఎయిడెడ్ పాఠశాలలున్నాయి. ప్రైమరీ పాఠశాలల్లో 28,326 మంది, అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో 28,160 మంది, హైస్కూల్స్‌లో 1,15,121మంది, మొత్తం 2,31,657 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి కూడా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ద్వారా ఉచితంగా రెండు యూనిఫాంలు అందించే కార్యక్రమాన్ని చేపట్టనున్నాము. సుమారు రూ.10 కోట్లు ఖర్చుకానుంది. దాంట్లో భాగంగానే ప్రాథమిక దశలో తూర్పుగోదావరి జిల్లాలో ఈరోజుకి 74 శాతం డెలివరీ అయిపోయింది.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, నేను సమాచారం తీసుకునే మాట్లాడుతున్నాను. కాకినాడలో కుట్టడానికి ఇచ్చారు, ఇంకా స్కూల్స్‌కి డెలివరీ ఇవ్వలేదు.

డా. పల్లె రఘునాథరెడ్డి: సమావేశాలు ఇంకా ఉన్నాయి. మీరు కనుక్కోండి.

(అంతరాయం)

డా. పల్లె రఘునాథరెడ్డి: 74 శాతం డెలివరీ చేశాము. మీరు కూడా కనుక్కోండి. 74% delivery is also completed as on date. It is on record. You verify and come back to us. Get the report from the Collector.

(అంతరాయం)

డా. ఎం. గేయానంద్ : విచారణ చేయించాము. మంత్రిగారు చాలా అవాస్తవ విషయాలు చెప్తున్నారు. ఎంత అన్యాయం సార్!

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : ఇంతవరకు ఒక్కరికి కూడా ఒక జత బట్టలు ఇవ్వలేదు. కాకినాడలో ఉన్నాయని అంటున్నారు. కాకినాడలో ఎవరి దగ్గర ఉన్నాయి, ఎప్పుడు వస్తాయి, ఈ సంవత్సరానికి ఇస్తారా? లేదా? ఇచ్చామనేది కరెక్ట్ కాదు.

(అంతరాయం)

డా.ఎం.గేయానంద్ : అధ్యక్షా, దీనిపై ఒక విచారణ కమిటీ వేయండి. 26 శాతం కూడా ఇవ్వలేదు. ఇవ్వాల్సినవి ఇంకా 50 శాతం దాకా ఉన్నాయి.

డా. బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం-కడప,అనంతపూర్,కర్నూలు): అధ్యక్షా, మంత్రిగారే స్వయంగా 74 శాతం ఇచ్చామంటున్నారు. విద్యాసంవత్సరం ఈ నెలతో ముగిసిపోతుంది. దాదాపు ఒక పది రోజులు మాత్రమే ఉంది. ఈ విద్యాసంవత్సరం మొదటిలోనే వాళ్లు సప్లై చేయవలసిన అవసరం ఉంది. మంత్రిగారు చెప్పిన ప్రకారం 74 శాతం అయిపోతే మిగతావి ఇంకా ఎప్పుడు ఇస్తారు? జరిగిందేదో జరిగిపోయింది దయచేసి తదుపరి విద్యాసంవత్సరానికైనా మధ్యలో కాకుండా ప్రారంభంలోనే యూనిఫాం ఇవ్వమని మీ ద్వారా మేము మంత్రిగారిని కోరుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్: అసలు ఆయన్ను చెప్పనివ్వండి. మీరు చెప్పారు కదా? మీరు కూర్చోండి.

DR. PALLE RAGHUNATHA REDDY: Sir, Basically I was also a teacher. మావాళ్లు పడే ఆవేదన, బాధ నాకు బాగా అర్థమైంది. విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన వారికి బాగా ఉంది. I am very happy. నేను చాలా ఆనందపడుతున్నాను. వారిని అభినందిస్తున్నాను. అదే సమయంలో నాకు గడువు ఇస్తే, అవకాశం ఇస్తే ఏ జిల్లాలో ఎంత యూనిఫామ్ ఆర్డర్ ఇచ్చాము, ఎన్ని కుట్టారు, ఎన్ని స్కూల్‌కి ఇచ్చామో ఖచ్చితంగా తూ.చ తప్పకుండా స్పష్టంగా సభ్యులకు వివరాలు అందజేస్తాను. ఒక మూడు రోజులలో ప్లాన్ చేస్తాము.

శ్రీ విటపు బలసుబ్రమణ్యం : అధ్యక్షా, ఇందులో జరిగేదేమంటే ప్రభుత్వం వారు జూన్, జులై నెలలోపే గుడ్డ కొంటున్నారు. కుట్టించడం అనేది మాత్రం వీరికి సాధ్యం కావడం లేదు. చాలా కష్టం కూడా. వారు కొన్న గుడ్డను పిల్లలకు ఇచ్చేసి, కుట్టించుకోవడానికి అయ్యే కుట్టుకూలిని కూడా ఆ పిల్లల తల్లిదండ్రులకు ఇచ్చేస్తే, ఒక్క నెలలోపు వాళ్లు కుట్టించుకుని లక్షణంగా వేసుకుని వస్తారు. దాదాపు 40 లక్షల మంది పిల్లలకు యూనిఫాం కుట్టించే పని మీరు తీసుకోవటమేంటి? వాళ్లెవరో కుట్టకపోతే మీరు బదనాం కావడమేంటి? దీనిలో అసలు పాయింటేముంది.

MR. CHAIRMAN: Come with a latest report. I am postponing it.

## మధ్యాహ్న భోజన పథకానికి బియ్యం

ప్రశ్న నెం.9133 (7)
సర్వశ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, విటపు బాలసుబ్రమణ్యం ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) మధ్యాహ్న భోజన పథకం క్రింద అనేక పాఠశాలలకు నాసిరకం బియ్యాన్ని సరఫరా చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

(ఆ) అయితే, అన్ని పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారి తరఫున సమాచార మరియు పౌరసంబంధాలు, సమాచార సాంకేతిక మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి (డా. పల్లె రఘునాథరెడ్డి):

(అ) లేదండీ. భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం, మధ్యాహ్న భోజన ఫథకం క్రింద సగటు నాణ్యత కలిగిన మేలు రకం బియ్యాన్ని సరఫరా చేయడమవుతున్నది.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజక వర్గం-ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, నేను ఇటీవల చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలోని కొన్ని పాఠశాలలు చూశాను. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం చేవూరు ఎలిమెంటరీ స్కూల్‌లో గాని, హైస్కూల్‌లో గాని నోట్లో పెట్టుకోవడానికి వీలులేనటువంటి నాసిరకపు, అధ్వానపు బియ్యాన్ని సరఫరా చేశారు. ప్రకాశం జిల్లాలో పాఠశాలలకు ఇచ్చే బియ్యం చాలా అధ్వానమైన బియ్యమని చాలా మంది ఉపాధ్యాయులు కూడా అభిప్రాయపడుతున్నారు. మధ్యతరగతి వారికి మధ్యాహ్న భోజనానికి కేటాయిస్తున్న నిధులే చాలా స్వల్పమైనవి. ఆ చెల్లింపులు కూడా సంవత్సరానికి ఒకసారి చెల్లిస్తున్నారు. అంటే సంవత్సరకాలం మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు తమ స్వంత డబ్బు పెట్టుకుని, వడ్డీలకు అప్పులు చేసి నిర్వహిస్తుంటే, సంవత్సరం తరువాత ప్రభుత్వం ఆ పేమెంట్స్ ఇస్తోంది. ఈ బియ్యం విషయంలో గత సమావేశంలో ఒక క్వాలిటీ కలిగిన బియ్యం ఇస్తామని వారే

చెప్పారు. ఈ రోజు వీటన్నింటి మీద ఆధారపూరితంగా మేము చెబుతున్నాము. చిత్తూరు జిల్లాలోని చాలా మెజారిటీ స్కూల్స్‌లో నాసిరకమైన బియ్యం ఇస్తున్నారు. సంవత్సరానికి సరిపడే పేమెంట్ ముందుగానే ఎందుకు కేటాయించలేకపోతున్నారో సవివరంగా చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 11.10

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, మధ్యాహ్న భోజన పథకం పైన తమిళనాడులో పాటిస్తున్న పద్ధతిని ఒకసారి గమనించండి. ఆ రాష్ట్రం అంతర్జాతీయ గుర్తింపు పొందే విధంగా చాలా ప్రాచుర్యంలోకి వచ్చింది. మన రాష్ట్రంలో ఇంత దయనీయ పరిస్థితి ఎందుకు ఉన్నది అనే దానిపైన ప్రభుత్వం సరైన ఆలోచన, పరిశీలన చేసి తగిన విధంగా చర్యలు తీసుకుంటే బావుంటుందని తమ ద్వారా సూచిస్తున్నాను. పాఠశాలల్లోని పిల్లలకు మధ్యాహ్న భోజన పథకంలో చాలా నాసిరకమైన బియ్యాన్ని వండి పెడుతున్నారు, ఇది వాస్తవం. కనీసం నెలలో 5, 6 రోజుల పాటు నేను మధ్యాహ్న భోజనం చేస్తున్నాను. అటువంటి భోజనాన్ని మనం ఎవరం ఒక్క రోజు కూడా తినలేము. ఇది వాస్తవం. అసలు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? మీరు బియ్యాన్ని మంచివి ఇవ్వడం లేదని మేము మిమ్మల్ని అడిగాము. కొన్ని సందర్భాలలో మంచి బియ్యం వస్తాయి. రేషన్ షాపులలో కూడా ఒక్కోసారి మంచి బియ్యం వస్తాయి. పిల్లలకు సరఫరా చేసే బియ్యాన్ని మాత్రం ప్రత్యేకంగా ఇచ్చే ఒక విధానానికి తగిన రూపకల్పన చేసి, ఆ పిల్లలకు ఇచ్చేలా అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అసలు దీనికి ప్రత్యేకమైన విధానం అంటూ ఉండాలి. అనుకోకుండా వచ్చే బియ్యం మంచివి, తక్కువ రకంవి రావచ్చు. కానీ, పసిపిల్లలకు ఇచ్చే వాటిని మాత్రం చక్కటి బియ్యం ఇచ్చేలా తగిన జాగ్రత్తలు తీసుకోమని, అటువంటి స్పష్టతను అధికారులకు కూడా ఇవ్వమని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విద్యాశాఖకు పౌరసరఫరాల శాఖకు సరైన లింక్ లేకపోవడం వలన పలు ఇబ్బందులు వస్తున్నాయి. విద్యా శాఖ పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసుకుంటూ, మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా నిర్వహించి అమలు చేస్తే, మీకు గౌరవం, మంచి పేరు వస్తుంది. లేకపోతే ప్రతి బిడ్డా భోజనం చేసేటప్పుడు ఇంత దయనీయంగా తింటున్నామని అనుకోనే ప్రమాదం కూడా ఉంది.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, చాలా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వంటలు వండడానికి వంటగదులు చాలావరకు లేవు. ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా ప్రభుత్వం పాఠశాలల్లో వంటగదుల నిర్మాణాన్ని చేపట్టి మధ్యాహ్న భోజన పథకాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే, అధ్యక్షా, చాలాచోట్ల పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం క్రింద వంటలను చెట్ల క్రింద వండడం వలన పిల్లలు అనారోగ్యానికి, అస్వస్థతకు గురవుతున్నారు కాబట్టి, తక్షణమే అన్ని పాఠశాలల్లో వంట గదులను నిర్మించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ అంగర రామమోహన్ (స్థానిక సంస్థలు-పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, ఈ మధ్యాహ్న భోజన పథకం పేద విద్యార్థులకు, మధ్య తరగతి కుటుంబాలకు చాలా వరం లాంటిది. ఈ బిల్లుల విషయంలో ప్రభుత్వం త్వరగా స్పందించి సకాలంలో మంజూరు చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, ఎనిమిది నెలలకు ఒకసారి కూడా మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బిల్లులు మంజూరు కావడం లేదు. సంవత్సరానికి సరిపడా బడ్జెట్‌ను ఈ పథకానికి కేటాయించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో సుమారు 47,704 విద్యాసంస్థలు ఉన్నాయి. అందులో సుమారు 3,91,329 మంది మధ్యాహ్న భోజన పథకం ద్వారా భోజనాలు చేస్తున్నారు. ఇందులో కూడా ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు చదువుకునే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం బియ్యాన్ని సరఫరా చేస్తుంది. మన రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులకు బియ్యాన్ని సరఫరా చేస్తున్నాము. మన రాష్ట్రంలో సుమారు ఇన్ని లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం ద్వారా భోజనాన్ని అందిస్తున్నాము. 2015-16వ సంవత్సరానికి సంబంధించి సుమారు 92,214 మెట్రిక్ టన్నుల బియ్యం కావలసి ఉంటే, కేంద్ర ప్రభుత్వం దాదాపు 68,330 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అందిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 23,823 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అందించడం జరిగింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తున్న సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కు ఈ బియ్యం వస్తాయి. అయితే, fair average quality ఉన్న బియ్యాన్ని మాత్రమే ఈ మధ్యాహ్న భోజన పథక కార్యక్రమంలో వినియోగించడం జరుగుతుంది. అంటే, ఏదైతే ఎం.ఎల్.ఎస్. పాయింట్ల నుంచి ఫెయిర్ ప్రైస్ షాపులకు బియ్యం వస్తాయో, అందులో మేలు రకమైన బియ్యాన్ని తీసుకుని, ఆ క్వాలిటీ బియ్యాన్ని స్కూలు పిల్లలకు అందించడం జరుగుతోంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎక్కడైనా పొరపాటున నాసిరకం బియ్యం వస్తే, వాటిని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు కంప్లైంట్ చేయడం, ఆయన కూడా నిరాకరిస్తే, జిల్లా కలెక్టర్లకు, జె.సి.లకు వారిపైన తగిన చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీ చేయడం కూడా జరిగింది. మధ్యాహ్న భోజన పథకంలో పలు ఇబ్బందులు వస్తున్నాయని, వాటిని పరిశీలించడం కోసం మరియు బియ్యపు రవాణాను సమీక్షించడానికి, స్వయం సహాయక గ్రూపుల హెల్ప్ కూడా తీసుకోవడం జరిగింది. అందుచేత పైలెట్ ప్రాజెక్టుగా అనంతపురం, విజయనగరం, ప్రకాశం జిల్లాలలో మూడేసి మండలాల చొప్పున వారికి ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగింది. వారి విధులు ఏమిటంటే, ఈ బియ్యం క్వాలిటీ చూడడం, స్టోరేజ్ మొదలైన అంశాలనన్నింటినీ పరిశీలిస్తారు. అందులో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్వయం సహాయక గ్రూపులు ఉంటారు. వీరందరూ కలిసి పిల్లలకు న్యాయం జరిగేలా చూస్తారని ఈ విధంగా చేయడం జరిగింది. ఈ విధంగా చిన్న పిల్లలందరూ ఆరోగ్యంగా ఉండాలని, వారికి కడుపు నిండా భోజనం దొరకాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాలను చేపడుతున్నాము.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, మేము స్పెసిఫిక్‌గా స్కూళ్ళ పేర్లు , జిల్లా పేర్లు కూడా చెప్పాము, అవి అవాస్తవమైతే చెప్పండి.

డా. పల్లె రఘునాథ రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను తప్పకుండా పరిశీలిస్తాము. ఒకవేళ ఆ పాఠశాలల్లో ఏమైనా పొరపాట్లు జరిగి ఉంటే, అందుకు సంబంధించిన బాధ్యులను తప్పకుండా పిలిపించి విచారించి తగిన చర్యలు తీసుకుంటాము. సభ్యులు చెప్పిన ప్రాంతాలపై తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా సంబంధిత అధికారులకు ఈ సభ ద్వారా ఆదేశాలు ఇస్తున్నాము. అదేవిధంగా గౌరవ సభ్యురాలు శ్రీమతి పమిడి శమంతకమణి గారు వంటగదుల నిర్మాణాన్ని కూడా అడిగారు. ప్రస్తుతం రెండు ఫేజులలో సుమారు 44,316 వంటగదుల నిర్మాణాలను మంజూరు

చేయడం జరిగింది. అందులో దాదాపు 13,983 వంట గదులు దాదాపుగా పూర్తి అయినాయి. నిర్మాణంలో ఉన్న వంటగదులు దాదాపు 4,464 ; ఇంకా ప్రారంభం కాని వంట గదులు దాదాపుగా 25,869 వరకు ఉన్నాయి. వీటికి సంబంధించిన నిధులను కూడా బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. వీటి యొక్క నిర్మాణాలను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బిల్లులు కూడా దాదాపు 8 నెలలకు ఒకసారి ఇస్తున్నారు. ఇది చాలా బర్నింగ్ ప్రాబ్లం. ఆ అమౌంట్ కూడా చాలా లీస్ట్‌గా ఉంటుంది.

డా. పల్లె రఘునాథ రెడ్డి : అది బర్నింగ్ ప్రాబ్లమే కానీ, గౌరవ సభ్యులు దానిని సరిగా గమనించడం లేదు. ఈ సంవత్సరం జనవరి 31 వరకు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బిల్లులను దాదాపు రూ.9.5 కోట్లను ఇవ్వడం జరిగింది. అందరికీ జీతాలు కూడా ఇవ్వడం జరిగింది. గత నెల ఫిబ్రవరి జీతాలు కూడా మార్చి నెలలో సబ్మిట్ చేశాము. అలాగే, మార్చి నెల జీతాలు కూడా బడ్జెట్‌లో పెట్టాము. కావాలంటే, మీరు బయటకు వెళ్ళిన తరువాత వారికి ఫోన్లు చేసి కనుక్కోండి, జనవరి 31 వరకు ఏ ఒక్కరికి కూడా జీతాల బకాయిలు లేవు. బియ్యాన్ని కూడా ఆయా పాఠశాలలకు సరఫరా చేయడం జరిగింది. మీకు ఎవరైనా ఉంటే, వారికి ఫోన్లు చేసి కనుక్కోండి.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : ఇవే జీతాలు నెల నెల ఇచ్చే విధంగా బావుంటుంది అధ్యక్షా, ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. నేను గత ప్రభుత్వాల రికార్డులు చెప్పడం లేదు, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, రెండు సంవత్సరముల రికార్డులనే చెపుతున్నాను. కొంతమంది వారి వస్తువులను అనగా గాజులు, కమ్మలు కొదువ పెట్టుకుని భోజనాలకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నారు. నేను కేవలం ఈ రెండు సంవత్సరాల లెక్కలనే తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

డా. పల్లె రఘునాథ రెడ్డి : ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో అటువంటి దుస్థితి ఎప్పుడూ రాదు. గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను గుర్తు పెట్టుకుంటాము. ఎటువంటి పరిస్థితులలో ఎవరినీ ఇబ్బంది పెట్టము, పెట్టబోము.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, అందుకే తమ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, ఆయా పాఠశాలలకు ముందస్తుగానే బడ్జెట్‌ను కేటాయించమని కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథ రెడ్డి : తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో పండే స్వర్ణ రకము, కృష్ణా జిల్లాలో వెయ్యిన్ని పది రకాలు, నెల్లూరులో జీలకర్ర సన్నాలు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో స్వర్ణ రకము, ఈ జిల్లాల్లో సేకరించే ధాన్యం నుండి వచ్చే బియ్యాన్ని విద్యార్థులకు ఇస్తున్నాము. ఎక్కడైనా పొరపాట్లు జరిగితే, తక్షణమే వాటిని రీప్లేస్ చేసే సౌకర్యాన్ని సంబంధిత ప్రధానోపాధ్యాయులకు ఇవ్వడమైనది.

## ఐ టి ఐ ఆర్ ప్రాజెక్టు

ప్రశ్న నెం. 8966 (8)
డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సమాచార మరియు పౌరసంబంధాలు, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) ఐటిఐఆర్ ప్రాజెక్ట్ విశాఖపట్నంలో మొదలుపెట్టబడుతున్నదా?
(ఆ) అయితే, ఐటి కారిడార్ నిమిత్తం ఎంత భూమిని కేటాయించారు?
(ఇ) ప్రాజెక్టుల ప్రణాళిక ఎంత సమయంలో అమల్లోకి వచ్చే అవకాశం ఉంది?

గౌరవనీయులైన సమాచార మరియు పౌరసంబంధాలు, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి (శ్రీ పల్లె రఘునాథ రెడ్డి)

(అ) అవును, కేంద్ర మంత్రిమండలి ఆమోదనకు లోబడి.
(ఆ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దరఖాస్తు ప్రకారం ఐటిఐఆర్ కారిడార్ నిమిత్తం 9979.75 ఎకరాల భూమిని ప్రతిపాదించడమైనది.
(ఇ) కేంద్ర ప్రభుత్వం ఐటిఐఆర్ నియమ నిబంధనలకు సవరణ చేపడుతున్నది, తదుపరి కేంద్ర మంత్రిమండలి ఆమోదన పై, ఒక ప్రకటన వెలువడిన తేది నుండి మొదటి దశ 5 సంవత్సరాలలో మరియు రెండవ దశ తదుపరి 15-20 సంవత్సరాలలో పూర్తి చేయబడును.

ఉ.11.20

డా.ఎం.వి.వి.ఎస్.మూర్తి(స్థానిక సంస్థలు-విశాఖపట్నం) : అధ్యక్షా, ఐటిఐఆర్‌ల గురించి ఉమ్మడి రాష్ట్రంలోనే మాట్లాడటం జరిగింది. అప్పుడు హైదరాబాదులో ఒకటి, విశాఖపట్నంలో ఒకటి చొప్పున ఐటిఐఆర్‌లు స్థాపించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ మధ్యనే మంత్రి గారు హైపవర్ కమిటీలో కూడా మాట్లాడారు. ఆ హైపవర్ కమిటీలో జరిగిన చర్చల వివరాలను దయచేసి మంత్రి గారు మీ ద్వారా మాకు తెలియజేస్తే బాగుంటుంది. ఎందుకంటే, ఇవాళ నిరుద్యోగ సమస్యతో యువత అల్లల్లాడిపోతున్నారు. వాళ్లకి ఎక్కడా కూడా ఉపాధి లభించకపోవడంతో తీవ్రమైన నిరుద్యోగ సమస్య ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. ఐ.టి. ఎక్స్‌పోర్ట్స్ ఇది వరకటి కంటే ఇప్పుడు తగ్గాయి. ఈ సంవత్సరం కూడా తగ్గాయి. ఈ విషయం మంత్రి గారికి కూడా బాగా తెలియాలి.

కాకినాడలో ఒక ఐటీ పార్కు పెడతామని మంత్రి గారు అంటున్నారు. తిరుపతి, విశాఖపట్నంలో ఒక ఐటిఐఆర్ పెడతామని అంటున్నారు. ఇలా చెప్పడానికి బాగానే ఉంటోంది తప్ప, యువతకు మాత్రం ఉపాధి కలగడం లేదు. అందువల్ల, నిరుద్యోగ భృతి ఏమన్నా ఇస్తారా? లేకపోతే

స్కిల్ డెవలప్‌మెంట్ అని అంటున్నారు కదా. ఆ విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ చేసి, ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాల్లోకి వెళ్లడానికి ఏమన్నా అవకాశాలు కలుగజేస్తారా? ఇవాళ యువత చాలా నిస్పృహతో ఉన్నారు. వాళ్ల గురించి మనం ఒక పరిష్కారాన్ని ఆలోచించకపోతే భవిష్యత్తులో రాష్ట్రానికి చాలా ఇబ్బందులు ఉంటాయి.

డా.పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, ఐ.టి.ఐ.ఆర్. అంటే Information Technology Investment Region అని అర్థం. గౌరవ సభ్యులు డా.ఎం.వి.వి.ఎస్. మూర్తి గారు అడిగిన ప్రశ్నలకు ముందుగా సమాధానమిస్తాను. ఏ దేశమైనా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఆ రాష్ట్రంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలనేది ఆలోచన. ఈ ఐటిఐఆర్ ప్రాముఖ్యత ఏమంటే – ఈ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎనేబుల్డ్ సర్వీసెస్, ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ మ్యాన్యుఫాక్చరింగ్ యూనిట్స్ మున్నగు క్లస్టర్లన్నింటినీ కలిపి ఐ.టి.ఐ.ఆర్. అనంటారు. ఒక ఐ.టి.ఐ.ఆర్.ని విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని అనుకున్నాము.

మిస్టర్ ఛైర్మన్ః వారు అడిగింది unemployment of youth అన్నారు. ముందు అది చెప్పండి.

డా.పల్లె రఘునాథరెడ్డిః అన్నీ చెబుతాను సార్. ఒకవేళ ఆ విషయం కవర్ కాకపోతే వారు అడగొచ్చు. విశాఖపట్నం, తిరుపతిలలో ఐ.టి.ఐ.ఆర్.లు పెట్టాలని 2014 ఆగష్టు నెలలో ఒక ప్రపోజల్‌ని కేంద్రానికి పంపించడం జరిగింది. ఆ ప్రపోజల్‌ని అనుమతించమని కోరుతూ మూడు సార్లు రిమైండర్లు కూడా పంపించాము. నేను ఇటీవల కేంద్ర ఐటీ మరియు కమ్యూనికేషన్ల శాఖా మంత్రి శ్రీ రవిశంకర్ ప్రసాద్ గారిని కూడా కలవడం జరిగింది. గౌరవ సభ్యుల సమక్షంలో విశాఖపట్నంలో మొన్న జరిగిన ఒక కార్యక్రమంలో కూడా ఆయన పక్కనే నేను కూర్చున్నప్పుడు కూడా అడిగాను. అప్పుడు వారేమన్నారంటే – ఈ ఐ.టి.ఐ.ఆర్.లకు సంబంధించి కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ మారుస్తున్నాము. మీరిచ్చిన అప్లికేషన్ మాకు అందింది. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ మారిన వెంటనే కేంద్ర క్యాబినెట్లో పెడతాము. క్యాబినెట్లో పెట్టి నోటిఫై చేస్తామని చెబుతూ, మొట్టమొదటగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నానికి, అలాగే ఒరిస్సాలో భువనేశ్వర్‌కు ఈ ఐటిఐఆర్‌లను శాంక్షన్ చేస్తామని కూడా వారు నాకు చెప్పడం జరిగింది.

ఈ విశాఖపట్నం, ఐ.టి.ఐ.ఆర్. పరిధిలో దాదాపు 9975.79 ఎకరాలుంటుంది. దీంట్లో ప్రాసెసింగ్ ఏరియా, నాన్ ప్రాసెసింగ్ ఏరియా అని ఉంటుంది. ప్రాసెసింగ్ ఏరియాలో నేను చెప్పిన ఇండస్ట్రీలన్నీ వస్తాయి. దానికోసమని 4074.34 ఎకరాలు కేటాయించడమైనది. అంటే 40.8 పర్సంట్ ప్రాసెసింగ్ ఏరియా. నాన్ ప్రాసెసింగ్ ఏరియా మొత్తం 5905 ఎకరాలు. ఇది 59.2 పర్సంట్ ఉంటుంది. ఈ మొత్తం ఐ.టి.ఐ.ఆర్. పూర్తి చేయడానికి 25 సంవత్సరాల సమయం తీసుకుంటాము. ఫస్ట్ ఫేజ్‌లో 5 సంవత్సరాలు తీసుకుంటాము. సెకండ్ ఫేజ్‌లో 15 నుండి 20 సంవత్సరాలు తీసుకుంటాము. ఈ ఐ.టి.ఐ.ఆర్. కంప్లీట్ అయితే రూ.39,521 కోట్లు టర్నోవర్ ఉంటుంది. ఇప్పుడు విశాఖపట్నంలో ఉండేది రూ.1850 కోట్లు మాత్రమే. అందువల్ల ఈ విశాఖపట్నం ఐ.టి.ఐ.ఆర్.ని మేము ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాము. ఇందులో సెంట్రల్ గవర్నమెంట్, స్టేట్ గవర్నమెంట్ ఫండ్స్ ఉంటాయి. ఇది గనుక కంప్లీట్ అయితే రూ.39,521 కోట్ల మేర టర్నోవర్ ఉండటమే కాకుండా, ప్రత్యక్షంగా 3.75 లక్షల మందికి, పరోక్షంగా 14.7 లక్షల

మందికి ఉద్యోగాలు వస్తాయి. అంటే, దాదాపు 20 లక్షల మందికి లబ్ది చేకూర్చే కార్యక్రమం ఇది. దాని గురించి ప్రయత్నం చేస్తున్నాము.

అంతేగాకుండా విశాఖపట్నంలో ముందుగా ఐ.టి.ఐ.ఆర్. వచ్చిన తరువాత, తిరుపతిలో ఐ.టి.ఐ.ఆర్. పెట్టే విషయాన్ని ప్రాసెస్ చేస్తాము. ఎందుకంటే, రెండూ ఒక్కటేసారి ఇచ్చే ప్రయత్నం చేయడం లేదు. ఈ విశాఖపట్నం ఐ.టి.ఐ.ఆర్. మీద ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తున్నాము. సెంట్రల్ గవర్నమెంట్ ఎంత డబ్బు కేటాయించాలనేది కూడా డివైడ్ చేశాము. రాష్ట్ర ప్రభుత్వం ఎంత డబ్బు పెట్టాలో అంతా ఆలోచన చేసి, దీన్ని ప్రాసెస్ చేస్తున్నామని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.ఎం.వి.వి.ఎస్.మూర్తిః అధ్యక్షా, ఎంప్లాయ్‌మెంట్ గురించి మంత్రి గారు మాట్లాడలేదు. తరువాత, విశాఖపట్నంలో మిలీనియం టవర్స్ కట్టిస్తామన్నారు. కనీసం అదన్నా తయారు కాకపోతే లాభం లేదు. ఐ.టి. సెక్టారు ఎక్కడా కనపడటం లేదు. గతంలో ఎలా ఉందో అలాగే ఉంది. ఆ మిలీనియం టవరు, సిగ్నేచర్ టవరు ఏమయ్యింది? స్టార్టప్ కంపెనీలు ఎన్ని మొదలయ్యాయి, ఎన్ని కంపెనీలు తెస్తున్నారు? నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది కాబట్టి, నిరుద్యోగ భృతి ఏమన్నా ఇస్తారా? అది కూడా కొంచెం చెబితే బాగుంటుంది.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః అధ్యక్షా, నిరుద్యోగ భృతి కల్పిస్తామన్న విషయం ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా ఉంది. గత ప్రభుత్వం కూడా నిరుద్యోగ భృతి ఇస్తామంది. మీరు మ్యానిఫెస్టోలో లక్షల్లో ఉద్యోగాలు ప్రకటిస్తామన్నారు. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్ః డిస్కషన్ అవుతోందండీ. Please listen to the Minister.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః అధ్యక్షా, వాస్తవాలు చెబితే కూడా మీరు కోప్పడుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ః క్వశ్చన్ వేసిన ఆయన ఉన్నారు. ఆయన చెబుతారు కదా?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మః ఇది కూడా ఇంపార్టెంటు క్వశ్చనే సార్.

డా. పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, ఈ ప్రభుత్వం తీసుకున్న ప్రోయాక్టివ్ స్టెప్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ. ఈ రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఏ-1 గా తీసుకురావాలన్న ఆలోచనతో ఈ ప్రభుత్వం మంచి పాలసీని ప్రవేశపెట్టింది. I.T. Policy of 2014, Electronic Policy of 2014 and Innovation Policy of 2014 వంటి పాలసీలు భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేవు. It is first of its kind in the entire country. We have already introduced a single window system, in which the permissions will be given within a span of 21 days. Even otherwise the permissions are deemed to have been given.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ ః సార్, 20 నెలలు అయ్యింది. ఏ కంపెనీలూ రాలేదు సార్.

డా.పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, నేను మా టీచర్లు (ఉపాధ్యాయ నియోజకవర్గ సభ్యులు) బాగా బ్యాలెన్సింగ్ ఉంటారనుకున్నాను. కానీ, బాగా ఆవేశపరులుగా ఉన్నట్లున్నారు.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః ఆవేశం కాదు సార్, చాలా ఆందోళనగా ఉన్నాము.

డా. పల్లె రఘునాథరెడ్డి : నేను సమాధానం చెప్పిన తరువాత మీరు మాట్లాడితే బాగుంటుంది కదా? You are at liberty to ask any question. Please have patient hearing. అధ్యక్షా, 2014–2016 సంవత్సరాల మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్‌లో రూ.60,009.70 కోట్లు పెట్టుబడి పెట్టడానికి పలు కంపెనీలు ముందుకు రావడం జరిగింది. దీంట్లో 66,030 మందికి ఉద్యోగాలు కల్పించబోతున్నాము. ఏ, ఏ కంపెనీలు ఈ రాష్ట్రానికి వస్తున్నాయంటే – టెక్ మహీంద్రా కంపెనీతో రూ.500 కోట్లకు ఎంఓయూ కుదుర్చుకున్నాము. విప్రో వారితో రూ.375 కోట్లకు, పై డేటా సెంటర్ వారితో రూ.650 కోట్లకు, సమీర్ వారితో రూ.85 కోట్లకు, నీలెట్ వారితో రూ.45 కోట్లకు, ఫాక్స్‌కాన్ వారితో రూ.2500 కోట్లకు ఒప్పందాలు కుదుర్చుకోగా, సెల్‌కాన్, మైక్రోమ్యాక్స్, లావా అండ్ కార్బన్ వంటి సెల్‌ఫోన్ తయారీ కంపెనీలు రూ.2000 కోట్లతో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి. అంటే రూ.6009 కోట్లు పెట్టుబడులతో, 66,030 మందికి ఉద్యోగాలతో ఆల్‌రెడీ ప్రపోజల్స్ ఉన్నాయి. ఒప్పందాలు, చర్చలు జరుగుతున్నాయి. ఇవన్నీ ఇచ్చి తీరుతాము. అంతేగాకుండా 63 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి. ఈ 63 కంపెనీలకు ల్యాండ్, స్పేస్ ఇస్తున్నాము. దానివల్ల దాదాపు 35 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. తరువాత, ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫాక్చరింగ్ క్లస్టర్స్ విషయానికి వస్తే ఒక చిన్న ఎగ్జాంపుల్ చెబుతాను. అనంతపురం జిల్లాలో రాగమయూరి ఎలిసినా అని చెప్పి ఒక ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫాక్చరింగ్ క్లస్టర్‌ని త్వరలోనే ప్రారంభించబోతున్నాము.

ఉ.11.30

ముఖ్యమంత్రిగారి సమయం కోసం ఎదురుచూస్తున్నాము. అనంతపురం జిల్లాకు రూ.2,000 కోట్లు పెట్టుబడులు, 10,000 మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు విశాఖపట్టణంలోని పెందుర్తిలో, తిరుపతిలో, శ్రీ సిటీలో వస్తున్నాయి. ఒక్కో క్లస్టర్ వల్ల సుమారు 10,000 ఉద్యోగాలు వస్తాయి. కాబట్టి ఉద్యోగాల గురించి సభ్యులు ఆందోళన పడవలసిన అవసరం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు మిలీనియం టవర్స్ గురించి ప్రస్తావించారు. For that, 4 acres of land has been allotted at Hill No.3 of Madhurawada. మధురవాడలో 4 ఎకరాల స్థలాన్ని కేటాయించాము. 2015–16లో రూ.5 కోట్లు, 2016–17లో రూ.100 కోట్లు, 2017–18లో రూ.85 కోట్ల కొరకు డిపిఆర్ తయారు చేశాము. మిలీనియం టవర్స్ కోసం ఆల్రెడీ ఆర్డర్స్ కూడా ఇష్యూ చేశాము. త్వరలో టెండర్స్ పిలిచి త్వరగా కంప్లీట్ చేస్తాము.

శ్రీ సోము వీర్రాజు : కాకినాడలో హార్డ్‌వేర్ పార్క్ కొరకు మొదటి బడ్జెట్‌లో శాంక్షన్ చేశారు. కానీ, కాకినాడలో హార్డ్‌వేర్ పార్క్ కొరకు ఇంతవరకూ భూమిని కేటాయించలేదు. దానిగురించి తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథ రెడ్డి : Kakinada EMC కూడా శాంక్షన్ అయింది. దానిని కూడా త్వరలోనే ప్రారంభిస్తాము.

## ఉర్దూ అకాడమీ విభజన

ప్రశ్న నెం. 8911 (9)
శ్రీ షరీఫ్ మహ్మద్ అహ్మద్, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, మైనారిటీల సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఉమ్మడి రాష్ట్రంలోని ఉర్దూ అకాడమీని విభజించడమయిందా?

ఆ) 2015-16 సంవత్సరానికి ఉర్దూ అకాడమీ ద్వారా చేపట్టిన పథకాల వ్యయం వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, మైనారిటీల సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రిగారు (శ్రీ పల్లె రఘునాథరెడ్డి ):

అ) లేదండీ. ఉర్దూ అకాడమీని ఇంకా విభజించలేదు. అయితే, 22-02-2016 తేదీ గల మైనారిటీల సంక్షేమ (ఇడిఎం) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.27 ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ బోర్డును ఏర్పాటు చేయడమయింది.

ఆ) 2015-16 సంవత్సరానికి ప్రణాళికా బడ్జెట్ క్రింద రూ.757.50 లక్షల మొత్తాన్ని ప్రణాళికేతర బడ్జెట్ క్రింద రూ.86.81 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది.

| ప్రణాళికా పథకాలు | కేటాయించబడిన బడ్జెట్ (రూ.లక్షలలో) | చేసిన ఖర్చు (రూ. లక్షలలో) |
|---|---|---|
| ఉర్దూ అకాడమీకి సహాయం | 100 | 100 |
| ఉర్దూ ఘర్-కం-షాదీఖానాల నిర్మాణం కోసం సహాయం | 657.5 | 601.6 |
| **ప్రణాళికేతర బడ్జెట్** | | |
| ప్రధాన కార్యాలయ సిబ్బంది జీత భత్యాలు | 80.93 | 80.93 |
| ఇతర వ్యయం | 5.88 | 5.88 |

శ్రీ షరీఫ్ మహ్మద్ అహ్మద్ (శాసనసభ నియోజక వర్గం) : ఉర్దూ అకాడమీ అనేది ఉర్దూ భాషా ప్రచారానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉర్దూ భాషను పెంపొందించడానికి ఉపయోగపడుతుంది. గతంలో 13 జిల్లాలలో ఉర్దూ భాషను రెండవ అధికార భాషగా ప్రభుత్వం డిక్లేర్ చేసింది. ప్రస్తుతం విభజింపబడ్డ కొత్త రాష్ట్రంలో 5 జిల్లాలలో ఉర్దూకి ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. అంతేకాకుండా ఉర్దు అకాడమీ ద్వారా ఉర్దూ ఘర్‌లను ఏర్పాటు చేయడం, ఉర్దూ కంప్యూటర్ సెంటర్లు పెట్టడం, ఉర్దూ లైబ్రరీలు వంటి కార్యకలాపాలన్నీ ఉర్దూ అకాడమీ ద్వారా నడుస్తున్నాయి. ఇప్పటివరకూ సుమారుగా 182 మంది సిబ్బంది ఉర్దూ అకాడమీలో ఆంధ్రప్రాంత సిబ్బంది

ఉన్నారు. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తరువాత ఏ.పి. ఉర్దూ అకాడమీని షెడ్యూల్ 10లో పొందుపరచడమైంది. ఈ 18 నెలల కాలంలో ఉర్దూ అకాడమీకి ఒక ప్రత్యేకమైన విభాగం, దానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ని వేయవలసి ఉన్నది. కానీ ఇప్పటివరకూ ఆ విధంగా వేయడంలో జాప్యం జరిగింది. విభజన ప్రభావం ఉర్దూ అకాడమీపై స్పష్టంగా కనబడుతున్నది. ఈ రోజుకీ తెలంగాణా అధికారుల నియంత్రణలోనే ఉర్దూ అకాడమీ నడుస్తున్నది. దీనివల్ల ఆంధ్రా ప్రాంతంలో ఉర్దూ భాష ప్రోత్సాహానికి సరైన చర్యలు తీసుకోవడం లేదనే భావన ప్రజలలో ఉన్నది. అంతేకాకుండా, 2014-2015 బడ్జెట్‌లో కంటే 2015-16 బడ్జెట్‌లో ఒక కోటి రూపాయలు గ్రాంట్‌ను ఇవ్వడం జరిగింది. ఇందులో 186 మంది పర్మినెంట్, టెంపరరీ ఉద్యోగులు ఉన్నారు. 5 నెలలుగా జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందనే అపవాదు ప్రభుత్వం మీద వచ్చే పరిస్థితి ఉన్నది. గత నెల జీ.ఓ.ఎం.ఎస్.నెం.27 ద్వారా ఒక బోర్డును నియమించారని ఇప్పుడే మంత్రిగారు అన్నారు. కానీ, ఆ జి.ఓ. కూడా లోపభూయిష్టంగా ఉన్నది. ఆ జీఓని కంపెనీ చట్టం ప్రకారం ఇచ్చారు. కానీ, ఏ.పి. ఉర్దూ అకాడమీ సొసైటీ యాక్టు కింద రిజిస్టర్ అయి ఉంది. ఈ జీ.ఓ. లేటుగా ఇచ్చినా సవ్యంగా ఇవ్వలేదు. కాబట్టి, ఈనాడు ఆంధ్ర ప్రాంతంలో ఉర్దూ భాష ప్రోత్సాహానికి సరైన నిర్ణయాలు త్వరితగతిన తీసుకుంటారని సభాముఖంగా విన్నవిస్తున్నాను.

డా. పల్లె రఘునాథరెడ్డి : ఈ మొత్తం మైనారిటీ సంస్థలన్నీ షెడ్యూల్ 9, షెడ్యూల్10లో ఉన్నాయి. దీనివల్ల కొన్ని సమస్యలు వచ్చాయి. వాటిని అధిగమిస్తూ, ఉర్దూ అకాడమీ విభజన తుది దశకు చేరుకుంది. ఏ.పి. కి సెపరేట్ అకాడమీ రిజిస్ట్రేషన్ పూర్తయింది. సిబ్బంది, భవనాలు వంటి చిన్న చిన్న సమస్యల వల్ల ఉర్దూ అకాడమీ విభజన ఆగిపోయింది. త్వరలో ఇది కూడా పరిష్కారమవుతుంది. బోర్డును నియమించడానికి ప్రాసెస్ మొదలయింది. ఏప్రిల్ నెలాఖరులోగా దీనిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.

ఉర్దూ భాష పరిరక్షణకు, వ్యాప్తికి ఉర్దూ రెసిడెన్షియల్ స్కూల్స్ అభివృద్ధికి MSDP కింద అనేక పాఠశాలలకు నిధులు మంజూరు చేయడమైనది. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌కు రూ.53 కోట్లు కేంద్రప్రభుత్వం నుండి తీసుకురావడం జరిగింది. అదే విధంగా ఉర్దూ పాఠశాలల్లో చదివే పిల్లలందరికీ కూడా ఈ విద్యా సంవత్సరం నుండి టెక్ట్స్‌బుక్స్‌ను ఉచితంగా పంపిణీ చేయాలని ఆలోచిస్తున్నాము. అంతేకాకుండా, ఆయా పాఠశాలలకు అవసరమైన మరమ్మత్తులు, ఫర్నిచర్ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడమే కాకుండా, ఈ సంవత్సరం ముస్లిం మైనారిటీకి బడ్జెట్‌లో ఎక్కువ నిధులను కేటాయించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఉర్దూ అకాడమీకి జీఓ నెం. 122 కింద 20 పాఠశాలలు, 20 షాదీఖానాలు మంజూరు చేయడమైనది. పాఠశాలలకు రూ.2,60,50,000 ఇవ్వడమైంది. జి.ఓ.నెం.22 కింద రూ.1,75,600లు మొత్తం 43 షాదీ ఖానాలకు గాను రూ.6,1,60,000లు ఇవ్వడమైంది. ఉర్దూ అకాడమీలో 182 మంది ఉద్యోగులు ఉన్నారు. అదేవిధంగా, కంప్యూటర్ సెంటర్లలో ఫ్యాకల్టీలు 7332 మంది, లైబ్రరీలో పనిచేసే వారు 4922 మంది ఉన్నారు. వీరికి రెమ్యూనరేషన్ ఇవ్వడానికి 27వ తేదీనాడు రూ.3,1,00,000లు విడుదల చేశాము. మొత్తం 36 కంప్యూటర్ సెంటర్లు ఉన్నాయి. ఒక్కో కంప్యూటర్ సెంటర్లో 70 మందికి ట్రైనింగ్ ఇస్తాము. రెండు సార్లుగా మొత్తం 140 మెంబర్స్‌కి ట్రైనింగ్ ఇస్తాము. 4,250 మందికి ఇప్పటివరకూ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. పాఠశాలల అభివృద్ధే కాకుండా, ఉర్దూ భాష అభివృద్ధితోపాటు, వారికి రెమ్యూనరేషన్ ఇచ్చి ఉర్దూ భాషాభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, గత మూడు డీయస్సీలలో నోటిఫై అయినటువంటి ఉర్దూ పోస్టులలో మూడవ వంతు కూడా భర్తీ కావడం లేదు. ఎందుకంటే అర్హులైన అభ్యర్థులు లేనందువల్ల, కమ్యూనల్ రోస్టర్‌లో కావలసిన వాళ్లు దొరకనందువల్ల ఈ సారి కూడా కర్నూల్‌లో 78 ఖాళీలు నోటిఫై అయితే, 15 మంది కూడా భర్తీ అయ్యే పరిస్థితి లేదు. మూడు సార్లు ఈ విధంగా అయితే, డీనోటిఫై చేసి కింద ఉన్నవాళ్లకు ఇవ్వడమో, స్పెషల్ డీయస్సీ పెట్టడమో చేసే అవకాశం ఉంది కాబట్టి మంత్రిగారు కొంచెం శ్రద్ధ తీసుకుని ఉర్దూ పోస్టులు భర్తీ అయ్యేట్లు చూడాలని తమ ద్వారా కోరుతున్నాను.

ఉ.11.40

శ్రీ మహ్మద్ జానీ : అధ్యక్షా, ఉర్దూ ఘర్ హైదరాబాదులో ఉన్నది కానీ, ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా లేదు. అక్కడ నిర్మాణం చేయడం కోసం బడ్జెట్ ఉన్నదా? సభ్యులు శ్రీ బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పినట్లు ఉర్దూ పాఠశాలల్లో టీచర్లు లేరు. ఆ టీచర్ల భర్తీ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

డా. పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలను తప్పకుండా పరిశీలిస్తాము. ఉర్దూ టీచర్లను భర్తీచేయడమే మా ముఖ్యోద్దేశమని చెప్పడం జరిగింది. ఈ విషయంలో తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ మహ్మద్ జానీ: అధ్యక్షా, ఉర్దూ ఘర్ గురించి చెప్పమనండి.

డా. పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, జానీ సాబ్ గారు చెప్పినట్లు ఉర్దూ ఘర్ అంశాన్ని తప్పకుండా పరిశీలించడమే కాకుండా కడపలో ఒక హజ్ హౌస్, విజయవాడలో మరొక హజ్ హౌస్ మొత్తం రెండు హజ్ హౌస్‌లను నిర్మిస్తున్నాము. ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని కూడా కర్నూలులో పెట్టడం జరిగిందని తమరిద్వారా గౌరవసభ్యుల దృష్టికి తీసుకువెళుతున్నాను.

## జన్మభూమి కమిటీలకు అప్పగించే కార్యక్రమాలు

ప్రశ్న నెం. 8920 (10)
శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఆర్థికశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) జన్మభూమి కమిటీలకు లేదా ఎన్.జి.ఓ.లకు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పారిశుధ్యం, మొక్కలు నాటడం, మధ్యాహ్న భోజనాన్ని తయారు చేయడం వంటి కార్యకలాపాలను అప్పగించే ప్రతిపాదన ఏదైనా ఉందా;
ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

గౌరవనీయులైన ఆర్థికశాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు (ఉపాధ్యాయ నియోజక వర్గం–శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, జన్మభూమి కమిటీలు ఏర్పాటుచేయడం వల్ల గ్రామాల్లో గానీ, పంచాయితీల్లో గానీ ప్రజావసరాలు ఏవైతే ఉంటాయో అవన్నీ కూడా ఈ కమిటీల ద్వారా ప్రభుత్వం తీర్చే ఉద్దేశ్యంతో చేశారు. అది బాగా జరుగుతోంది.

(అంతరాయం)

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు: అయితే, శాసనసభ్యులను ఛైర్మన్లుగా తప్పించి ఆసుపత్రులకు కూడా కమిటీలను నియమించారు. మేము కోరేదేమంటే, మా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి గానీ, యూనిఫారానికి సంబంధించి గానీ, ఇంకా అనేక రకాల అంశాలు ఉత్పన్నమవుతున్నాయి. బోధన కంటే బోధనేతర కార్యక్రమాలపై ఉపాధ్యాయులు దృష్టి కేంద్రీకరించడం వల్ల బోధన కుంటుపడుతోంది. దానివల్ల పేద విద్యార్థులు నష్టపోతున్నారు. కాబట్టి, దయచేసి ఈ కమిటీలు ఏవైతే ఏర్పాటుచేస్తున్నారో ఆ కమిటీలకు పూర్తి బాధ్యతలను పారిశుధ్యం కావచ్చు, లేకపోతే మధ్యాహ్న భోజన పథకం కావచ్చు, బోధనేతర అంశాలను అప్పజెప్పి చేసినట్లయితే ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలను సాధించి మంచి ఫలితాలను పొందడానికి అవకాశముంటుందని, ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గుతుందని తమరిద్వారా నేను మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి (మైకు లేకుండా): అధ్యక్షా, మనం డబ్బులు ఆలస్యంగా ఇచ్చినా మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించే నిర్వాహకులు కొన్నేళ్లపాటు ఆ పథకాన్ని మోస్తూ వస్తున్నారు. ఆ పథకాన్ని తీసుకువెళ్లి స్వచ్ఛంద సంస్థలకో, వేరేవాళ్లకో ఇవ్వడం ఎంత అన్యాయం? మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు అప్పులు చేసి పిల్లల్ని రక్షిస్తున్నారు సార్.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవసభ్యులకు ఎందుకంత తొందర? As on today, there is no such proposal. గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని కూడా పరిశీలిస్తాము.

MR. CHAIRMAN: Now, the House is adjourned for Tea Break for 15 minutes.

(Then, the House adjourned at 11-44 a.m.)

– – –

**AFTER TEA-BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12.15 PM**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

MR. CHAIRMAN: Item No.II - All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

**3. PAPERS LAID ON THE TABLE:**

1. A copy of the 45th Annual Report of the New & Renewable Energy Development Corporation of Andhra Pradesh Limited for the Year ended 1st June, 2014, as required under Sections 617, 619(1), 619-A(1)(a), 619-A(3) of the Companies Act, 1956.

2. Copies of the 49th and 50th Annual Reports of the Andhra Pradesh Industrial Development Corporation Limited, for the Years 2009-2010 and 2010-2011 as required under Section 619(2) of the Companies Act, 1956.

**4.సభా సమక్షంలో పెట్టబడిన పత్రం :**

Item No.III –The paper listed in the Agenda is deemed to have been placed on the Table of the House:

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 5th March, 2016.

Now, Statement by The Minister for Women and Child Welfare on International Women's Day.

మహిళామణులకు సెల్యూట్.

శ్రీమతి పమిడి శమంతకమణి: థ్యాంక్యూ సార్.

శ్రీ సి.రామచంద్రయ్య: మహిళలకు మేమంతా శుభాకాంక్షలు తెలుపుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్: ముఖ్యంగా మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ విజయాలకు గుర్తుగా ప్రతి యేటా మార్చి 8వ తారీఖున అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా పాటిస్తున్నారు. వివిధ దేశాలలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అలాగే స్త్రీ, పురుష సమానత్వాన్ని ఏకవంతం చేసే దిశగా చర్యలు తీసుకునే రోజుగా మనం పాటిస్తున్నాము. మహిళల నేతృత్వం ఉంటే మాత్రమే దేశం ముందుకుపోగలదు. మహిళలు శక్తివంతమై సమర్థవంతంగా ఎదగాలి. దేశాన్ని ముందుకు తీసుకుపోవాలి. వివేకానందుల వారు చెప్పిన మాటను ఇక్కడ ప్రస్తావిస్తాను. "There is no chance of the welfare of the world unless the conditions of the women are improved." "It is not possible for a bird to fly on one wing only." A bird will fly only if there are two wings. ఆ విధంగా మహిళలు అభివృద్ధి చెందినప్పుడే ఈ దేశం ముందుకుపోతుంది. సమాజం ముందుకుపోతుంది. సభ్యుల తరఫున, సభ తరఫున సభా హక్కుగా నేను చెప్పడం జరిగింది.

శ్రీమతి పీతల సుజాత: థ్యాంక్యూ సార్. ముందుగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా శాసన పరిషత్తు సభలో నాకు స్టేట్‌మెంట్ ఇచ్చే అవకాశం ఇచ్చినటువంటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి ప్రత్యేక కృతజ్ఞతలు. అదేవిధంగా నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినటువంటి మీకు కూడా నా ప్రత్యేక ధన్యవాదాలు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారి తరఫున నేను శాసన పరిషత్తులో మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకటన చేస్తున్నాను.

ఈ సంవత్సరం ఉత్సవాలలో, "సమత్వ ప్రతిజ్ఞను" ప్రధాన అంశంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది.

మ.12.20

## 5.అంతర్జాతీయ మహిళా దినోత్సవం ; 8 మార్చి, 2016గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున మహిళా సాధికారత, శిశు సంక్షేమం మరియు వికలాంగులు & వయోవృద్ధుల సంక్షేమం, గనులు & భూవిజ్ఞానం శాఖ మంత్రి శ్రీమతి పీతల సుజాత గారు చేయు ప్రకటన

ఈ సంవత్సరం ఉత్సవాలలో, "సమత్వ ప్రతిజ్ఞను" ప్రధాన అంశంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది.

1. ఈ ఉత్సవాలలో భాగంగా ముందుగా సభాధ్యక్షుల వారిని "సమత్వ ప్రతిజ్ఞను" చేయించవలసిందిగా కోరుచున్నాను.
2. 1911 వ సంవత్సరంలో ప్రారంభించబడిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానికంగా మరియు ప్రపంచ వ్యాప్తంగా మహిళల మరియు బాలికల సాధికారత కొరకు సంబరాలు, Reflections, సలహాలు, చర్యలు చేపట్టింది.
3. ఈ సంవత్సరం ప్రధాన అంశంగా తీసికొన్న "సమత్వ ప్రతిజ్ఞ" ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రదేశాలలో తగ్గుతున్న స్త్రీ పురుష సమానత్వాన్ని పురోగమనం వైపు తీసుకువెళ్లే చర్య అవుతుంది.
4. ఈ మధ్యనే ప్రకటించుకున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు–2030 ప్రగతిలో స్త్రీ పురుష సమానత్వం మరియు మహిళల మరియు బాలికల సాధికారత అంతర్భాగం మాత్రమే.
5. ఆంధ్రప్రదేశ్ జనాభా నందు 49.8 శాతం మహిళలు ఉన్నారు. మా ప్రభుత్వం చాలా కార్యక్రమములను మహిళా సాధికారత కొరకు ప్రారంభించినది. దివంగత ముఖ్యమంత్రి డా. శ్రీ. ఎన్.టి.రామారావు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు ఉన్నత విద్యను అభ్యసించడానికి వీలుగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతిలో స్థాపించారు. దివంగత డా.ఎన్.టి. రామారావు గారు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ హిందూ వారసత్వ చట్టంలో సవరణలు తీసుకొని వచ్చారు. స్థానిక సంస్థలలో మహిళలకు

రిజర్వేషన్లు మొట్టమొదటి సారిగా కల్పించినది కూడా దివంగత డా.ఎన్.టి. రామారావు గారే. ఇంతకు క్రితం గౌరవ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి చంద్రబాబు నాయుడు గారు మహిళలకు విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించి అమలు జరిగేటట్లు చూడడం జరిగింది. 1/3 వ వంతు రిజర్వేషన్ల కల్పించడం ఆనాడే జరిగింది. అంతేకాదు ఆ సమయంలోనే భూమి, ఇళ్ల స్థలాల పట్టాలు మహిళల పేరు మీదుగా ఇవ్వడం అనే ఆనవాయితీ కూడా ప్రారంభించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా సాధికారతకై మా ప్రభుత్వం ఇప్పుడు కూడా అనేక చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

6. అదేవిధంగా అసలు డ్వాక్రా అనే ఒక కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ముందుకు తీసుకువెళ్లింది మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారని, పేదమహిళలు ప్రతి ఒక్కరు ఇంటికి ఒకరిని ఆనాడు గ్రూపులో సభ్యులుగా చేర్చడం జరిగింది. 8,73,423 మహిళా స్వయం సహాయక సంఘాలలో ఉన్న 86,79,129 మంది మహిళలు ఆంధ్రప్రదేశ్ మహిళా సాధికారత సంస్థ నందు సభ్యులుగా ఉన్నారు. ఈ మహిళా సంఘాల సభ్యులు వద్ద సుమారుగా రూ.5,500కోట్లు కార్పస్ ఫండు ఉన్నది. "చంద్రన్న చేయూత" కార్యక్రమము నందు "84" లక్షల మంది మహిళలకు ఒక్కొక్కరికీ రూ.10,000లు చొప్పున రూ.8,400 కోట్లు మూల ధన పెట్టుబడిగా కార్పస్ ఫండు మంజూరు చేయడమైనది. తొలి విడతగా రూ.2,427కోట్లు 81,25,283 మంది గ్రామీణ మరియు పట్టణ ప్రాంత స్వయం సహాయక సభ్యులకు విడుదల చేయడమైనది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 6,20,956 స్వయం సహాయక బృందాలకు ఫిబ్రవరి 2014–ఏప్రిల్ 2015 పీరియడ్‌కి 1338.83 రూపాయలను 10298.63 కోట్ల రూపాయలపై వడ్డీ రిడెంప్షన్ గ్రాంట్‌గా మంజూరు చేయడమైనది. గత 2 సంవత్సరాలలో 19.764 కోట్ల రూపాయలను స్వయం సహాయక బృందాలకి బ్యాంకులింకేజి మరియు స్త్రీనిధి ద్వారా రుణాలు ఇవ్వడమైనది. ఇది 2004–2016 మధ్య సమయంలో పంపిణీ చేసిన మొత్తంలో 30 శాతం మరియు 2009–2015 మధ్య కాలంలో పంపిణీ చేసిన మొత్తంలో 55 శాతం.

7. 8,00,000 స్వయం సహాయక సభ్యులకు జీవనోపాధి అవకాశాలు పెంపొందించడానికై "అన్న సంజీవిని" పేరుతో జనరిక్ మెడికల్ స్టోర్స్, ఆహారశాలలు, పాఠశాల పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ, పశువుల పెంపకం, ధాన్య సేకరణ కేంద్రాలు, కుట్టు శిక్షణ కేంద్రాలు వంటివి ప్రతి నియోజక వర్గం పరిధిలో ఏర్పరచి వీరి యొక్క జీవనోపాధి అవకాశాలు వివిధ రంగాలలో పెంపొందించారు.

8. 150 వెనుకబడ్డ మండలాల్లో గ్రామీణ వాల్యూ చైన్స్ మరియు గ్రామీణ రిటైల్ చైన్స్ వంటి అనేక కార్యక్రమాల ద్వారా 2,50,000 స్వయం సహాయక సభ్యులు, రైతులు మరియు చిన్న కిరాణ షాపుల యొక్క ఆదాయం పెంచుటకై 642 కోట్ల రూపాయలలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ సమ్మిళిత అభివృద్ధి పథకానికి (ఏ.పి.ఆర్.ఐ.జి.పి) ప్రపంచ బ్యాంకు నిధులు కేటాయించడమైనది. దీనితో పాటుగా 5,00,000 మంది సభ్యుల ద్వారా గ్రామ పంచాయితీ స్థాయిలో మానవ అభివృద్ధి ఫలితాలు మరియు పౌరులకు అందవలసిన ప్రోత్సాహకాలు అన్ని వన్ స్టాప్ షాప్స్‌ని ఏర్పాటు చేయడమైనది.

9. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్వయం సహాయక సభ్యులందరికి మొబైల్ నందు ఇంటర్‌నెట్ వాడకం మరియు కంప్యూటర్ లిటరసి అందించుటకై **"డిజిటల్ లిటరసి మిషన్"** ని ప్రారంభించడమైనది. ఇప్పటి వరకు 3 లక్షల మంది స్త్రీలు ఈ కార్యక్రమము ద్వారా శిక్షణ

పొందియున్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో ప్రతి స్వయం సహాయక సభ్యురాలు సంవత్సరానికి కనీసం 1 లక్ష రూపాయలు తనంతట తాను ఆర్జించేలాగా ఆదాయ అవకాశాలు పెంపొందించడానికి గాను రుణ అనుసంధానం, నైపుణ్యం మరియు సామర్థ్యాలను పెంపొందించుట, ఉత్పత్తులలో నాణ్యత పెంపొందించడం, ధృవీకరణ పద్ధతులు, ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా మార్కెట్ లింకేజి మరియు డిజిటల్ మార్కెటింగ్ ప్లాట్ఫాంలను అనుసంధానం చేస్తూ విభిన్నమైన జీవనోపాధి అవకాశాలను అంధించడానికి లక్ష్యాలు నిర్దేశించాము.

10. మహిళల ఆరోగ్య స్థితిని మెరుగుపరచేందుకు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది. గర్భవతులైన మహిళల్లో 77 శాతం మంది పూర్తి వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. 108 అత్యవసర అంబులెన్స్ సేవల ద్వారా గర్భిణీ స్త్రీలను ఉచితంగా ఆసుపత్రికి తరలించి ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చేయగలుగుతున్నాం. 96 శాతం ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించే మహిళలకు జే.ఎస్.వై (జననీ సురక్షా యోజన), జె.ఎస్.ఎస్.కె (జననీ శిశు సురక్షా కార్యక్రమం) ద్వారా లబ్ది చేకూర్చటం జరుగుతోంది. గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య పరీక్షలు, ప్రసవ ప్రణాళిక, పాలిచ్చే పద్ధతులు, పిల్లలకు టీకాలు వేయించే సమయం గురించి గుర్తు చేయడానికి, తగిన సలహాలు ఫోన్ ద్వారా ఇచ్చేందుకు 102 కాల్ సెంటర్ ఏర్పాటు చేశాం. ఆసుపత్రులలో ప్రసవించిన తల్లి, జన్మించిన బిడ్డలను క్షేమంగా ఉచితంగా ఇంటికి చేర్చేందుకు "279 **తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ వ్యాను**" సర్వీసులను ఏర్పాటు చేశాం.

11. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న అనుబంధ పోషకాహార కార్యక్రమం (ఎస్.ఎన్.పి) సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్) ద్వారా 42,30,348 మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 6 నెలల నుండి 6 సంవత్సరాల వయసున్న పిల్లలు ఐసిడియస్ పథకంలో లబ్ది పొందుతున్నారు. అన్న అమృత హస్తం (ఏ.ఏ.హెచ్) పథకం ద్వారా 3.45 లక్షల మంది గర్భిణీ స్త్రీలకు ఒక పూర్తి భోజనం ప్రతిరోజూ అందిస్తున్నాం.

12. కుటుంబ సభ్యుల్లో, కమ్యూనిటీ స్థాయిలో అవగాహన, సుఖప్రసవం, పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు పట్టడం, శిశు పోషణ- ఆరోగ్యం పై ప్రచారం చేసేందుకు అంగన్ వాడీ కేంద్రాల ద్వారా సామూహిక శ్రీమంతాలు, అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకు 3.5 లక్షల గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించాం. రాష్ట్రంలో మాతా, శిశు మరణాలు తగ్గించడానికి, లోప పోషణని తగ్గించేందుకు ప్రభుత్వ శాఖలు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమము, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ పంచాయితీ రాజ్ శాఖలు, స్వయం సహాయక సంఘాలు పంచాయితీ రాజ్ సంస్థలని కలుపుకొని సమన్వయంతో పనిచేసేలా మనభవిత కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నాం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సమర్థవంతంగా రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు, బియ్యం, పప్పు, నూనె నిరంతరం పారదర్శకంగా సరఫరా చేయడానికి, సమయానికి అందించడానికి ఈ-పాస్ పద్ధతిని అమలులోకి తీసుకువచ్చాం.

13. మా ప్రభుత్వం అంగన్ వాడీ కార్యకర్తలు/సహాయకులు/ మినీ అంగన్ వాడీ కార్యకర్తల గౌరవ వేతనం పెంచడానికి నిర్ణయించింది. అంగన్ వాడీ కార్యకర్తలకు రూ.4,200/- నుండి రూ.7,000/- వరకు, అంగన్ వాడీ సహాయకురాలికి రూ.2,200/- నుండి

రూ.4,500/- వరకు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తకు రూ.2,950/- నుండి రూ.4,500/- వరకు పెంచడమైనది.

14. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న నిస్సహాయ మహిళలకు ప్రాథమిక అవసరాలైన ఆశ్రయం, ఆహారం, దుస్తులు మరియు రక్షణ, మానసిక ఓదార్పును మరియు కౌన్సిలింగ్ వంటి సేవలు 8 స్వధార్ గృహాల ద్వారా అందజేయ బడుతున్నవి.
15. అక్రమ రవాణాకు గురియైన మహిళలకు 6 ఉజ్వల గృహాల ద్వారా పునరావాసం మరియు కుటుంబాలతో అనుసంధానం చేయుట జరుగుతున్నది. ఈ గృహాల నందు ఆశ్రయం, ఆహారం, దుస్తులు, కౌన్సిలింగ్ మరియు న్యాయ పరమైన సలహాలు కూడా అందజేయబడతాయి.
16. 13జిల్లాల నందు గృహ హింస నుండి రక్షణ చట్టం క్రింద జిల్లా స్త్రీ శిశు సంక్షేమ కార్యాలయాల్లో గృహ హింస సెల్‌లు పనిచేయుచున్నవి.
17. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందే చెప్పడం జరిగింది. ప్రతి జిల్లాలోనూ మహిళల కోసం ప్రత్యేకంగా ఒక డిఎస్పీని ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. అది కూడా ఏర్పాటు చేస్తామని సభాముఖంగా తెలియజేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ ద్వారా జిల్లా మహిళా ప్రాంగణాలలో మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందజేయుచున్నారు.
18. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్‌ను ఏర్పాటు చేయడమైనది. మహిళలపై జరిగిన మోసపూరిత విధానాలను విచారణ చేయడానికి ఒక జ్యూడీషియల్ కోర్టుగా మహిళలకు సంబంధించిన అంశాలను దర్యాప్తు చేయడానికి పూర్తి అధికారం ఉంది.
19. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ 3 సర్వీసు గృహాలు, 2 స్టేట్ హోమ్స్, 4 కళాశాల విద్యార్థినుల వసతి గృహాలు, మరియు 11 ఉద్యోగినుల వసతి గృహాలు మహిళల సంక్షేమానికై నిర్వహించుచున్నది.

మ. 12.30

అధ్యక్షా, అదేవిధంగా మహిళలకు సంబంధించి చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయడం కోసం గతంలో తీర్మానం చేసి పంపించడం జరిగింది. అదేవిధంగా, ఇప్పుడు కూడా మళ్ళీ దానిని తీర్మానం చేసి పంపిస్తామని తెలియజేస్తున్నాము. అలాగే, మహిళలకు ఆర్టీసీ బస్సులో ట్రావెలింగ్‌లో ఎటువంటి ఇబ్బంది లేకుండా, ఒక జాలీ లాంటిది, మెష్ లాంటిది ఏర్పాటు చేసి, వారి రక్షణ కోసం కూడా ఏర్పాట్లు చేశామని సభాముఖంగా తెలియజేస్తున్నాము. మా ప్రభుత్వం తరఫున మహిళల ఆత్మగౌరవం పేరిట మరుగుదొడ్లు కట్టించడం జరుగుతుంది. రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రతి ఇంటికి కూడా మహిళల ఆత్మగౌరవం పెంపొందే విధంగా, వారికి మరుగుదొడ్లు కట్టిస్తామని తెలియజేస్తున్నాము.

దీపం కనెక్షన్లు కూడా ఇప్పటికే చాలా ఇండ్లకు ఇచ్చాము. రాబోయే రోజుల్లో కూడా ప్రతి ఇంటికి కనెక్షన్ ఉండేలా తగిన ఏర్పాట్లు చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, మన రాష్ట్ర సాంప్రదాయ నాట్యమైన కూచిపూడిని కూడా బాలలు మరియు మహిళలందరూ నేర్చుకునే విధంగా దానికి కూడా ప్రత్యేకమైన బడ్జెట్‌ను పెట్టి, ప్రభుత్వం తరఫున తగిన సదుపాయాలు కల్పిస్తామని ఈ సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను.

OSCC (One Stop Crisis Centre) కు మహిళలు ఎప్పుడు ఫోన్ చేసినా అందుబాటులో ఉండే విధంగా దానిని విజయవాడలో స్టార్ట్ చేయడం జరిగింది.

అదేవిధంగా చూసినట్లయితే, ఒక మహిళ తల్లిగా, చెల్లిగా, భార్యగా అన్ని రకాల పాత్రలను పోషిస్తుంది. ఇంట్లో ఉన్న వారందరికీ భోజనం పెట్టిన తరువాత అంటే, భర్తకి, తల్లికి, పిల్లలకి, అత్తగారికి అందరికి పెట్టిన తరువాత మహిళ చివర్లో తనకు ఆహారం, ఉన్నా లేకపోయినా, చివర్లో ఏది ఉంటే అదే తింటోంది. చివరకు తనకు సరైన తిండి కూడా ఉండదు. అంతగా ఒక మహిళ మనకోసం చాలా కష్టపడుతోంది. ఆ విధంగా కూడా మహిళలకు న్యూట్రిషన్ సమస్యలు వస్తున్నాయి. అటువంటి మహిళలకు కూడా ప్రత్యేకించి న్యూట్రిషన్ సమస్యలు లేకుండా బలమైన ఆహారం లభించేవిధంగా ఇంప్లిమెంట్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఒక్కరు ఈ విషయంలో సహాయసహకారాలు అందించాలని కోరుతున్నాను. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో అవేర్‌నెస్ క్యాంపులను నిర్వహించి, వారిలో అవగాహనను తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా, గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు కూడా పోషక విలువలు గల ఆహారాన్ని అందజేయడం జరుగుతోంది. కానీ, ఇంకా కొంతమంది మహిళలు అటువంటి కేంద్రాలకు రాకుండా ఉంటున్నారు. కేవలం గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు కాకుండా, ఇతర మహిళలు కూడా చాలా బలహీనంగా ఉన్నారు కాబట్టి, వారికి కూడా మంచి న్యూట్రిషన్ ఫుడ్ ఇచ్చి, వారికి రక్తహీనత లేకుండా, అన్ని రకాలుగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అన్ని గ్రామీణ ప్రాంతాలలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో గైనకాలజిస్టు పోస్టులను కూడా భర్తీ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. అందుకు సంబంధించిన పోస్టులను కూడా త్వరలోనే భర్తీ చేస్తామని, వాటికి కావలసిన మౌలిక సదుపాయాలను కూడా త్వరలోనే అందించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అలాగే, నైట్ డ్యూటీ చేసే మహిళలకు అన్ని రకాల రక్షణ సదుపాయాలను కూడా కల్పిస్తామని కూడా తమ ద్వారా తెలియజేస్తున్నాము.

అధ్యక్షా, ఈరోజు మా ప్రభుత్వం మహిళల సాధికారత కొరకు ఈ పథకాలను అమలు చేసేందుకు ప్రకటిస్తోంది.

1. సింగిల్ విండో పథకము ద్వారా 35 సంవత్సరాల పైబడిన మహిళలకు ఉచిత సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు, ముఖ్యంగా మహిళల్లో బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ జీవన విధానాల వల్ల వచ్చే వ్యాధులు, గర్భధారణ సంబంధమైన ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఇప్పటివరకూ ఆరోగ్య సేవలు, కార్యక్రమాల పరిధిలోకి రాని మహిళలందర్నీ చేర్చుకునేలా, ప్రారంభదశలోనే రోగ నిర్ధారణ మరియు చికిత్సల కోసం పథకం అమలు పరచబడుతుంది. అంటే,

వీటికి సంబంధించి ఒక మాస్టర్ హెల్త్ చెకప్ కార్డులను కూడా ఇచ్చే ఆలోచనను ఈ ప్రభుత్వం చేస్తోంది.

2. రాష్ట్రంలోని 223 ఆరోగ్య కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు ఉచితంగా టెలీ అల్ట్రా సోనోగ్రఫీ సేవలు అందించబడుతాయి.

3. రాబోయే 60 రోజుల్లో వంద పడకల సౌకర్యం ఉన్న తల్లి–బిడ్డ ఆసుపత్రులను రాష్ట్ర ప్రజలకు అందుబాటులోనికి తేవడం జరుగుతుంది.

4. ఒత్తిడికి, వేధింపులకు గురైన మహిళలకు తక్షణ సహాయం అందించడానికి 181 టోల్ ఫ్రీ నెంబరును అందుబాటులోకి తెస్తున్నాం.

5. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రాబోయే 3 సంవత్సరాల్లో ప్రతీ ఏటా 10,000 అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేసేందుకు నిర్ణయించడం జరిగింది.

6. ఉద్యోగం చేసే మహిళలు / బాలికల కోసం ఉన్న అన్ని గృహాలను, హాస్టళ్ళను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసేలా చట్టం తీసుకురావడం జరుగుతుంది.

7. అన్ని స్థానిక సంస్థలలో మహిళల సంక్షేమం, రక్షణకై తప్పనిసరిగా స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

8. మహిళలు, ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు, నేరాలపై కేసులను సత్వరం పరిష్కరించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

9. మహిళా భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం జరుగుతుంది.

10. రాష్ట్రంలోని మహిళలు మరియు ఆడపిల్లలపై ఈవ్ టీజింగ్ వేధింపులను నిరోధించడానికి షీ టీంలను పెంచడం, వాటిని బలోపేతం చేయడం జరుగుతుంది.

11. రాష్ట్రంలోని అన్ని ఇంటర్ డిగ్రీ కాలేజీల్లో బాలికా శక్తి టీంలను ఏర్పాటు చేసి, ఆడపిల్లలందరూ తప్పనిసరిగా శిక్షణ పొందేలా చేయడం జరుగుతుంది.

12. బాల్య వివాహాల లాంటి ప్రమాదకర ధోరణులను అరికట్టేందుకు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మున్సిపల్ వార్డులలో జరిగే ప్రతి వివాహం రిజిస్ట్రేషన్ జరిగేలా తగిన చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

మహిళలు, ఆడపిల్లలపై జరిగే హింస, అసమానత్వము తొలగించేందుకు మరియు సమాన భాగస్వామ్యము, అవకాశాలను కల్పించి జీవన ప్రమాణాలు పెంచేందుకు మా ప్రభుత్వము కృత నిశ్చయంతో ఉన్నది. ఈ దశలో స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ సాధించే దిశగా మనం చేస్తున్న కృషి అన్నింటికంటే ఎక్కువ పెట్టుబడి అవుతుందనేది నా ప్రగాఢ విశ్వాసం, నమ్మకం.

(సభ్యుల చప్పట్లు)

అధ్యక్షా, మీ అనుమతితో, సభలో అందరూ ఈ ప్రతిజ్ఞ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఈ సందర్భంగా ప్రభుత్వం ఒక డిక్లరేషన్ ఇచ్చింది సంతోషం. కానీ, మహిళా సాధికారత గురించి, మన ప్రభుత్వం వివిధ రంగాలలో తీసుకోవలసినటువంటి చర్యల గురించి ఒక పది నిముషముల పాటు చర్చిస్తే బావుంటుంది.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, ఈ ప్రతిజ్ఞ అయిపోయిన తరువాత తప్పకుండా డిబేట్ చేద్దాము. దయచేసి ఈ ప్రతిజ్ఞకి గౌరవ సభ్యులందరూ కోపరేట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

( సభలో గౌరవ సభ్యులందరు తమ తమ స్థానాలలో నిలబడి, ఈ క్రింది విధంగా ప్రతిజ్ఞ చేశారు.)

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం, 2016 సమత్వ ప్రతిజ్ఞ**

- నేను, మహిళలు మరియు బాలికల ఆశయ సాధన కొరకు సహకరిస్తాను.
- నేను, తెలిసిగాని, తెలియకగాని మహిళలపట్ల చూపే వివక్షను ప్రతిఘటిస్తాను.
- నేను, స్త్రీ పురుష సమానత్వ నాయకత్వాన్ని ఆహ్వానిస్తాను.
- నేను, స్త్రీ పురుష భావాలకు మరియు చర్యలకు సమానమైన విలువ ఇస్తాను.
- నేను, మహిళలను ఆర్థికంగా, సామాజికపరంగా, రాజకీయపరంగా అన్ని విషయాలలోను పైకి రావడానికి సహాయ సహకారాలను అందిస్తాను.

థాంక్యూ సార్.

మిస్టర్ ఛైర్మన్: దాదాపు నూరు సంవత్సరాల నుంచి ఈ మహిళా దినోత్సవాన్ని జరుపుతున్నాము. దాదాపు శతాబ్ది దాటింది. ఆ సందర్భంగా డా. బి. ఆర్. అంబేద్కర్ గారు ఏం చెప్పారంటే, I measure the progress of a Community by the degree of the progress which the women achieved. అందరూ ఆ దృక్పథంతో, పట్టుదలతో ముందుకు వెళ్ళాలి.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఈనాడు ఈ గౌరవ శాసనమండలిలో మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు మొట్టమొదటగా మహిళల తరఫున, నా తరఫున మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు మహిళలకు చాలా సంతోషకరమైన, గర్వకారణమైన రోజు. మనం ప్రతిరోజు మాతృదేవోభవ అని స్మరించుకుంటూ ఉంటాము. అంటే, మన భారతదేశంలో మహిళలకు ఎంతటి గౌరవ స్థానాన్ని ఇస్తున్నామో, ఆ మాటల ద్వారా, ఆ పలుకుల ద్వారా మనం అందరికీ తెలియజేస్తున్నాము.

మ.12.40

అధ్యక్షా, మహిళల శక్తిని గురించి మనం తెలుసుకోవడం ఈనాటిది కాదు. పురాణాల్లో, వేదాల్లో సైతం ఉంది. వేద పురాణాల ప్రకారం విద్యకు సరస్వతీదేవిని, సంపదకు లక్ష్మీదేవిని, శక్తికి పార్వతీదేవిని మనం కొలుస్తూ ఉంటాము. ఉదయం లేవగానే ప్రతి ఒక్కరూ ఆ దేవతలకు నమస్కారం చేసి దినచర్యను మొదలు పెడుతుంటాము. అదేవిధంగా పురాణాల్లో గమనిస్తే సీతాదేవి గానీ, సత్యభామ గానీ ఆ రోజుల్లో తమ పరాక్రమ శక్తులను ప్రయోగించి, రాక్షస సంహారంలో కూడా ముందంజ వేయడం జరిగింది.

ఇక చరిత్రను ఒక్కసారి గమనిస్తే, ఝాన్సీ లక్ష్మీబాయి గారు గానీ, రుద్రమదేవి గారు గానీ ఆ రోజుల్లోనే శత్రువులను ఏకధాటిగా ఓడించి, తమ రాజ్యానికి రక్షణ కల్పించారు. మొన్ననే మనం

రుద్రమదేవి సినిమా కూడా చూడటం జరిగింది. ఆ సినిమాని చూసి మనం నేర్చుకోవాల్సింది ఏమంటే – మొట్టమొదట ఇంట గెలిచి రచ్చ గెలవమని అందులో చెప్పడం జరిగింది. తన రాజ్యంలోని యువతను ఒకప్రక్క ప్రేరేపిస్తూ, మరోప్రక్క అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆమె తన రాజ్యంలో ప్రవేశపెట్టడం జరిగింది. ఆ రోజుల్లోనే చెరువులు తవ్వించి తన రాజ్యంలో నీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది.

అదేవిధంగా రాజకీయాల్లో ఒకసారి మనం గమనిస్తే, ఒక పురుషుడి విజయం వెనుక స్త్రీ ఉంటుందనే దానికి నిదర్శనంగా స్వాతంత్ర్య సమరంలో ఆ రోజున పాల్గొన్న శ్రీమతి సరోజినీ నాయుడు గారు గానీ, అలాగే, కస్తూర్బా గాంధీ గారు గానీ, ఇందిరా గాంధీ గారు గానీ తమ రాజ్యప్రతిభను, మేధాశక్తిని ఉపయోగించి మహిళలుగా వారు ముందంజ వేయడం జరిగింది. ఆ రోజుల్లోనే వారి పరిపాలనలో, మేథస్సులో రాజకీయ దక్షతను చూపించడం జరిగింది.

అలాగే, లలితకళల విషయానికి వస్తే మహిళలు ఎక్కడా వెనుకంజ వేయలేదు. శ్రీమతి లతా మంగేష్కర్ గారి పాట విన్నప్పుడు ప్రతి ఒక్కరూ కూడా ఎన్ని శ్రమలున్నా, ఎంత టెన్షన్ ఉన్నా ఆమె పాడిన పాటలు విని చిన్నపిల్లల్లా ఎంతో హాయిగా నిద్రపోవడం జరుగుతుంది. ఇక విద్యావంతుల విషయానికి వస్తే, ఈ రోజున ఐఏఎస్ ఆఫీసర్లుగా, ఐపిఎస్ ఆఫీసర్లుగా మహిళలు ముందంజలో ఉన్నారు. ఈ రోజున పురుషులకు ఏమాత్రం తీసిపోకుండా తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శిస్తూ కలెక్టర్లుగా, ఎస్పీలుగా, డీజీపీలుగా కూడా అనేక రాష్ట్రాల్లో వారుండటం జరుగుతోంది.

ఇకపోతే, పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టి చాలా మంది పురుషులు ఐ.పి. పెట్టడం గమనించాము. కానీ, మహిళలు చేపట్టిన పరిశ్రమలు ఎక్కడా కూడా ఓటమిని అంగీకరించలేదు. పెట్టుబడి పెట్టిన ప్రతి ఒక్క మహిళ విజయవంతంగా వాటిని కొనసాగించడం జరిగింది. ఈ రోజున పెప్సీ శీతల పానీయాల సంస్థను నిర్వహిస్తున్న ఇంద్రనూయి అన్న మహిళ ఈ రోజున కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రథమ స్థానంలో ఉండటం జరుగుతోంది. నేటి రాజకీయాలను గమనిస్తే, ఇప్పుడే మంత్రి గారు తమ నివేదికలో చెప్పడం జరిగింది. మారుతున్న కాలానికి అనుగుణంగా కేవలం వంటింటికే పరిమితమైన మహిళ, పురుషాధిక్యతకు లోనై నాలుగు గోడల మధ్య మగ్గుతున్న మహిళలకు సంబంధించి సగర్వంగా చెప్పుకోవలసిన సమయం ఏదనంటే కీ.శే. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయం.  ఆ రోజుల్లో ఆయన మహిళల యొక్క రాజకీయ దక్షతను దృష్టిలో ఉంచుకుని మొట్టమొదటి సారిగా మన భారతదేశంలో 33 శాతం రిజర్వేషన్లు ఏర్పాటు చేసి మహిళా సాధికారత సాధన దిశగా మహిళలను స్థానిక సంస్థల్లో ముందుకు తీసుకురావడం జరిగింది. ఈ రోజుక్కూడా అది కొనసాగుతోంది. మహిళలందరూ కూడా ఆయనకు జోహార్లు చెప్పే విధంగా కొనసాగించడం జరిగింది.

అలాగే, మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కూడా 1999లోనే మన అసెంబ్లీకి మహిళా స్పీకర్‌గా శ్రీమతి కావలి ప్రతిభా భారతి గారిని ఎంపిక చేసి, మహిళల పట్ల వారికున్న గౌరవాన్ని మరొక్కసారి చాటి చెప్పడం జరిగింది. అంతేకాదు, ఆర్థికంగా కొనసాగబడినప్పుడే, ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే సమానత్వం వస్తుందనే ఒక ఆలోచనతో లక్షలాది సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు ఏర్పాటు చేసి, పల్లె సీమ నుండి పట్నం వరకు మహిళలు ఆర్థికంగా ముందుకు రావాలనే ఉద్దేశంతో ఈ మహిళా సాధికారతను కొనసాగించడం జరుగుతోంది. నేను

నిజంగా మన ముఖ్యమంత్రి గారిని అభినందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రోజునే మన మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి గారు ప్రభుత్వం తరఫున ఎలాంటి కార్యక్రమాలు తీసుకోబడుతున్నాయి, ఏ అంశం మీద వారి పర్యవేక్షణ కొనసాగుతోంది, ఏవిధంగా విద్య, వైద్యం వంటి అనేక రంగాల్లో మహిళలను ముందుకు తీసుకురావాలి, వాళ్ల యొక్క సంరక్షణను గురించి కూడా చెప్పడం జరిగింది. అధ్యక్షా, అందుకు వారిని నేను అభినందిస్తున్నాను.

అధ్యక్షా, అన్నింటికంటే ముఖ్యంగా నిన్ననే రెండు రోజుల క్రితం పార్లమెంటు స్పీకరు గారైన శ్రీమతి సుమిత్రా మహాజన్ గారు జాతీయస్థాయిలో ఒక కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. దాని యొక్క భూమిక ఏమంటే – Women Legislators – building resurgence in India అన్న భూమికను తీసుకుని Role of elected representatives in economic development of India అన్న అంశంపై 2 రోజుల పాటు ఆ సదస్సును నిర్వహించడం జరిగింది. దేశం నలుమూలల నుండి వచ్చిన మహిళలు ఎంతో చక్కగా వాళ్ల భావాలను ఆ సదస్సులో వ్యక్తపరిచారు. వాళ్లకు ఇన్స్పిరేషన్ ఏమిటి, వాళ్ల విజన్ ఏమిటి, ఆ విజన్‌ని ముందుకు తీసుకువెళ్లాలంటే ప్రభుత్వం ఏవిధంగా సహాయం చేయాలి, ప్రతి ఒక్కరూ మహిళలను ఏ విధంగా ప్రోత్సహించాలనే విషయంలో రెండు రోజుల పాటు చాలా ఘనంగా ఆ సదస్సును కొనసాగించడం జరిగింది. ఆ సదస్సులో ఒక మహిళ చెప్పడం జరిగింది. ఆమె ఏమన్నారంటే – ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వాలు చాలా వరకు మహిళా సంక్షేమం కోసం పథకాలను కొనసాగించడం జరుగుతోంది. కానీ, పరిపాలనకు వచ్చేసరికి ఆ మహిళా సర్పంచ్ పతి, ఎంపిపి పతి, జడ్పీటీసీ పతి... ఇలా పతులు ముందుకు వచ్చి పత్నీలను వెనక్కునెడుతున్నారు కాబట్టి, ఈ అంశం మీద మీరు జాగ్రత్తపడాలి, మనం మన యొక్క ప్రతిభను ముందుకు చూపాలి, రాజకీయ దక్షతను ప్రదర్శించాలి గానీ, పతులు ముందుకు వచ్చి పత్నీలను వెనక్కు నెట్టడం సమంజసం కాదని కూడా తెలియజేయడం జరిగింది.

అధ్యక్షా, ఈ రోజున మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు మేకిన్ ఇండియా గురించి చెప్పడం జరిగింది. మేకిన్ ఇండియా ఎప్పుడు సక్సెస్ అవుతుందని అన్నామంటే 33 శాతం రిజర్వేషన్లు ఉమెన్ ఎంటర్‌ప్రెన్యుయర్స్‌కి.. అంటే మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు 33 శాతం రిజర్వేషన్స్ కల్పించినప్పుడు, వారు పారిశ్రామికంగా ముందుకు రావడం జరుగుతుందన్నాము. అంతేగాకుండా, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ చాలా వరకు గ్రామీణ ప్రాంతాల్లో మేమందరం పెట్టాలని చెప్పడం జరిగింది. ఎందుకంటే విద్యార్హతల ప్రకారం పదో తరగతి గానీ, ఇంటర్ గానీ, డిగ్రీ గానీ చదివిన పిల్లలు, మహిళలు, బాలికలు గ్రాస్ రూట్ లెవల్లోనే వారు ఉండిపోవడం జరుగుతోంది.

మ.12.50

ఈరోజున వారికి స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్‌ని ఎక్కువగా ఏర్పాటు చేసినట్లయితే, కుటీర పరిశ్రమల ద్వారా వారు ఆర్థికంగా ముందుకు సాగడమే కాకుండా, సమాజాన్ని కూడా ఆర్థికంగా బలోపేతం చేయడానికి వీలవుతుందని తెలియచేస్తున్నాను. కాబట్టి, ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు పెట్టినప్పటికీ, ఏవి ముఖ్యమో, ఏవి అవసరమో వాటిపైన ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తే మహిళలు అనేక రంగాలలో ముందుకు రావడం జరుగుతుంది. అధ్యక్షా, ఎక్కడైతే మహిళ గౌరవించబడుతుందో, అక్కడ రాజ్యం సుస్థిరంగా, సస్యశ్యామలంగా ఉంటుందని మీరు ఇంతకుముందే చెప్పారు. నిజమే. ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో, ఎక్కడైతే మహిళలకు ఎక్కువ

ప్రాతినిధ్యాన్ని ఇస్తారో ఆ ప్రభుత్వం ముందుకు వెళుతుంది. ఈ రోజున గల్లీ నుండి ఢిల్లీ వరకూ మనం గమనిస్తే సర్పంచ్ నుండి పార్లమెంట్ సభ్యులుగా, రాష్ట్రపతిగా వారియొక్క ప్రజ్ఞను చూపించడం జరుగుతున్నది. ఈనాడు బెస్ట్ సర్పంచులు ఎవరని చూస్తే, మహిళా సర్పంచ్‌లే ముందుకు వస్తున్నారు. బెస్ట్ పంచాయతీ ఏదని అడిగితే, ఎక్కడైతే మహిళ సర్పంచ్‌గా ఉన్నదో, ఆ పంచాయతీలు మొదటి స్థానంలో కొనసాగుతున్నాయి.

ఈ సభలో ఇంతమంది గౌరవ సభ్యులు ఉన్నారు. ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నది. వాటి గురించి మాట్లాడుకుంటున్నాము. ఇప్పుడే మనందరం ప్రమాణం కూడా చేశాము. కానీ, మహిళల రక్షణ ఎక్కడ ఉందో ఒక్కసారి అందరం ఆలోచించాలి. 4 సంవత్సరాల పిల్ల నుండి 60 ఏళ్ల మహిళ వరకూ జనారణ్యంలో వారికి రక్షణ లేకుండా పోతున్నదంటే సిగ్గుతో తలదించుకోవాలి. మనం ప్రమాణం చేయడం కాదు, దినచర్యలో దానిని కొనసాగించవలసిన అవసరం ఉంది. మీరంతా ప్రజాప్రతినిధులు కాబట్టి, మీ ప్రజల మానసిక వైకల్యాన్ని పారద్రోలవలసిన బాధ్యత ఉన్నదని మనవిచేస్తున్నాను. ఒక్కోరోజు పేపర్లలో, టి.వి.లలో చూస్తే మనం ఎక్కడకు పోతున్నామో అర్థం కావడం లేదు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాల పైబడినప్పటికీ మహిళకు రక్షణ లేదంటే ఎంత బాధగా ఉంటుందో ఊహించుకోవచ్చు. నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఈ మానవ క్రూర మృగాలు ఒకరిద్దరినైనా కఠినంగా శిక్షిస్తే తప్ప వాళ్ల నైజాన్ని మార్చుకోలేరేమోనని నేను అనుకుంటున్నాను. మహిళలకు రక్షణ కల్పించండి.

ప్రభుత్వాలు మహిళల తరఫున అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాయని గంటల తరబడి మనం చెబుతున్నాము గానీ, మారుమూల గ్రామాలలో జరిగే హింసాత్మకమైన, పైశాచికమైన చర్యలకు మనం ఫుల్‌స్టాప్ పెట్టకపోతే అవన్నీ ఎందుకూ కొరగావని నేను మనవిచేస్తున్నాను. మహిళలకు ఇచ్చే గౌరవం చాలావరకూ పెదవులలోనే ఉన్నది కానీ, మనసులో లేదని మాత్రం నేను తెలియచేస్తున్నాను. ఈనాడు ఈ సభలో చేసిన ప్రమాణాన్ని విజయవంతంగా ముందుకు కొనసాగించాలని, మహిళలను ముందుకు తీసుకురావాలని, మహిళలు సంతోషంగా ఉంటే ఆ ప్రభుత్వాలు కూడా సంతోషంగా ఉంటాయని తెలియచేస్తూ, ఈ సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. జైహింద్, జైజన్మభూమి.

మిస్టర్ ఛైర్మన్ : సమాజం పునర్నిర్మాణం కావాలి. స్మార్ట్ సిటీకన్నా సమాజం విలువలను పెంచుకోవాలి. దానికి తల్లిదండ్రులు పునాదిరాళ్లు కావాలి. కుటుంబాన్ని చక్కగా నిర్మించుకుంటే అదే మంచి సమాజమవుతుంది. కాబట్టి, విలువల గల సమాజం కావాలి.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, ఈ రోజు కర్నూలులో మన రాష్ట్రం తరఫున మహిళా దినోత్సవ వేడుకలను జరుపుతున్నాము. తమరు పర్మిషన్ ఇస్తే అక్కడకు హాజరవ్వాలి. ఇంత చక్కగా సహకరించిన సభ్యులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : తప్పకుండా వెళ్లిరండి. మా తరఫున కూడా శుభాకాంక్షలు కూడా తెలియజేయండి.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, తమ ద్వారా మహిళా లోకానికి సభ తరఫున మహిళాదినోత్సవ శుభాకాంక్షలను తెలియచేస్తున్నాను.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి (శాసనసభ నియోజక వర్గం) : అధ్యక్షుల వారికి, సభకు నమస్కారాలు తెలియచేసుకుంటూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసుకుంటున్నాను. ఎక్కడ మహిళలు పూజింపబడుతుంటారో, అక్కడ దేవతలు సంచరిస్తూ ఉంటారని పెద్దలు చెప్పగా విన్నాము. నా కంటే ముందుగా మాట్లాడిన అమ్మ చాలా విషయాలు చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకునే క్రమంలో 100 సంవత్సరాలు దాటింది. అయితే, దీనిని సంక్రాంతి, క్రిస్మస్ పండుగల వలే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కూడా గ్రాండ్‌గా జరుపుకున్నట్లయితే బాగుంటుందని అధ్యక్షుల వారికి విన్నవించుకుంటున్నాను. జిల్లాలలో ఎవరికి నచ్చితే వాళ్లు జరుపుకుంటున్నారు. నచ్చకపోతే కలెక్టర్లు స్పందించడం లేదు. దానిని కూడా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఉన్నప్పటికీ, పూర్వపు తరంలో స్వాతంత్ర్య పోరాటం నుండి, ఇప్పటి వరకూ మహిళ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. మహిళ అన్ని రంగాలలో ముందుకు వెళుతున్నప్పటికీ, పురుషులతో సమానమైనా, పురుషుల కంటే కొంచెం తక్కువ అనే భావనతోనే వెళ్లడం జరుగుతున్నది. అయితే, కీర్తి శేషులు శ్రీ నందమూరి తారక రామారావు గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత మహిళలు వంటింట్లో మగ్గిపోకుండా వారికి ఆస్తి హక్కు కల్పించిన తరువాత మహిళలకు సమాజంలో సమాన గౌరవం వచ్చింది. ఆస్తిలో పురుషులతో సమానంగా సగం వాటా వచ్చిన తరువాత వారికి కూడా గౌరవప్రదమైన స్థానం ఇస్తూ, అప్పటి నుండి ఆడపిల్ల పుట్టినా ఫరవాలేదు అనుకునే స్థితికి సమాజం చేరుకుంది. అంతకుపూర్వం కడుపులో పెరుగుతున్నది ఆడపిల్ల అంటే వెంటనే తీసివెయ్యడం జరిగేది. బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు వంటి అరాచకాలకు ఆడపిల్లలు బలయ్యేవారు. ప్రభుత్వాల పరంగా మహిళలకు అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేశాయి. ఎన్‌టిఆర్ గారు మహిళలకు ఆస్తి హక్కుతోబాటు, రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించారు. స్థానికసంస్థలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించారు. చట్టసభలలో కూడా 33 శాతం కల్పిస్తామని మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారు చెప్పడం చాలా గర్వించదగ్గ విషయం. అయితే, మనకు ఏర్పాటు చేసినటువంటి రిజర్వేషన్స్, ఇళ్లు, భూమి పట్టాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాలు, పారిశుధ్యం, ధాన్యం కొనుగోలు కేంద్రాలు నడపడం, ఇసుక వ్యవహారాలు, అంగన్‌వాడీ సెంటర్లు వంటివన్నీ మహిళలకు అప్పజెప్పి, మహిళా సంఘాలను ప్రోత్సహించి మహిళలు అభివృద్ధి చెందాలని భావించడం చాలా సంతోషకరమైన విషయం.

మ.01.00

కానీ, మహిళాభివృద్ధి ఎంతవరకూ జరుగుతోందనేది దయచేసి ఇక్కడున్న విజ్ఞులైనటువంటి పురుషులంతా కూడా ఆలోచించాలి. ఎందుకంటే, ఈ మధ్యనే జరిగిన కొన్ని సంఘటనల గురించి మీరంతా వార్తాపత్రికలలో చూసి ఉంటారు. 2 సంవత్సరాల వయస్సున్న పాప దగ్గరనుంచి 60, 70 లేదా 80 అని వయస్సుతో సంబంధం లేకుండా ఎంత వయస్సు కలిగివున్నా ఒక అమ్మాయి బయటకు వెళ్లాలన్నా, ఒంటరిగా వదలి రావాలన్నా, పాఠశాల నుంచి రావాలన్నా, ఉద్యోగాలకు వెళ్లాలన్నా, ఇప్పటికీ కూడా సభ్య సమాజంలో తిరగలేని పరిస్థితుల్లో ఉన్నామంటే, మనం ఎక్కడకు వెళుతున్నాము? మనం మనుష్యులమేనా? ఇలాంటి సంఘటనల గురించి చెప్పుకోవడానికి కూడా చాలా బాధాకరంగా ఉంటుంది. ఇటువంటి సంఘటనలు కనీసం రోజుకొకటి మనం ఖచ్చితంగా వార్తాపత్రికలలో చూడడం జరుగుతోంది. ఇంత సమానత్వం, ఇంత గౌరవాన్ని పొందుతున్నటువంటి మాలాంటి మహిళలు బయటకు వచ్చి నేడు ఒక చట్టసభలో

మాట్లాడుతున్నామంటే, దానివెనుక ఎంతోమంది పురుషులు ఉన్నారు. వారందరికీ నిజంగా నేను శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాను. కానీ, ఇంకా కొంతమంది పురుషులు రాక్షసుల మాదిరిగా ఆలోచించి సభ్య సమాజంలో మహిళలు బయట నిర్భయంగా తిరగకుండా చేస్తున్నారు. చట్టాలు చేస్తున్నదే మనం కాబట్టి సభలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆలోచించి నేరస్థులకు శిక్షలు కఠినంగా ఉండే విధంగా చట్టాలను రూపొందించి, మహిళలపై జరిగే అత్యాచారాలను పూర్తిగా అరికట్టే విధంగా కృషిచేయాలని నేను తమరిద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను.

అధ్యక్షా, మహిళలపై అత్యాచారం చేయడమనే నేరం క్షణికావేశంతో చేసింది మాత్రం కాదు. ఎవరైనా కొట్లాడుకుని ఒకరిని చెంపమీద కొట్టడం లేదా కర్రతో కొట్టడం అనేది క్షణికావేశం. మహిళలను వెంటాడి, వేధించి, పైశాచికంగా అనుభవించి, వారిని చంపడానికి కూడా వెనుకాడకపోవడం అనేది క్షణికావేశం కాదు. అటువంటి నేరాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి. ఆ కేసులను కూడా సంవత్సరాల తరబడి వాయిదా వేసుకుంటూ శిక్షలు వేయడం జరుగుతోంది. ఆ నేరస్థుడు ఏ తప్పు చేశాడో అని గుర్తుకు తెచ్చుకునే పరిస్థితికి రాకుండా, కనీసం నెల లేదా రెండు నెలలలోపు ఉరిశిక్ష లాంటి కఠిన శిక్ష విధిస్తే, ఖచ్చితంగా మహిళలపై అత్యాచారాలను అరికట్టవచ్చని నేను తమరిద్వారా విన్నవించుకుంటున్నాను.

ఒక తాత రెండు లేదా మూడు సంవత్సరాల వయస్సున్న బాలికను పాడుచేసి చంపడం జరిగిందనే వార్తలను మనం చూస్తున్నాము. ఆ వ్యక్తికి పది లేక పదిహేను సంవత్సరాల తర్వాత శిక్ష పడింది. దానివల్ల ఉపయోగం ఏముంటుంది? దయచేసి చట్టాలను మార్చవలసిన అవసరం ఎంతో ఉంది. మొన్ననే మా ప్రాంతంలో మరొక సంఘటన జరిగింది. భర్తను మద్రాసుకు పనికోసం పంపించడానికి ముగ్గురు పిల్లలున్న ఒక గిరిజన మహిళ అతనిని బస్సు ఎక్కించడానికి వచ్చింది. తన ఇద్దరు పిల్లలు పెద్దవాళ్లు కాబట్టి వారిని ఇంట్లో ఉంచి ఒక 18 నెలల చంటిబిడ్డతో బస్టాండుకు వచ్చి భర్తను బస్సు ఎక్కించి ఆ గిరిజన మహిళ ఇంటికి వెళ్తుంటే, మార్గమధ్యలో నలుగురు కీచకులు ఆ చంటిబిడ్డను పొదల్లో పడేసి, ఆ గిరిజన మహిళను వెంటాడి, వేటాడి పాడుచేయడం జరిగింది. తెల్లవారిన తర్వాత ఎవరో చూసి గాయపడిన ఆ మహిళను ఆసుపత్రిలో జాయిన్ చేయడం జరిగింది. ఆమె వయస్సు 32 లేదా 33 సంవత్సరాలు ఉండవచ్చు. నేడు ఇటువంటి సంఘటనలు సమాజంలో చాలా జరుగుతున్నాయి.

8 సంవత్సరాల క్రితం 13 సంవత్సరాల ఒక బాలికను కొంతమంది పాడుచేస్తే, వారిని మొన్ననే నిరపరాధులుగా ప్రకటించి విడుదల చేశారు. వారిలో ఒక్కరికే శిక్షను విధించారు. ఆ శిక్షను అనుభవించవలసిన వ్యక్తి కూడా చనిపోయాడు. దయచేసి మనమంతా కలిసి ఆలోచించి ఆ చట్టాలను మార్చవలసిన అవసరం ఎంతో ఉంది. ఆ చట్టాలను సవరించి సరిగా అమలు చేయకపోతే మహిళలకు ఈ సమాజంలో రక్షణ ఉండదు. అత్యాచారం కేసుల్లో మన భారతదేశంలో ఢిల్లీ ప్రథమ స్థానంలో, మన తెలుగు రాష్ట్రాలు రెండో స్థానంలో ఉన్నాయి. రెండో స్థానంలో మనం ఉన్నామంటే, మనం ఏ స్థితిలో ఉన్నామో దయచేసి అందరూ ఆలోచించండి. ఇటువంటి కేసుల్లో శిక్షలు త్వరితగతిన అమలుచేయాలి. శిక్షలు విధించడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంటే, ఆ సంఘటనలను అందరూ మర్చిపోయి ఆ కేసులు పునరావృతం అవుతూనే ఉన్నాయి. కాబట్టి ఈ విషయంలో ప్రతిఒక్కరూ ఆలోచించి ప్రభుత్వం తగిన తక్షణ చర్యలు తీసుకోవడం కోసం సహకరించాలని నేను తమరిద్వారా సభ్యులందరినీ కోరుతున్నాను.

మహిళలకు ఏదైనా అన్యాయం జరిగితే, కేసు నమోదు చేయడానికి జిల్లాకు ఎక్కడో ఒకచోట ఒక మహిళా పోలీసుస్టేషన్ ఉంటుంది. అలాకాకుండా, ప్రతి నియోజకవర్గానికి ఒక మహిళా పోలీసుస్టేషన్‌ను ఏర్పాటుచేసినట్లయితే మహిళలకు ఎంతో ఉపయోగకరంగా, ధైర్యంగా ఉంటుందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఇంతకుముందు అమ్మ చెప్పినట్లు, మహిళలకు 50 శాతం ప్రాధాన్యతను ఇవ్వడంలో కూడా ఖచ్చితంగా పురుషాధిక్యత ఎక్కువగా ఉంది. మీరు వాళ్లకు నేర్పించండి. కానీ, వారిని వెనుకకు పెట్టి మీరే అన్నీ చేసుకుపోతుంటే, ఆ మహిళలు ఎప్పుడు నేర్చుకుంటారు? భర్తలు, తండ్రులు, లేదా అన్నదమ్ములు ముందుంటూ మహిళలు నేర్చుకోవడానికి అవకాశం ఇవ్వడం లేదు. ఈ అంశంపై కూడా ప్రతి ఒక్కరూ ఆలోచించాలని నేను తమరిద్వారా కోరుతున్నాను.

గతంలో కొన్నాళ్ల నుంచి లేకపోయినా ప్రస్తుతం మహిళా కమీషన్‌ను కూడా ప్రభుత్వం నియమించడం జరిగింది. మహిళా కమీషన్ కూడా అత్యంత శక్తివంతంగా పనిచేయాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళలంతా ఒక వరంగా భావించి బాగా జరుపుకునే విధంగా, ముఖ్యంగా మహిళలపై అత్యాచారాలను పూర్తిగా అరికట్టే విధంగా ఒక కఠినమైన చట్టాన్ని రూపొందించి ఆ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేసే విధంగా ఇక్కడున్న పెద్దలంతా ఆలోచించాలని నేను ప్రాధేయపడుతున్నాను. నిర్భయ చట్టాన్ని తీసుకువచ్చి నేరస్థులను 14 రోజులు రిమాండ్‌లో ఉంచుతున్నారు. ఆ తరువాత, సంవత్సరాల తరబడి ఆ కేసులను సాగదీయడం జరుగుతోంది. ఆ విధంగా కాకుండా, మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన నేరగాళ్లకు త్వరితగతిన కఠిన శిక్షలను విధించవలసిందిగా నేను తమరిద్వారా కోరుకుంటున్నాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు తమరికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి అంగూరి లక్ష్మీ శివ కుమారి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలపై ఈ సభలో మాట్లాడడానికి నాకీ అవకాశం ఇచ్చినందుకు తమరికి నా ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి గారు మహిళల కోసం చేపట్టబోయే కార్యక్రమాల గురించి ఒక స్టేట్‌మెంట్‌ను తయారుచేసి, వాటిని చదివి వినిపించి, వాటిని తప్పకుండా అమలుచేయడం కోసం కృషిచేస్తామని చెప్పి మాకు మరింత భరోసాను ఇచ్చినందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి కూడా నా ప్రత్యేక నమస్కారాలను తెలియజేస్తున్నాను.

ఎన్ని సమస్యలు ఎదురైనా కసితో, కృషితో, పట్టుదలతో అనేక రంగాల్లో నేడు మహిళలు ముందుకు వెళ్లడం జరుగుతోంది. ఇంతకుముందు మాజీ మంత్రివర్యులు, గౌరవ శాసనపరిషత్ సభ్యురాలు శ్రీమతి శమంతకమణి గారు, మరొక శాసనపరిషత్ సభ్యురాలు శ్రీమతి సంధ్యారాణి గారు కూడా సభలో మహిళాభివృద్ధి మరియు సంక్షేమం కోసం ప్రసంగించడం జరిగింది. గతంలో మేము డ్వాక్రా సంఘాల్లో పనిచేసినపుడు చిన్న చిన్న గీతాలు తయారుచేసుకుని, పాడి వినిపించి గ్రామాల్లో ఉన్న మహిళలను ఆ పాటల ద్వారా మరింత చైతన్యవంతులుగా తీర్చిదిద్దడం జరిగింది. ఆడపిల్లలంటే ఇంకా లోకానికి అలుసుగానే ఉంది. చాలామంది ఆడపిల్లలు నేటికీ చాలా రకాలుగా

హింసలకు గురవుతున్నారు. సాంప్రదాయక భారతదేశంలో అనేక ప్రలోభాలకు లోబడి జీవితాలు నాశనమై రకరకాల సమస్యలతో సతమతమవుతూ, గమ్యం తెలియక అగమ్యగోచరంగా అనేకమంది మహిళలు కృశించి, నశించిపోవడం ప్రతిరోజు మనం చూడడం జరుగుతోంది.

మ. 1.10

ఇలాంటి మేధావులు, అలాగే చట్టసభల్లో ఉన్నటువంటి జ్ఞానవంతులు ఎన్ని చట్టాలు పెట్టినా ఎంతమంది మేధావులు ఎన్ని చట్టాలు చేసినా కానీ ఈ మహిళా లోకానికి మార్పు అనేది కొంచెం కొంచెం అక్కడక్కడా వచ్చినప్పటికీ అది అమలుచేసే విధానంలో, ఆచరణలో పెట్టే విధానంలో చాలా వెనుకంజలో ఉన్నామేమోనని మరొక్కసారి మహిళా దినోత్సవం సందర్భంగా మేము ఈ సభలో మాట్లాడడానికి అవకాశం వచ్చింది. ఒక మహిళ ఊడ్చాలి, చల్లాలి, ఉతకాలి, వండాలి, వడ్డించి తినేదాకా ఉండాలి. ఎవరు వడ్డించి తినేదాకా ఉండాలి? కుటుంబంలో భర్త, పిల్లలు, అత్తా, మామ అందరూ కూడా తినేవరకూ ఉండాలి. అది తిన్న తరువాత కూడా పాపం ఆమెకి ఏమీ మిగలదు. మేము చూశాము ప్రత్యక్షంగా. మేము పడ్డామండి. ఏమీ మిగలదు. రోజూ 24 గంటలూ ఈ మహిళకు పని ఉంటుంది. ఎనిమిది గంటలు పనిచేసి వచ్చిన భర్త మాత్రం చెలామణీ చేస్తాడు. వచ్చిన వెంటనే వేడి వేడి అన్నం పెట్టాలి. చల్లారిపోతే మళ్ళీ వేడిచెయ్యాలి. కూర చప్పగా ఉన్నా ఉప్పు తక్కువైందని గొడవపెట్టే భర్తలున్నారు. పాటలైతే ఇంకా చాలా బాగుంటుంది.

(గౌరవ సభ్యురాలు శ్రీమతి లక్ష్మీ శివకుమారి అంగూరిని పాట పాడమని గౌరవ సభ్యులు కోరసాగారు).

అధ్యక్షా, మీరు అనుమతిస్తే ఒక్క చరణం పాడతాను.

**"ఊడ్చాలి, చల్లాలి ఉతకాలి వండాలి తినేదాక వడ్డించి ఉండాలి.**
**రోజూ ఇరవైనాలూగూ గంటాలూ నీకు పనుంటుందమ్మా**
**ఎనిమిదీ గంటలూ చేసొచ్చి నీ మొగుడు ఎగిరెగిరి పడతాడమ్మా**
**ఎనిమిదీ గంటలూ చేసొచ్చి నీ మొగుడు ఎగిరెగిరి పడతాడమ్మా**
**హొయిలాల హొయిలాలో హొయిలాల హొయిలాలో**
**హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాలో**
**ఆడపిల్లలంటేనే లోకాన అలుసయిపోయేనమ్మా**
**ఆడోళ్ళు లేనిదే లోకమేడుందని నిలదీసి అడుగు అమ్మా**
**ఆడోళ్ళు లేనిదే లోకమేడుందని నిలదీసి అడుగు చెల్లీ**

(సభలో గౌరవ సభ్యుల హర్షధ్వానాలు)

ఇది చక్కని పాట అధ్యక్షా. ఇలాంటి పరిస్థితుల్లో ఒక చక్కని చట్టముంది. అదే నిర్భయ చట్టం. ఇందాక సోదరి చెప్పారు. ఈ నిర్భయ చట్టానికి వచ్చేసరికి అది అమలయ్యే విధానంలో పురుష అహంకారానికి బలయ్యేటటువంటి మహిళ కేసు పెడితే ...

(గౌరవ మంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు అప్పుడే సభలోకి వచ్చినందున, సభ్యురాలు శ్రీమతి అంగూరి లక్ష్మీ శివకుమారి గార్ని మళ్ళీ ఆ పాట పాడమని కొందరు సభ్యులు కోరసాగారు)

శ్రీమతి లక్ష్మీ శివకుమారి అంగూరి:

**"ఆడపిల్లలంటేనే లోకాన అలుసయిపోయేనమ్మా**
**ఆడోళ్ళు లేనిదే లోకమేడుందని నిలదీసి అడుగు అక్కా**
**ఆడోళ్ళు లేనిదే లోకమేడుందని నిలదీసి అడుగు చెల్లీ**
**హొయిలాల హొయిలాలో హొయిలాల హొయిలాలో**
**హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాలో**
**హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాలో**
**ఆడపిల్ల పుడితే మూతినే ముడిచారు మగపిల్లాడు పుడితే నోములే నోచారు**
**మగపిల్లాడు పుడితే నోములే నోచారు**
**ఆడపిల్లతోటి అంట్లు తోమిస్తారు మగపిల్లోడ్ని బడికి పంపిస్తారు**
**మగపిల్లోడ్ని బడికి పంపిస్తారు**
**ఆడా మగా తేడా లేదు అన్నీ సమానమే**
**ఆడా మగా తేడా లేదు అంతా సమానమే**
**హొయిలాల హొయిలాలో హొయిలాల హొయిలాలో**
**హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాలో**
**హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాల హొయిలాలో"**

(సభలో గౌరవ సభ్యుల హర్షధ్వానాలు)

థ్యాంక్యూ సార్. మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు మహిళా కమీషన్ అధ్యక్షురాలిగా ఒక మంచి మహిళను ఎన్నుకోవడం జరిగింది. శ్రీమతి నన్నపనేని రాజకుమారిగారు కూడా చాలా చక్కగా పనిచేయడంలో వెనుకా, ముందు ఉండరు. వారి తరఫున కూడా ముఖ్యమంత్రివర్యులకు అభినందనలు తెలియజేసుకుంటున్నాము. అయితే గ్రామస్థాయిలో మహిళా కమీషన్ గురించి ఎవ్వరికీ తెలియదు. అసలు ఏ మహిళకూ అక్కడ మహిళా కమీషన్ అనేది ఒకటి ఉందని, అక్కడికి వెళ్ళి మన కష్టం చెప్పుకోవచ్చనే ఆలోచన అయితే ఎవరికీ లేదు. ఈ మహిళా కమీషన్ అనేది గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో కమిటీలు వేసి ఎవరైతే కష్టాల్లో ఉన్నటువంటి మహిళలు, రకరకాల హింసకు గురవుతున్న మహిళలు ఉంటారో వారి ద్వారా ఈ కమిటీ వచ్చి మాట్లాడడం, కేసులు పెట్టడమనేది జరిగితే చాలా బాగుంటుందని మహిళల ద్వారా మీకు విజ్ఞప్తి చేస్తున్నాము. మహిళలు చాలా ఇబ్బందుల్లో ఉంటున్నారు కాబట్టి జిల్లా స్థాయిలో ఒక మహిళా డి.ఎస్.పిని పెడతామని ఇందాక మంత్రిగారు చెప్పడం జరిగింది. అయితే గ్రామస్థాయిలో కేసు పెట్టేది ఎస్.ఐగారే. ఈ మధ్య జరిగిన ఒక సంఘటన చెప్తున్నాను. ఒక అబ్బాయి ఒక అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకుంటానని చెప్పి అన్నీ మాట్లాడుకున్న తరువాత ఆ అబ్బాయి ఏమన్నాడంటే ... నేను నిన్ను పెళ్లి చేసుకుంటే మా నాన్న, అమ్మ చనిపోతారంట, కాబట్టి చేసుకోనని చెప్పి ఆ అమ్మాయిని వద్దన్నాడు. ఆ అమ్మాయి పెద్దలందరి దగ్గరకూ వచ్చినా ఎవరూ సరిచేయలేకపోయాం.

మరి ఆ అమ్మాయి పోలీసు స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేద్దామనుకుంటే అక్కడ ఎస్.ఐ రకరకాల హీనమైనటువంటి సంభాషణతో, బూతులతో ఆ అమ్మాయిని చాలా బాధపెట్టినటువంటి పరిస్థితి ఆ పోలీసు స్టేషన్‌లో ఉంది. ఆ అమ్మాయి ఏం చెయ్యాలో అర్థమవ్వక ఆత్మహత్య చేసుకుంటానని ఆ స్టేషన్ ముందే కూర్చోవడం జరిగింది. అందుకే కనీసం ఒక నాలుగైదు మండలాలను క్లస్టర్‌గా చేసి సబ్ డివిజన్ ఒకటి పెట్టికానీ, లేదా నియోజకవర్గ స్థాయిలోనైనా ఒక మహిళా ఎస్.ఐని పెడితే బాగుంటుందని తమకి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ కార్యక్రమాలైతే ఆచరణలోకి తీసుకొచ్చామో అది అమలు జరిగేలాగ అందరూ కృషి చెయ్యాలని కోరుకుంటూ, ఈ అవకాశమిచ్చినటువంటి మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై చర్చ చేయాల్సి ఉంది. రేపు సాయంత్రం ముఖ్యమంత్రిగారు రిప్లై ఇస్తారు. కానీ, మనం ఇంకా చర్చను ప్రారంభించలేదు. లంచ్ తరువాత ఒక రెండు గంటలు డిబేట్ పెట్టి మిగిలింది రేపటికి కంటిన్యూ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

మిస్టర్ ఛైర్మన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాము. అయితే వారి సమస్యలు చాలా తీవ్రతరమైనటువంటివి. ఒక చట్టసభలే కాదు. న్యాయస్థానాలే కాదు. సమాజములో ఉన్నటువంటి పెద్దలందరూ ముఖ్యంగా తల్లే మొట్టమొదటి గురువు. తరువాత పాఠశాల. “The character of a leader is shaped at classrooms” ఇలాంటివన్నీ ఉన్నాయి. అన్నింటికన్నా మించి నేటి సమాజంలో సామాజిక మాధ్యమాలకు ప్రత్యేకమైనటువంటి పాత్ర ఉంది. సామాజిక మాధ్యమం చాలా మంచి పాత్ర వహిస్తోంది. చాలావరకూ ఇలాంటి సమస్యలను దృష్టికి తీసుకువస్తున్నారు. సక్రమంగా చేస్తున్నారు. ఈ రోజు ప్రెస్ గ్యాలరీలో చూస్తే మహిళా విలేఖరులు ముగ్గురు మాత్రమే ఉన్నారు. మొదటి కన్నా ఇప్పుడు మేలు. సామాజిక మాధ్యమాల గురించి ఎందుకు చెప్తున్నానంటే మనకన్నా వాళ్ళ సామర్థ్యం ఎక్కువ. మనం కలిసి పనిచెయ్యాలి. We must have a contact with social media. Enlightened and energetic society మనది. నిర్భయ చట్టం చేసిన తరువాత కూడా నేరాలు జరుగుతూనే ఉన్నాయి. కాబట్టి we have to build the new society. Character should be built by the parents, by class teachers. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని చెయ్యాలి.

మ.01.20

నగర నిర్మాణం కన్నా సమాజ నిర్మాణం ముఖ్యమనేది అందరూ దృష్టిలో పెట్టుకోవాలి. శని, ఆది వారాల్లో వుమెన్ రోల్ అనే అంశం మీద లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ గారు ఏర్పాటు చేసిన సెమినార్‌కి సభ్యులు వెళ్లొచ్చారు. మాకు కూడా ఆహ్వానం వచ్చిందికానీ, శనివారం నాడు సమావేశం ప్రారంభమై, గవర్నరు గారి ప్రసంగం ఉన్నందువల్ల మేము వెళ్లలేకపోయాము. అందరం కలిసి ఈ విషయంలో ఒక ప్రోగ్రామ్ తయారు చేసుకోవాలి. ఇది అంతంకాదు, ఆరంభం అనుకుని మనం పార్టీలకతీతంగా మనందరం తీవ్రంగా కృషి చేయాలి.

శ్రీ బి. చంగల్ రాయుడు ః అధ్యక్షా, ఈ మహిళా దినోత్సవం రోజు నాలుగు మాటలు చెప్పడానికి, నా అభిప్రాయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చి, నా సలహాలను ప్రభుత్వానికి ఇచ్చే అవకాశం

కల్పించిన మీకు నా ధన్యవాదములు. నేను ఈ విషయంలో లోతుగా వెళ్లను. మా త్రిమూర్తులు, ఆడపడచులు ముగ్గురూ కూడా చాలా మంచి మాటలు చెప్పారు.

రెండోది ఈరోజు ఒక ప్రత్యేకత ఉంది. ఈ సభలో ఈరోజు మొట్టమొదటగా ఒక మహిళా మంత్రి సోదరి శ్రీమతి పరిటాల సునీత గారు రిప్లై ఇచ్చారు. బహుశా అసెంబ్లీలో ఇది జరుగలేదేమో. ఈ సందర్భంగా నేను కొన్ని సూచనలు చేస్తాను. నాతల్లి నాకు నేర్పిన విద్యను, నా చెల్లి నాకు చెప్పిన సూచనను ఏవిధంగా పాటించాలనే మార్గాన్ని వ్యక్తిగతంగా పార్టీపరంగా రెండు మాటలు చెప్పి, ప్రభుత్వం చేయవలసినటువంటి.....

మిస్టర్ ఛైర్మన్ : మీ శ్రీమతిగారు ప్రొఫెసర్ వారి గురించి చెప్పరే.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అవును సార్. నా శ్రీమతి ప్రొఫెసర్. మొదట నాకు జన్మనిచ్చిన తల్లి, చెల్లి, భార్య. నేను మిమ్మల్ని కాదనను సార్. మీరు కరెక్టే. మొట్టమొదటిగా స్పీకర్ పదవిని స్పేర్ చేసి, ఈ ఉభయ సభలలో ఒక మహిళకు ఇస్తామని చెప్పినట్లు, ఇప్పుడే సోదరి శ్రీమతి శమంతకమణి గారు చెప్పారు. ఇప్పుడే ఇచ్చినా పరవాలేదు. రెండు పదవులు వారికి ఇవ్వాలని కోరుకుంటున్నాను.

MR.CHAIRMAN: Charity should begin at home. నేను సపోర్ట్ చేస్తున్నాను.

SRI B. CHANGAL RAYUDU: You are correct Sir. ఎప్పుడూ కూడా మహిళలంటే మీరు బాగా సపోర్ట్ చేస్తారు. దానిలో ఏమాత్రం అనుమానం లేదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, నేను మిల్టన్ గారి స్టూడెంట్‌ని. "ఆడమ్ అండ్ ఈవ్. ఆడమ్‌ని దేవుడు పుట్టించిన తరువాత, అక్కడ దేవతల దగ్గర మీలాగే నాకు కూడా ఒక తోడు కావాలని చెబితే, ఈవ్ ని ప్రసాదించడం జరుగుతుంది. అయితే నువ్వు ఈవ్‌ని తీసుకో కానీ, ఆపిల్ పండుని మాత్రం తినకు అని ఆడమ్‌కి ఒక కండీషన్ పెడతారు. అప్పట్లో మిల్టన్ కాశ్మీర్ వరకు మాత్రమే వచ్చాడు. ఆయన ఇటు మా కోడూరుకో, హైదరాబాద్‌కో వచ్చి, బంగినపల్లి మామిడిపండు తింటే, ఆపిల్ బదులు మామిడి పండును పెట్టేవాడు. చాలా క్లిష్టమైన పరిస్థితులలో ఈవ్ రావడం, జన బాహుళ్యానికి ఉపయోగపడడం సృష్టికి మూలం కావడం జరిగింది."

ఈ సందర్భంలో కొన్ని మాటలు నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సెలవు తీసుకుంటాను. సార్, ప్రభుత్వంలో అటు కేంద్రంలో కానీ, ఇటు రాష్ట్రంలో కానీ మహిళకు గర్భం వచ్చిన దగ్గరనుంచి తగ్గిన శ్రద్ధ తీసుకుంటూనే ఉన్నారు. మూడో నెల నుంచి కాన్పులు అయ్యే దాకా, ఆ తరువాత బిడ్డకు ఆరో నెల వచ్చే వరకు అంగన్ వాడీ ఆయాలు కానీ, టీచర్లు కానీ వాళ్లకు పోషకాహారాన్ని ఇస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పోషకాహారం పూర్తిగా లేకుండా పోయింది. ప్రభుత్వం తగిన చర్య తీసుకుని గత ప్రభుత్వం మాదిరిగానే పోషకాహారాన్ని ఇవ్వాలి. దీనికి గాను తెలంగాణా ప్రభుత్వానికి మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 100 కోట్లు బకాయిలు చెల్లించాలి, అది చెల్లించినప్పుడే మేము ఇస్తామని ప్రభుత్వం వారు చెబుతున్నారు. గర్భిణీ స్త్రీలకు, పసిపిల్లలకు డెలివరీ అయిన తరువాత పోషకాహారం ఇచ్చే విధంగా చర్య తీసుకోవాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, నేను ఒక పాఠశాల దత్తత తీసుకున్నాను. 1300 మంది పిల్లలు ఉంటే, 600 మంది బాలికలు ఉన్నారు. వాళ్లకు అక్కడ 6-7 సంవత్సరాల నుండి స్కూలుకి వచ్చిన తరువాత శానిటరీ నాప్‌కిన్స్ ఇచ్చే విధంగా చర్య తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను. బాలికలు తరగతులు జరుగుతుంటే మధ్యలోనే లేచి ఇళ్లకు వెళ్లిపోవలసి వస్తుంది. శానిటరీ నాప్‌కిన్స్ వారికి మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. మెటర్నిటీ హాస్పిటల్స్‌లో ఒక బెడ్‌కి ఇద్దరు పేషెంట్లు ఉంటున్నారు. ప్రభుత్వం వారు 200 మంది డాక్టర్లను నియమిస్తున్నామని ఇప్పుడే చెప్పారు.

మిస్టర్ ఛైర్మ న్ : చంగల్ రాయుడు గారూ... హెల్త్ అండ్ మెడికల్ సబ్జెక్టు ఉంది కదా అప్పుడు మాట్లాడండి.

శ్రీ బి. చంగల్ రాయుడు : ఉంది సార్. కానీ, ఇది మహిళలకు సంబంధించింది. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి లో మహిళా డ్రైవర్లు లేరు. మహిళా డ్రైవర్ పోస్టులు ఖాళీగా ఉండిపోయాయి. మహిళలకు స్పెషల్ ట్రైనింగ్ ఇచ్చి, ఆ పోస్టులు భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను..

మిస్టర్ ఛైర్మ న్: మీరు చెప్పేవన్నీ కరెక్టే. Our concern is to express our solidarity to the issue.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, తొలి నెలలో గర్భం దాల్చిన మహిళ కడుపులో బిడ్డ పడిందని ఆనందంగా ఉంటుంది. రెండో నెలలో ఆవిడ ఆనందానికి అవధులు లేకుండా పోతాయి. మూడో నెల నుంచి ఒక్కొక్క నెలలో ఒక్కొక్క మార్పు వస్తుంది. ఎనిమిదో నెలలో భయం వస్తుంది. తొమ్మిదో నెలలో ఆర్నోళ్లు వస్తుంది. పదో నెలలో ఆ తల్లి పునర్జన్మ తీసుకుంటుంది. అలాంటి తల్లులకు సాలిడారిటీ తెలుపకపోతే మన జన్మ ఎందుకు సార్? నూటికి నూరు పాళ్లు నా తరఫున, మా పార్టీ తరఫున సాలిడారిటీ తెలుపుతూ, వారి శక్తియుక్తులు పెరిగే విధంగా వారి సంఖ్యాబలం ఇటు కౌన్సిల్‌లోను, అటు అసెంబ్లీలోను స్పీకర్ పోస్టుకు, ఛైర్మన్ పోస్టుకు పెరగాలని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ (శాసనసభ నియోజక వర్గం) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదములు తెలియజేస్తూ, ఈ సభలో ఉన్న సోదరీ మణులకు, ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ మా పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను. గౌరవ మంత్రిగారు, స్టేట్ మెంట్ ఇచ్చిన మంత్రిగారి నుంచి శాసనసభలో సోదరీమణి శ్రీమతి రోజా గారి సస్పెన్షన్‌ను రద్దు చేస్తారని నేను ఈ సందర్భంగా ఒకటి ఆశించాను. అది లేకపోవడం చాలా దురదృష్టకరం. సస్పెండ్ చేయడానికి కూడా చట్టాలు ఉన్నాయి. చట్టాలని అతిక్రమించి సస్పెన్షన్ చేయడం మా దురదృష్టం.

MR. CHAIRMAN: Bose garu, this debate is to express our solidarity to the subject.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : ఈ సందర్భంగా అబ్రహం లింకన్ గారు చెప్పిన కొటేషన్‌ని మీకు గుర్తు చేస్తున్నాను. ఆయన అమెరికన్ సెనేట్‌లో మాట్లాడుతూ, "ఈ ప్రజాస్వామ్యం మీద నా శత్రువు మాట్లాడకుండా నిరోధించే బలం, బలగం, అధికారం నాకు ఉన్నప్పటికీ ఆయన చేసే విమర్శలు నాపై తీవ్రమైన ప్రభావం చూపించేవైనప్పటికీ, వారు మాట్లాడకుండా నేను

నిరోధించలేను.  అదే ప్రజాస్వామ్యం"  అని అన్నారు.  అటువంటివి మనం ఒకసారి గుర్తు చేసుకోవాలి. సభలో కొన్నికొన్ని సార్లు అనుకోకుండా కొన్ని జరుగుతుంటాయి.  రోజాగారి సస్పెన్షన్ రద్దు చేయవలసిందిగా ఈ సభద్వారా ఆసభకు, సభాపతికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మ. 1.30

అదేవిధంగా, మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి డ్వాక్రా మహిళల ఋణాలు మొదలైన వాటికి సంబంధించి ప్రభుత్వం తరఫు నుంచి ఒక ప్రకటన రాలేదు.  అది కూడా ఈ సందర్భంగా చేసి ఉంటే బావుండేది.  అది చేయకపోవడం దురదృష్టం.  ఈ విషయాన్ని కూడా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.  అలాగే, తెలంగాణ ముఖ్యమంత్రిగారు వారి కార్యాలయంలో ఒక ఎఫీషియంట్ మహిళా అధికారిని నియమించారు.  అదేవిధంగా, మన ముఖ్యమంత్రిగారు కూడా పూనం మాలకొండయ్యగారి లాంటి ఒక మహిళా ఎఫీషియంట్ అధికారిని నియమించినట్లయితే, వారికి మరింత న్యాయం చేకూర్చిన వారమవుతాము.  వాటిని కూడా ప్రభుత్వం అమలుపరచవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాము.

శ్రీ సోము వీర్రాజు :  అధ్యక్షా, భారతీయ జనతా పార్టీ తరఫున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, చాలామంది మహిళలు మాట్లాడారు.  వారు చాలా బాధాకరంగా వారి అభిప్రాయాలు చెప్పడం జరిగింది.  ఈ పరిస్థితుల గురించి మనం ఒకసారి ఆత్మావలోకనం చేసుకోవలసిన అవసరం ఉంది.  మన పరిపాలనలో ఎందుకు ఈ విధంగా జరుగుతోంది అనేదానిపైన అందరం కూడా ఒక పరిశీలన చేసుకుంటే సరిపోతుంది.  ఇందులో ఎక్కువగా నెగిటివ్‌గా మాట్లాడడం వల్ల చాలా బాధ కలగవచ్చు.  ఆ అంశాలను తగ్గిస్తే బాగుంటుందని నా అభిప్రాయం.  గౌరవ మంత్రిగారు చాలా చక్కటి అంశాలను ప్రస్తావించారు.  ఎవరైనా మన సమాజంలో సీతారాములని, పార్వతీపరమేశ్వరులని మనం కొన్ని నిర్దేశించుకున్నాము.  వాటి ద్వారా ప్రజాస్వామ్యంలో మనం అభివృద్ధి చెందాము.  ఢిల్లీ ఇంకా అభివృద్ధి చెందింది.  ఆంధ్రప్రదేశ్ కూడా అభివృద్ధి చెందింది.  కానీ మానవత్వం నశించింది.  దీనిపైన అందరూ ఆత్మావలోకనం చేసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను, జైహింద్.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు :  అధ్యక్షా, ముందుగా మహిళా దినోత్సవం సందర్భంగా మా పార్టీ తరఫున మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలియపరుస్తున్నాను.  ఇదే సందర్భంగా గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన ప్రకటనను బలపరుస్తున్నాను.  ఈ సందర్భంగా మహిళా లోకానికి సానుభూతిని, లేదా సంఘీభావాన్ని తెలియపరచేటటువంటి శుభ తరుణంలో ఏం చేయవలసిన అవసరం ఉందనే దానిపైన నేను మా పార్టీ ద్వారా కొన్ని అభిప్రాయాలను ఈ సభ ద్వారా తెలియజేయదలచుకున్నాను.  మొట్టమొదటిది, గత 20 సంవత్సరముల నుంచి శాసనసభలలోను, పార్లమెంటులోను మహిళలకు రావలసిన 33 శాతం సీట్ల రిజర్వేషన్ అనేటటువంటిది ఆగిపోతున్నదా అనుకునేటటువంటి ఈ MALE CHAUVINISM ఏదైతే ఉన్నదో, పురుషాధిక్య సమాజపు భావనలు ఏవైతే ఉన్నాయో, వీటిని ఎదుర్కొనేదానికి కావలసినటువంటి చర్యలు చేపట్టడమనేది అత్యవసరమైన విషయం. మన గౌరవ రాష్ట్రపతి గారు, ఉపరాష్ట్రపతిగారు ఢిల్లీలో జరిగినటువంటి మహిళా సదస్సులో ఈ విషయం యొక్క ప్రాధాన్యతను చెప్పినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి ఈ రకమైన చర్యలు లేకపోవడం అనేటటువంటిది

మనం పరిశీలించినప్పుడు మన రాష్ట్రం నుంచి, మన ఉభయ సభల నుంచి కేంద్ర ప్రభుత్వానికి మన కోరికను, మన సభల యొక్క అభిప్రాయాలను తెలియపరిస్తే సమంజసంగా ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

ఇక రెండవ విషయం నిర్భయ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత ఢిల్లీలో కానీ, భారతదేశ వ్యాప్తంగా కానీ, మహిళల మీద అత్యాచారాలు తగ్గలేదు. ఇంకా ఎక్కువయినాయి. దీనికి కారణం ఏమిటి అనే విషయం పైన ఇంకా మరింత కఠినమైన చట్టాలు చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ, అసలు భావజాలం అనేటటువంటి స్త్రీ, పురుష సంబంధాల మీద భావవాద దృక్పథంతోటి శాస్త్రీయమైన పద్ధతులతో కాకుండా, అశాస్త్రీయమైనటువంటి, తాత్కాలికపరమైనటువంటి, ఉపశమన పరమైనటువంటి చట్టాలలోకి ఎక్కువగా ఆలోచనలు చేస్తూ ఉండడం వల్ల ఈ పరిస్థితి వస్తున్నది. ఈ సందర్భంగా నేను తమ ద్వారా కోరేది ఏమిటంటే, మహిళలను వినియోగపు వస్తువులుగా ఉపయోగించేటటువంటి ఈ భావ ప్రపంచానికి ప్రత్యామ్నాయమైనటువంటి ఆలోచనలను సమాజంలోకి తీసుకురావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ రోజున మత పరమైన వివక్ష కూడా మహిళల మీద జరుగుతోంది.

అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళలకు ప్రవేశం లేదు. మహారాష్ట్రలోని శని సింగనాపూర్ దేవాలయంలోకి ప్రవేశించడానికి మొన్న దాదాపు 500 మంది మహిళలు తీవ్రమైన ఆందోళన చేశారు. నిన్న నాసిక్‌లో జరిగిన సంఘటనకు సంబంధించి గుళ్ళోకి ప్రవేశం కావాలని మహిళలు పోరాడుతున్నారు. కానీ, ఈ సమాజం దేవుడి దగ్గర కూడా మహిళలను వెళ్ళనివ్వకుండా వివక్షతకు గురిచేస్తున్నటువంటి ఈ పరిస్థితులను తొలగించవలసినటువంటి, ఆలోచనా పరమైనటువంటి ధోరణికి మనం ఆలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

సుప్రీంకోర్టు చాలా సంవత్సరాల క్రితమే పనిచేస్తున్నటువంటి ప్రాంతాలలో పరిశ్రమలు కానీ, పనిచేస్తున్న ప్రాంతాలు, అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూడా పని ప్రాంతాలలో మహిళలకు సంబంధించినటువంటి రక్షణ కోసంగా ప్రత్యేకించిన కమిటీలను పెట్టాలని రికమెండ్ చేయడం జరిగింది. కానీ, ఎక్కడా పని ప్రాంతాలలో ఆ రకమైనటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఎన్ని జీవోలు వచ్చినా, అవి అక్కడే ఉన్నాయి కానీ, ఎక్కడా అమలు జరగడం లేదు. మహిళలకు సంబంధించిన అంశంపైన మనం ఏదో ఒక సెంటిమెంటల్‌గా మాట్లాడి, ఆచరణకు వచ్చేసరికి ఈ రకమైన నిర్లక్ష్యపు పద్ధతిలో ఇవన్నీ అమలుజరుగుతున్నాయి. ఈ నిర్లక్ష్యాన్ని నిర్మూలించేదానికి కార్యాచరణ, క్రియాశీలక రూపంలో ముందుకు తీసుకువెళ్ళేందుకు మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని, అదే నిజమైనటువంటి సంఘీభావం ప్రకటించడమవుతుందని మా పార్టీ తరఫున కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, మొదట అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేవలం మహిళలకే కాదు, పురుషులకు కూడా శుభాకాంక్షలు చెప్పాలి. మహిళలు లేని పురుషులంటూ ఉండరు కాబట్టి. అయితే, ప్రకృతి వరకు మహిళకు పురుషుడి కంటే ఎక్కువ శక్తిని ఇచ్చింది. డాక్టర్లు, జీవశాస్త్రవేత్తలు చెపుతున్నది ఏమిటంటే, బిడ్డ సర్వైవల్ దగ్గరకు వచ్చేసరికి ఆడబిడ్డ సర్వైవల్ రేటు ఎక్కువ ఉన్నది. మగ బిడ్డ కంటే, ఆడబిడ్డ ఎక్కువ జబ్బులను, ఇన్‌ఫెక్షన్లను తట్టుకోగలుగుతుంది. బ్రతకడానికి అవకాశాలు ఆడబిడ్డకు ఎక్కువగా ఉన్నాయి. 2011 సెన్సెస్

ప్రకారం చూస్తే, భారతదేశంలో సగటు ఆయుః ప్రమాణం మగవారికంటే, ఆడవారికి మూడు సంవత్సరాలు ఎక్కువగా ఉంది. అంటే, ప్రకృతి వరకు చూసినట్లయితే, మహిళలను మాత్రం చాలా సమర్థవంతంగానే పుట్టించింది. కానీ, సమాజమే మహిళలను ఎంత అన్యాయం చేయాలో, అంత అన్యాయం చేసింది. కాబట్టి, ఇది సమాజం తప్పే తప్పు, మరొకరి తప్పేమి కాదు.

ఒకే మాట చెప్పి నేను మీ నుంచి సెలవు తీసుకుంటాను. ఈ మధ్య ఒక చిన్న సామాజిక గ్రూపు చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తిలోని మొదటి వార్డులో వియ్యపుపల్లి అనే ఒక చిన్న గ్రామం ఉంది. అది చాలా చిన్న గ్రామం. ఆ గ్రామంలో సర్వే చేస్తే, అందులో పురుషుల కంటే మహిళలు 220 మంది ఎక్కువగా ఉన్నారు. దాదాపు 167 మంది వితంతువులు ఉన్నారు. అందులో 40 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న వితంతువులు 82 మంది వరకూ ఉన్నారు. ఏమిటి ఈ విషాద బీభత్సం. ఎందుకు ఇంత బాధాకరమైనటువంటి దుస్థితి అక్కడ ఉన్నదని చూస్తే, ఆ ఊళ్ళో ఉన్న బెల్టు షాపుకి రోజుకి రూ.60,000ల ఆదాయం వస్తుంది. దాదాపు తల్లి వితంతువు, కోడలు, కూతురు వితంతువులుగా ఉండే పరిస్థితి అక్కడ కనిపించింది. ఈ సారాకు బానిసలైనటువంటి పురుషులు ఎక్కువగా తాగి, తాగి చివరకు ప్రాణాలు కూడా పోగొట్టుకొని, మహిళలను వితంతువులుగా మార్చి, ఆ పిల్లల భారం వాళ్ళ నెత్తిమీదకు ఎత్తి, వాళ్ళ దారినైతే వాళ్ళు పోయారు కానీ, మహిళలు మాత్రం ప్రకృతి వల్ల శక్తివంతులుగా పుట్టిన పాపానికి మరింత శక్తిని కూడదీసుకుని, ఆ సంసారాన్ని అంతా మోసేటటువంటి బాధ్యతలోకి వెళ్ళిపోతున్నారు.

మ. 01.40

ఇది ఒక బాధాకరమైన పరిస్థితి. అందువల్ల, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇలాంటి వాటిని మనం ఎలా అదుపు చేయగలమనే విషయంపై కూడా కొంచెం మాట్లాడుకుంటే బాగుంటుంది. ఏదో కవిత్వాలని, పెద్ద పెద్ద ఉల్లేఖనాలని సభలో చెప్పుకుని సరిపెడితే సరిపోదని బాధపడుతున్నాను. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉన్న సమస్య ఏదైనా ఉందనంటే అది సారాయి మాత్రమే... మద్యం మాత్రమే... దాన్ని నియంత్రించకుండా, దాన్ని నిర్మూలించకుండా ఉన్నంతకాలం మహిళా దినోత్సవాన్ని గురించి గానీ, మహిళల గురించి గానీ ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదనే అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేస్తూ, ఏదో ఒక రోజున వసంతకాలపు సుప్రభాతం వస్తుందని, ఆ రోజున మహిళలు ఈ సారా మహమ్మారి నుండి తమ మొగుళ్లు దూరమైతే ఒక నవ్వు నవ్వుతారని ఆశిస్తూ, దాని కోసం ఎదురుచూస్తూ మళ్లీ మహిళలకు ఒకసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

డా.బచల పుల్లయ్యః అధ్యక్షా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశంలో ఉన్నటువంటి, రాష్ట్రంలో ఉన్నటువంటి, ప్రపంచంలో ఉన్నటువంటి మహిళలందరికీ కూడా పీఆర్‌టియూ ఫ్రంట్ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అందరూ చెప్పినట్లుగానే ఈనాడు సృష్టి అనేది మహిళలు లేకపోతే లేనేలేదు. అది వాస్తవం. ప్రపంచంలో మహిళలకున్నటువంటి స్థానం చూస్తే తల్లిగా గానీ, చెల్లిగా గానీ, భార్యగా గానీ, అవ్వగా గానీ ఏ పాత్ర ఉంటే ఆ పాత్రను పూర్తిగా పోషించే పరిస్థితులను మనం చూస్తున్నాము.

అధ్యక్షా, ఒక చిన్న ఉదాహరణ ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. నాకు ఈ అవకాశం కలగడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను. మాది అనంతపురం జిల్లా. నా చిన్నతనంలో ఊహ తెలిసీ తెలియని వయస్సులో మా నాన్న గారు చనిపోతే, మా మేనమామ గార్లు మా అమ్మకు ఒక సలహా ఇచ్చారు. ఏమనంటే – భర్త లేడు కదా, పిల్లలున్నారు కాబట్టి ఆ పిల్లలను తీసుకుని ఇక్కడకి వచ్చేయండి. మీకు ఒక ఎకరా స్థలం ఇస్తాము, దానితో మీరు ఇక్కడే జీవించండని ఆ రోజున మా మేనమామ గార్లు  మా అమ్మకు చెప్పడం జరిగింది. ఆ రోజున మా అమ్మ తీసుకున్న నిర్ణయం ఏమంటే – నేను చచ్చినా, బ్రతికినా ఇక్కడే ఉంటాను. మా పిల్లల్ని జీవితాంతం సాకుతాను అని చెప్పి అక్కడకి పోకుండా ఇక్కడే ఉండి మమ్మల్నందర్నీ సాకిసంతరించింది. అదే ఆ రోజున ఆమె ఒక నిర్ణయం తీసుకుని, మా మేనమామలు ఒక ఎకరం పొలం ఇస్తామన్నారు కదా, అదే చాల్లే అనుకుని అక్కడికి వెళ్లి ఉన్నట్లయితే ఈ రోజున ఇక్కడ మీ దగ్గర నేను ఆ విషయాన్ని ప్రస్తావించే అవకాశం ఉండేది కాదు. ఆ రోజున మా తల్లి తీసుకున్న నిర్ణయం మేరకు ఆమె మమ్మల్ని సాకిసంతరించింది. మమ్మల్ని ఇంతటివాళ్లను చేసింది. మాకు విద్యాబుద్ధులు నేర్పించగలిగింది. నేను ఒక లెక్చరరుగా పనిచేసినా, ప్రిన్సిపాల్‌గా పనిచేసినా, ఎమ్మెల్సీని కూడా కాగలిగానంటే అదంతా ఆ రోజున తల్లిగా ఆమె తీసుకున్న నిర్ణయమేనని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

అధ్యక్షా, ఈ కాలంలో గమనించినట్లయితే స్త్రీల పాత్రలు అనేక విధాలుగా ఉండటం జరుగుతోంది.  ఒక చిన్న బాధాకరమైన విషయం ఏమంటే –  సినిమాల్లో గానీ, టీవీల్లో గానీ ఒకసారి మనం గమనించినట్లయితే ఆడవాళ్లే ఆడవాళ్లకి శత్రువులేమోనన్న అభిప్రాయం కలుగుతోంది. అత్త మీద కోడలు కక్ష సాధించడం, కోడలు మీద అత్త కక్ష సాధించడం, అత్త మీద మిగతావాళ్లు కక్ష సాధించే చర్యలన్నీ కూడా మనం టీవీల్లోనూ, సినిమాల్లోనూ చూస్తున్నాము. దయచేసి, మిమ్మల్ని నేను కోరేదేమంటే స్త్రీలకు సంబంధించి అటువంటి పాత్రల్ని ఎంకరేజ్ చేయకుండా, మహిళల పట్ల గౌరవం పెంచే విధంగా పాత్రలు ఉండేలా కార్యక్రమాలను తీసుకుపోవాలని మీ ద్వారా నేను కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను. థాంక్యూ అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ః పుల్లయ్య గారూ.. మీరు అత్తలేని కోడలు ఉత్తమురాలు, కోడలు లేని అత్త గుణవంతురాలు అన్న సామెతను గుర్తు చేశారు.

డా.బచల పుల్లయ్యః అధ్యక్షా, అది మంచిగా పరిగణనలోకి తీసుకుంటే చాలా బాగుంటుంది. కానీ, ఎంతసేపూ పాజిటివ్ యాంగిల్ కన్నా, నెగిటివ్ యాంగిల్‌లోనే చూస్తుండటం వల్ల చాలా ప్రమాదకరంగా ఉంటున్నాయి. వాస్తవానికి టీవీల్లో చూపించే సన్నివేశాలు చూస్తుంటే మహిళల్లో కూడా నెగటివ్ ఆలోచనలు వచ్చేలా ఉన్నాయి. ఒకసారి దీన్ని కూడా గమనించాలని కోరుతున్నాను అధ్యక్షా. థాంక్యూ.

మిస్టర్ ఛైర్మన్ః హౌస్‌లో 33.1/3 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గవర్నమెంట్ తరఫున తీర్మానం. మినిస్టర్ గారూ..

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రం, దేశంలోని మహిళలందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఏదైతే గౌరవ మహిళా

సభ్యులు, అలాగే పెద్దలందరూ చెప్పిన విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుంటూ శాసన సభలో ఒక తీర్మానం చేసాము. కాబట్టి, శాసన మండలిలో కూడా ఈ 33.1/3 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయమై ఒక తీర్మానం చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఒక ప్రతిపాదన పెడుతున్నాము.

ీచట్ట సభల్లో మహిళలకు 33.1/3 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి తీర్మానాన్ని ప్రవేశపెడుతోంది. ఈ తీర్మానాన్ని రాష్ట్ర శాసన మండలి ఏకగ్రీవంగా బలపరచాలని కోరుకుంటున్నాను.

(సభలోని సభ్యులందరూ బల్లలు చరిచి తమ ఆమోదాన్ని తెలిపారు.)

మిస్టర్ ఛైర్మన్: సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతోంది.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, శాసన సభలో 33.1/3 అని స్పెసిఫిక్‌గా ఉంది. ఇక్కడ (శాసన పరిషత్తులో) కూడా స్పెసిఫిక్‌గా తీర్మానంలో పెడితే బాగుంటుంది.

## 6.**MOTION ON ADDRESS BY THE GOVERNOR**:

MR. CHAIRMAN: Sri Somireddy Chandramohan Reddy, move the Motion of Thanks on the Governor's Address.

SRI SOMIREDDY CHANDRAMOHAN REDDY: Chairman Sir, I beg to move:

"That the Members of Andhra Pradesh Legislative Council assembled in this Twenty Sixth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 5-3-2016."

MR. CHAIRMAN: Sri Gownivaari Sreenivasulu, second the Motion of Thanks on the Governor's Address.

SRI GOWNIVAARI SREENIVASULU: Chairman Sir, I beg to move:

"That the Members of Andhra Pradesh Legislative Council assembled in this Twenty Sixth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 5-3-2016."

MR. CHAIRMAN: The motion was moved.

**ANNOUNCEMENT**

I am to announce to the House that amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to State Legislature upto 3-00 p.m. today.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశం ముందుగా నాకు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అయితే, చివరిగా మ.02.00 గంటలు కావస్తుండగా, మ.01.50 ని.లకు నాకు మాట్లాడేందుకు మీరు అవకాశమిచ్చారు. మ.02.00 గంటల తరువాత బహుశా ఎంతమంది సభ్యులు సభలో ఉంటారనేది అనుమానం! ఏదేమైనా కూడా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ గారు చేసిన ప్రసంగం ఈ రాష్ట్రంలో జరిగే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అద్దంపడుతోంది. గవర్నర్ గారి ప్రసంగంలో దాదాపు అన్ని అంశాలను వారు స్పృశించారు. గతంలో గవర్నరు గారు చేసిన

ప్రసంగాల్లో ఇటువంటి ప్రిసైజ్ స్పీచ్ నేను చూడలేదు. అయితే, ఈ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఎన్ని ఇబ్బందులున్నా, కష్టాలున్నా, నష్టాలున్నా రెండు సంవత్సరాల్లో మనం సాధించిన ప్రగతి, సంక్షేమం అభివృద్ధి వంటి అన్ని అంశాలూ కూడా చెప్పడం జరిగింది. అయితే, రాష్ట్ర విభజన అశాస్త్రీయంగా జరిగింది. అది రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలందరికీ కూడా తెలుసు. దాంట్లో ప్రధానంగా మనకు జరిగిన అన్యాయం ఏమంటే – జనాభాలో 58 శాతం, రెవిన్యూలో 46 శాతం రాష్ట్రానికి కేటాయించబడ్డాయి. దీని విషయంలో లోటు పూడ్చలేని విధంగా, కేంద్రం బిల్లులో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చినా కూడా మన రాష్ట్రానికి నష్టమైతే జరిగింది. ఆ నష్టాన్ని మనం కొన్ని సంవత్సరాలపాటు ఎదుర్కోవలసిన అవసరం ఉంది.

మ.1.50

దానిని కొన్ని సంవత్సరాలపాటు ఎదుర్కోవలసిన అవసరం ఉన్నది. అయితే, ఈ రెండు సంవత్సరాల్లో అనేక హామీలను నెరవేర్చుకున్నాము. ఎన్ని ఇబ్బందులు ఉన్నా చేసుకుంటూ వచ్చాము. కేంద్రప్రభుత్వం కూడా చాలా హామీలను నెరవేర్చింది. చాలా విధాలుగా తోడ్పడింది. అదే సమయంలో చేయవలసినవి ఇంకా చాలా ఉన్నాయి.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): ఇప్పటికే సమయం మ.2.00 గం. లు అయింది. చాలామంది ఉన్నారు. కాబట్టి రేపు మాట్లాడుకుంటే బాగుంటుంది.

MR. CHIARMAN: Yes, I know that. But, we have decided that after completing the speeches of proposer and seconder today, we will continue withy the speeches of other Members tomorrow. Let us stick to that. Chandra Mohan Reddy garu, please continue.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : మన రాష్ట్రానికి నష్టం కలిగించిన అంశాల గురించి ప్రస్తావిస్తాను. 2014–15 ఆర్థిక సంవత్సరానికి గాను సుమారు 16,000 కోట్లు లోటు ఉన్నది. అందువల్ల కేంద్రం రూ.2,300 కోట్లు రిలీజ్ చేసింది. ఇంకా దాదాపు రూ.13,700 కోట్లు విడుదల కావలసిన అవసరం ఉంది. అట్లే, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలలోని వెనుకబడిన జిల్లాలకు సంబంధించిన ప్యాకేజీలు అనగానే ప్రజలు ఎక్కువ expect చేశారు. రూ.350 కోట్లు కేంద్రం ఇచ్చింది, జిల్లాకు రూ.50 కోట్లు విడుదల చేసింది. అది సరిపోదు. కేంద్రం దానిని మరికొంత పెంచాల్సిన అవసరముందనేది రాష్ట్రప్రజల అభిమతం.

అలాగే, పారిశ్రామికాభివృద్ధి కోసం పన్ను ప్రోత్సాహకాలను మనం భారీగా expect చేశాము. దానిపై కూడా కేంద్రం నుండి క్లారిటీ రావలసిన అవసరం ఉంది. రాజధానికి సంబంధించిన గ్రాంట్స్, నూతన రైల్వే జోన్ వంటివి, ఆనాడు బిల్లులో చెప్పిన హామీలను నెరవేర్చవలసిన అవసరం ఉంది. అన్నింటికంటే ప్రధానంగా పోలవరం విషయమై మనం ఎట్టి పరిస్థితులలోనూ 2018–19 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. దానికి తగినంతగా అంటే ఇప్పటివరకూ దానిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తరువాత గత 5 సంవత్సరాల నుండి, కనీసం ఈ రెండు సంవత్సరాలనుండి పెట్టిన ఖర్చులన్నా కనీసం కేంద్రం రిలీజ్ చేసి ఉంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంతోషపడేవాళ్లు. ఇప్పటికైనా ప్రత్యేక హోదా విషయం, క్యాటగిరీ, స్టేటస్ విషయంలో 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి మీద అనేక ఆశలు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మరియు అన్ని పార్టీల నాయకులు ముక్తకంఠంతో దానిని సాధించుకోవలసిన

అవసరం ఉంది. ఇటువంటి హామీలు చాలా ఉన్నాయి. వాటన్నింటినీ మనం సాధించుకోవాలి. గవర్నరు గారి ప్రసంగం ఇది మూడవది. ఈ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు పూర్తయింది. మనది అన్నపూర్ణలాంటి ఆంధ్రప్రదేశ్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు మన రాష్ట్రం దేశంలో మూడవ స్థానం లేదా నాలుగవ స్థానంలో ఉండేది. ఆనాడు మనకి హైదరాబాద్, సికింద్రాబాద్ వంటి జంట నగరాలు ఉన్నాయి. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత సైబరాబాద్‌ను కూడా మనం సృష్టించుకున్నాము. ఆ ప్రాంతంలో ఐ.టి. రంగాన్ని కూడా మనం పెంచుకున్నాము. ఒక్క హైదరాబాదు నుండి రూ.65,000 కోట్ల ఐ.టి ఎగుమతులను సాధించుకున్నాము. వాటన్నింటినీ వదిలేసుకున్నాము. మద్రాసు నుండి కర్నూలుకు వచ్చాము, కర్నూలు నుండి హైదరాబాదుకు వచ్చాము. అంతిమంగా అమరావతికి వచ్చాము. ఆనాడు అన్ని రంగాల్లో ముందున్నాము. కానీ, ఈనాడు లోటు బడ్జెట్‌లో ముందున్నాము. అయితే, అవన్నీ ఎన్ని ఉన్నా భారతదేశ GSDP యావరేజీ 7.6 శాతం ఉండగా, మన రాష్ట్ర GSDP 10.99 శాతం ఉండడమనేది చూస్తుంటే మనకు చంద్రబాబు నాయుడు గారి కమిట్‌మెంట్, విజన్, వారి హార్డ్ వర్క్ కనిపిస్తున్నది. దేశంలో కంటే మనం జిఎస్‌డిపిని అధికంగా సాధించుకోవడంలో మనం సమైక్యంగా సఫలమయ్యాము.

మన రాష్ట్రానికి మూడు ప్రధానమైన వనరులు ఒకటి వ్యవసాయం, రెండవది ఇరిగేషన్ మూడవది విద్యుత్తు. ఈ మూడు రంగాలపై ప్రత్యేక దృష్టిపెట్టడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు 7 ప్రధానమైన ప్రాజెక్టులను ప్రకటించారు. 2016, జూన్ నాటికి తోటపల్లి, పోలవరం కుడి కాలువ, గాలేరు నగరి మరియు హంద్రీనీవా, 2017 నాటికి వంశధార రెండవ దశ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ మరియు వెలుగొండ ప్రాజెక్టు, అలాగే, 2018 నాటికి పోలవరం మొదటి దశ పూర్తి చేయాలని ఈ ప్రభుత్వం పట్టుదలతో ఉన్నది. అందులో భాగంగా first shot మనం 7 ముంపు మండలాలను తెచ్చుకోగలిగాము. దానివల్ల సీలేరు ప్రాజెక్టు మనకు వచ్చింది. అందుకు కేంద్రం మనకు సహకరించింది. ఈ రోజు నదీ జలాల అనుసంధానం విషయంలో ఆనాటి ప్రధానమంత్రి శ్రీ వాజ్‌పేయిగారు చెబితే విన్నాము. కృష్ణానదీ జలాలు ధవళేశ్వరం వద్ద సముద్రం పాలయ్యేవి. దానివల్ల అటు తెలంగాణాకి, మహారాష్ట్రకి, కర్ణాటకకి నష్టం లేదు. మన దేశంలో ఏ ప్రాంతానికి నష్టం లేకుండా కాటన్ బ్యారేజీ నుండి సముద్రంలోకి వృథాగా పోయే నీటిని ఒడిసిపట్టి మనం ప్రకాశం బ్యారేజీ వరకు తెచ్చుకోగలిగాము. ఒక చరిత్ర సృష్టించాము, ఒక రికార్డ్‌ను సృ ష్టించుకున్నాము. 5 ½ మాసాలలో కనీసం 8 టిఎమ్‌సిలను తెచ్చుకుని ఆఖరి మళ్లు ఎండిపోకుండా లక్షల ఎకరాలను పండించుకోగలిగాము. ఒక టిఎమ్‌సి అంటే సుమారు 12, 13 వేల ఎకరాలు ఆరుదల పెట్టుకుంటే 14 వేల ఎకరాలు పంటలు పండించుకోవచ్చు. పంటలు ఒకటే కాదు.

మదనపల్లి ప్రాంతంలో త్రాగునీటి ఎద్దడి ఉంటే, అక్కడ ముఖ్యమంత్రిగారు పర్యటించినప్పుడు త్రాగునీటి సరఫరా 15 రోజులకు ఒకసారి చేస్తున్నారంటే, ముఖ్యమంత్రిగారు ఆగ్రహంతో అధికారులను ఆదేశించి బయట నుండి పంప్‌చేసి ట్యాంకర్లతో నీటిని తీసుకురావాలని ఆదేశించారు. వాటిని కనీసం 20, 25 కి.మీ. నుండి తీసుకురావలసి వస్తున్నదని చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగారు హంద్రీనీవా, గాలేరు నగరి రెండు ప్రాజెక్టులు పూర్తి చేస్తే రాయలసీమలో త్రాగునీరు, సాగునీరు సమస్యలు తగ్గుతాయని చెప్పారు. ఈరోజున మనం పట్టిసీమ నుండి 100 టిఎమ్‌సిలను తెచ్చుకోగలిగితే, కనీసం 80 టిఎమ్‌సిలు తెచ్చుకోగలిగినా శ్రీశైలం దగ్గర నుండి,

పోతిరెడ్డిపాడు దగ్గర ఉన్న సర్ప్లస్ నీళ్లు మనం రాయలసీమకు వాడుకోగలము. ఒక టిఎమ్‌సి నీళ్లు ఎంతమందికి సరిపోతాయని అధికారులను వివరాలు అడిగితే నాకు ఇచ్చారు. అవేమిటంటే, ఒక మనిషి త్రాగునీరు గానీ, నిత్యావసరానికి ఒక నెల రోజుల పాటు 50 లీటర్లు చొప్పున సరఫరా చేసినట్లయితే, ఆ లెక్కన ఒక టిఎమ్‌సి నీటిని ఒక కోటి 90 లక్షల మందికి సరఫరా చేసే అవకాశం ఉందని తెలిపారు. అందుకని ఆ నీటికి ఎంత ప్రాముఖ్యత ఉందో మనందరం ఆలోచించాల్సిన అవసరం ఉంది. అయితే, ఈరోజు పట్టిసీమ చేసినా, నదుల అనుసంధానం చేసినా, అమరావతి నిర్మించినా ఆ నీళ్లు మనకు ఉపయోగపడతాయి. దానిమీద విమర్శలు చేసేవాళ్లు, దాని మీద కూడా ప్రదర్శనలు పెట్టేవాళ్లు, శాసనసభలో పేరేడ్ పెట్టేవారిని చాలామందిని మనం చూశాము. పట్టి సీమ మీద నిత్యం మీడియా ద్వారా ఆరోపణలు చేశారు. అయినా వెనక్కి తగ్గకుండా మనం సాధించుకోగలిగాము. ఈ రోజు రూ.134 కోట్లతో దాదాపు 175 సాగునీటి పథకాలు, లక్షా యాభైవేల ఎకరాలు ఆయకట్టు స్థిరీకరణ అంశాలను చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం టేకప్ చేసింది. ఎన్‌టిఆర్ జలసిరి విషయంలో కూడా దాదాపు యాభై వేల మంది షెడ్యూల్డు కులాలవారికి ఫస్ట్ ఫేజ్‌లో బోర్లను మంజూరు చేస్తున్నాము. రెండవ దశలో 2 లక్షల 19 వేల ఎకరాలకు ఉపయోగపడే విధంగా 1 లక్షా 24వేల బోర్లు శాంక్షన్ చేయడం చిన్న విషయమేమీ కాదు.

మ.02.00

అది చిన్న విషయం కాదు. దాదాపు ఈ రెండు ప్రాంతాల్లో 1,74,000 బోర్లు మనం పేద రైతులకు ఇస్తున్నాము. ఏ అంశం తీసుకున్నా, ఏ కార్యక్రమం చేసినా అధికారపార్టీని విమర్శించడమే ప్రధానంగా ప్రతిపక్షపార్టీ పెట్టుకోవడం జరుగుతోంది.

ఈ రాష్ట్రంలో విద్యుత్‌ను వ్యవసాయానికి రోజుకు ఏడు గంటలు, పరిశ్రమలకు 24 గంటలు, గృహావసరాలకు 24 గంటలు ఇవ్వడం జరుగుతోంది. గతంలో గ్రామీణ ప్రాంతాల్లోని గృహాల్లో ఉదయం 6 గంటలకు కరెంటు పోతే సాయంత్రం 6 గంటలకు వచ్చేది. గ్రామీణ ప్రాంతాల్లో నివసించేవారు కరెంటు సరఫరా సరిగా లేకపోవడం వల్ల పేద మరియు మధ్యతరగతికి చెందిన కొన్నివేల కుటుంబాలు పట్టణాలకు వలసలకు వెళ్లిపోవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈనాడు మనం 24X7 విద్యుత్ సరఫరా చేస్తున్నాము.

సభ్యులందరికీ తెలుసు, అభివృద్ధి చెందిన దేశాలన్నీ 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం వల్లనే ముందుకు వెళ్లాయి. మన విషయంలో గత 10 సంవత్సరాలూ కరెంటు ఇవ్వలేక కొన్ని లక్షల మంది కార్మికులు రోడ్డుమీద పడ్డారు. కొన్నివేల పరిశ్రమలు మూతపడ్డాయి. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలు, ఉపాధి తీసుకువస్తామని స్లోగన్ ఇచ్చుకుంటూ ముందుకు వెళతారు. కానీ, ఉన్న పరిశ్రమలు మూసుకుని, పవర్ హాలిడే ప్రకటించుకుని ఒక ప్రణాళిక లేకుండా గత 10 సంవత్సరాల్లో పాలన ఏవిధంగా జరిగిందో మీరు చూశారు. ముందుకు వచ్చిన పరిశ్రమలు కూడా బయటకు వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఇంతకుముందు చెప్పినట్లు, ఇరిగేషన్, అగ్రికల్చర్, విద్యుత్ విషయంలో రాజీపడకుండా అపరిమిత బడ్జెట్‌ను కేటాయిస్తూ, ప్రాధాన్యతా క్రమంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎంత ఖర్చు అయినా సరే వాటిని అత్యంత త్వరితగతిన పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేయడం జరుగుతోంది. వాటిని కూడా విమర్శించే పరిస్థితిలో వారు ఉన్నారు.

నేడు విద్యుత్ బల్బుల పంపిణీ విషయానికి వస్తే, ఎల్.ఈ.డి. బల్బులు దాదాపు 1.27 కోట్ల మందికి అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాము. వారిలో దాదాపు 1.22 కోట్ల మందికి ఎల్.ఈ.డి. బల్బులను పంపిణీ చేయడం జరిగింది. ఇప్పటికి 2 వేల సోలార్ పంపుసెట్లను రైతులకు ఇవ్వడం జరిగింది. మరొక 4,600 సోలార్ పంపుసెట్లు కేంద్రం ద్వారా తెచ్చుకుంటున్నాము. కేంద్రప్రభుత్వం సోలార్ పంపుసెట్లు మరియు ఎల్.ఈ.డి. బల్బుల విషయంలో కూడా మనకు సహకరించడం జరుగుతోంది.

నిరంతరాయ విద్యుత్ సరఫరా విషయంలో ఎంత బడ్జెట్ ఖర్చయినా సరే రాజీపడవద్దని ముఖ్యమంత్రి గారు చెప్పారు. రైతులకు మనం ఉచిత విద్యుత్ ఇచ్చినపుడు ఏవైతే సరిగా పనిచేయకుండా ఎక్కువ విద్యుత్‌ను తీసుకునే మోటార్లు ఉన్నాయో వాటి స్థానంలో కొత్త మోటార్లను రైతులకు ఉచితంగా ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికోసం దాదాపు ఒక్కొక్కటి రూ. 50 వేల విలువచేసే 2 లక్షల ఐ.ఎస్.ఐ. పంపుసెట్లను రాష్ట్రం కేంద్రం నుంచి సాధించుకుంది. ఈ విషయంలో కూడా కేంద్రప్రభుత్వం మనకు సహకరించింది.

విద్యుత్ పొదుపు విషయంలో జాతీయ అవార్డులు ప్రకటిస్తే, మొదటి నుంచి ఐదు అవార్డులు, మొదటి అవార్డు, రెండవ అవార్డు, మూడవ అవార్డు, నాల్గవ అవార్డు, ఐదవ అవార్డు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వచ్చాయి.

మీరు ఏ అంశాన్ని అయినా తీసుకోండి. రాజధాని నగరం మనకు చాలా ప్రధానం. 33 వేల ఎకరాల భూమిని ఎక్కడా చిన్న సమస్య కూడా లేకుండా దేశచరిత్రలో ఎక్కడా లేనివిధంగా భూసమీకరణ కాన్సెప్ట్‌తో రైతులను మెప్పించి, ఒప్పించి మనం తీసుకోవడం జరిగింది. దాని విషయంలో కూడా ప్రతిపక్షపార్టీకి చెందిన మీడియా ఏమి చెబుతుందో మనం చూస్తున్నాము. ప్రతిపక్షపార్టీ నాయకులు శాసనసభ్యుల పెరేడ్ పెట్టి, శాసనసభ్యులతో కోర్టులో కేసులు వేయించి, ఆ శాసనసభ్యులు రైతులను రెచ్చగొట్టి ఎన్ని చేసినా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారిపై ఉన్న నమ్మకంతో రాజధాని నగర నిర్మాణం కోసం వారి భూమిని ఇవ్వడానికి నేడు రైతులు ముందుకు వచ్చారు. దానిపై కూడా ఏమి మాట్లాడుతున్నారో మనం చూస్తున్నాము. ఒక నిర్మాణాత్మకమైన పాత్రను పోషించే విధంగా ప్రతిపక్షం ఉండాలని మనం కోరుకుంటాము. ప్రభుత్వంలో ఎక్కడైనా తప్పు జరిగితే వేలెత్తి చూపే విధంగా ఉండాలి. సద్విమర్శలు చేస్తే ప్రభుత్వం వాటిని స్వీకరించి సరిదిద్దుకునే పరిస్థితిలో ఉండాలి. కానీ, పట్టిసీమ ఎత్తుకున్నా, పోలవరం ఎత్తుకున్నా లేకపోతే అమరావతి తీసుకున్నా, విద్యుత్ అంశం తీసుకున్నా, పవర్ ప్రాజెక్టులు కొత్తగా తీసుకున్నా, వృద్ధుల పెన్షన్లు తీసుకున్నా, ఏ కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం చేపట్టినా వాటి గురించి విమర్శించడమే వారి ప్రధాన కర్తవ్యం. రూ. 200 లుగా ఉండే వృద్ధుల పెన్షన్లు ఐదింతలు అంటే రూ. 1000 లకు పెంచి, అదనంగా 7 లక్షల కొత్త పెన్షన్లు మంజూరుచేసి నేడు దాదాపు 5,500 కోట్లు ఖర్చుచేయడం జరుగుతోంది. ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేసినా, వారు పెన్షన్ల గురించి విమర్శిస్తున్నారు, 4 కిలోగ్రాముల బియ్యాన్ని 5 కిలోగ్రాములుగా పెంచినా విమర్శిస్తున్నారు. "ఏ మంచి కార్యక్రమం అయినా చేయండి, మేము వ్యతిరేకిస్తాం, ఈ రాష్ట్రంలో శాంతి ఉండకూడదు, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందకూడదు, ఈ రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదు, ఈ రాష్ట్రానికి ఉద్యోగాలు, ఉపాధి రాకూడదు" అనే విధంగా వారు విమర్శిస్తున్నారు.

ఎప్పుడూ ఒకే ప్రభుత్వం అధికారంలో ఉండదు. ఐదు సంవత్సరాలు ఒకపార్టీ అధికారంలో ఉంటుంది. ఆ తర్వాత ఎన్నికలు వస్తాయి. ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ మరో ఐదు సంవత్సరాల పాటు అధికారంలో ఉంటుంది. మళ్లీ ఎన్నికలు వస్తాయి. గెలుపోటములు సహజం. కానీ, ప్రధానంగా రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మన రాష్ట్రంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతిపక్షపార్టీ అధికారపార్టీకి ప్రశంసలు అందిస్తుందని మేము భావించడం లేదు. కానీ, విమర్శించడానికి కూడా ఒక పద్ధతి, హద్దు ఉండాలి.

గత 20 నెలల్లో రూ.1.35 లక్షల కోట్లు దోపిడీ జరిగిందని ఇస్తే, దానిలో అమరావతిలో లక్ష కోట్లు అంటే, 33 వేల ఎకరాల్లో 9 వేల ఎకరాల భూమి ప్రభుత్వానికి వస్తుంది. దాదాపు 11 వేలు లేదా 12 వేల ఎకరాల భూమి ఓపెన్ స్పేస్‌కు కేటాయించబడుతుంది. రైతులకు 13వేల ఎకరాల భూమి కేటాయించబడుతుంది. లక్షకోట్ల రూపాయల దోపిడీ అని పత్రికల్లో రాస్తే, దానికి ఏదైనా హద్దు ఉందా, పద్దు ఉందా అని నేను తమరిద్వారా వారిని అడుగుతున్నాను.

ప్రభుత్వంలో ఎక్కడ తప్పు జరిగితే అక్కడ వారు తప్పకుండా వేలెత్తి చూపాలి. అమరావతికి బయట నుంచి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు రావడానికి కూడా ఏదో ఒక అడ్డంకి లేదా అంతరాయం లేదా మరొకటి, కులాల మధ్య చిచ్చు మొదలైనవి సృష్టించుకుంటూ పోతే ఏమవుతుంది? నిత్యం మన జీవితంలో ఆత్మసాక్షి, దేముడి సాక్షి, భగవంతుడి సాక్షి, అల్లా సాక్షి, ఏసుక్రీస్తు సాక్షి, మా తండ్రి సాక్షిగా, మా తల్లి సాక్షిగా అని మనం చెబుతాము. ఇక్కడ అభివృద్ధికి వ్యతిరేకంగా సాక్షిగా, అబద్ధాల సాక్షిగా, అవాస్తవానికి సాక్షిగా రోజూ నిలబడిపోతే దానిని ప్రజలు ఏమంటారని, ఏమనుకుంటారని నేను అడుగుతున్నాను.

ఆనాడు సమైక్యాంధ్ర రాష్ట్రంగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో మొదటి మూడు, నాలుగు రాష్ట్రాలతో ఏవిధంగా పోటీ పడిందో అదేవిధంగా నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి చేయాలనేదే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారి లక్ష్యం. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా, దాదాపు గత ఏడెనిమిది సంవత్సరాలుగా మీడియాలో వచ్చి అవాస్తవాలు ప్రచురించినా, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సమర్థవంతమైన నాయకుడు శ్రీ చంద్రబాబునాయుడు గారే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆత్మసాక్షిగా ఓటువేసి ఆయనను గెలిపించారు. ఎన్నికల్లో వారి సాక్ష్యాలు లాంటివేవీ పనిచేయలేదు.

మరొక మూడు సంవత్సరాల కాలం ఉంది. ప్రజలు ఐదు సంవత్సరాల కోసం ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం పడిపోతుంది, మా జ్యోతిష్కుడు చెప్పాడని అంటే, రాజకీయ నాయకులు ఎక్కడైనా ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని మాత్రమే నమ్ముకుంటారు. ముఖ్యమంత్రి కావాలనే ఒక కోరికతో నాకు జ్యోతిష్కుడు చెప్పాడు, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం రెండు సంవత్సరాలలో పడిపోతుంది, నేను ముఖ్యమంత్రి అవుతానని జ్యోతిష్కుని మీద ఆధారపడి మాట్లాడే నాయకుడిని నేను ఎక్కడా చూడలేదు. నేను కూడా గత 30 సంవత్సరాల నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నాను. ఇది ప్రత్యేకంగా కనిపిస్తోంది. నాకు ఏమి అనిపిస్తుందంటే, శాసనసభ్యులపై నమ్మకం లేక, శాసనసభ్యులను ఓదార్చడం కోసం జ్యోతిష్కుడి మీద చెప్పడం జరుగుతోంది. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ఎందుకు పడిపోతుందని నేను అడుగుతున్నాను. అటువంటి కోరిక ఎందుకు అని నేను అడుగుతున్నాను. ఇది నిజంగా

దురదృష్టం.  తెలంగాణలో శాసనసభ్యులు వేరే పార్టీలోకి వెళితే, తెలుగుదేశం పార్టీ ఫినిష్, తెలుగుదేశం పార్టీ వాష్ అవుట్, భారీ షాక్‌లో తెలుగుదేశం పార్టీ అని ప్రచురించారు.

మ. 2.10

2009వ సంవత్సరంలో రెండవసారి ఎన్నికైన ప్రభుత్వం ఆపరేషన్ ఆకర్ష్ చేస్తే ఆనాడు పార్లమెంట్ సభ్యులుగా ఉన్న నాయకుడు చాలా సంతోషించారు. ఇది దురదృష్టం. ప్రజాస్వామ్యంలో గతంలో ఎక్కడా కూడా ఒక ప్రతిపక్షపార్టీ ఇటువంటి ప్రయత్నాలు చేయలేదు, ఈవిధంగా ప్రవర్తించలేదు. గతంలో మేము కూడా ప్రతిపక్షంలో ఉండి పోరాడాము. ఉప ఎన్నికలు వచ్చినప్పుడు 50 సీట్లలో ఓడిపోయినా మొక్కవోని ధైర్యంతో ఏదైతే అదవుతుందనుకుని మా నాయకుడు, మేము నిలబడ్డాము. ఆరోజు 30,000, 40,000 మెజార్టీలు వస్తుంటే మేము పారిపోలేదు. ధైర్యంగా నిలబడ్డాం. ఈ ప్రభుత్వం పడిపోతుందని మా జ్యోతిష్యుడు చెప్పాడనే మాట మేము చెప్పలేదు. ఈరోజు ఆ పత్రికలో ప్రతీ సంక్షేమ కార్యక్రమాన్ని, అభివృద్ధి కార్యక్రమాన్ని దోపిడీ అని మాట్లాడుతున్నారు. అయితే జరిగిన దానిని సాక్ష్యాధారాలతో చూపించడానికి శాసనసభ వేదిక ఉంది. పార్లమెంట్ సభ్యులకైతే లోక్‌సభ, రాజ్యసభ ఉంది. అంతేగాక న్యాయస్థానాలు కూడా ఉన్నాయి. అలాకాకుండా ప్రతీ రోజు ప్రజల్ని గందరగోళానికి గురి చేయాలనే ప్రయత్నం చెయ్యడం చూస్తే నాకు చాలా బాధగా ఉంది.

ఎన్నికల మేనిఫెస్టోలో మేము కాపులకు రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పి 20 నెలలైంది. మధ్యలో కమీషన్ వేసి, ఆవిషయాన్ని అధ్యయనం చేయడానికి వారికి తొమ్మిది నెలల సమయమిచ్చాము. కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేశాం. ఇంతలోపల రెచ్చగొట్టాల్సిన అవసరమేంటని అడుగుతున్నాను. 2004వ సంవత్సరంలో ఎలక్షన్ మేనిఫెస్టోలో కాపులకు రిజర్వేషన్ కల్పిస్తామని చాలా క్లియర్‌గా వారు చెప్పారు. కానీ పట్టించుకోలేదు. ఆరోజు మాత్రం ఎవరూ మాట్లాడలేదు.

సాంఘిక సంక్షేమ సాధికారతకు సంబంధించి కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఉంది. చాలా స్పష్టంగా కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాలను బి.సిల్లో చేర్చడం గురించి ఉంది. స్వాతంత్ర్యం వచ్చి రాబోయే సంవత్సరానికి సుమారు ఏడు దశాబ్దాలవుతోంది. ఎన్నికలలో ఆ ప్రజలు సహకరించారు. మాకు కులాల తేడా లేదు. అరవై సంవత్సరాల నుంచి చెయ్యని పనిని మేము చేస్తుంటే, మీరు సంవత్సరంలో ఎందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి? నిధులెందుకు విడుదల చెయ్యాలి? కమీషన్ ఎందుకు వెయ్యాలని అంటూ, ఉద్యమం చేస్తామని ప్రతిపక్ష పార్టీ కులాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుంటే ఈ రాష్ట్రం ఎక్కడికిపోతుందని నేను అడుగుతున్నాను. అంతకుముందు దామోదరం సంజీవయ్యగారు, టంగుటూరి ప్రకాశంపంతులుగారు, నీలం సంజీవరెడ్డిగారు, జలగం వెంగళరావుగారు, కాసు బ్రహ్మానందరెడ్డిగారు, ఎన్.టి.రామారావుగారు వంటి ఎందరో మహానుభావులు ముఖ్యమంత్రులుగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించారు. వాళ్ళు ఏ కులానికి చెందినవారో ప్రజలెవరికీ తెలియదు. ఎన్.టి.రామారావుగారు తన 60వ సంవత్సరంలో కూడా సినిమా రంగంలో మకుటంలేని మహారాజుగా కొనసాగేవారు. అటువంటివ్యక్తి రాష్ట్రంకోసం రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రి అయితే ముఖ్యంగా పేదవాళ్ళకి ఆయన ఎన్.టిరాజా, ఎన్.టిరావా, ఎన్.టిరెడ్డా అనేది ఎవరికీ తెలియదు. కానీ ఎన్.టివోడని ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంలో తెల్లన్నమంటే తెలియని దాదాపు 30 శాతంమంది ప్రజలకు రెండు

రూపాయలకు కిలో బియ్యం అందచేసి నోట్లో ముద్ద అందించారు. దానికి కులాలతో పనిలేదు. ఎన్.టి.రామారావుగారు వచ్చాక రాజకీయాల్లో సమూలమైన మార్పులు జరిగినాయి. మధ్య తరగతి, పేదవర్గం నుంచి వచ్చిన కొత్తవారందరూ శాసనసభ్యులై మంత్రులయ్యే పరిస్థితి వచ్చింది. అంతకుముందు ఏరాజకీయ కుటుంబాలైతే పెత్తనం చేశారో వాళ్ళు తప్ప, వేరెవరూ ఉండేవాళ్ళు కాదు. ఇప్పుడు చంద్రబాబునాయుడుగారి డెడికేషన్, కమిట్‌మెంట్, హార్డ్‌వర్క్‌కితోడు వెంకయ్యనాయుడుగారు కూడా కేంద్రంలో మంత్రిగా ఉండి చేయూతనిస్తున్నారు. అలా చేయడాన్ని కూడా ఇద్దరూ నాయుళ్ళని చెప్పి మాట్లాడారు. ఈ జరిగే పరిణామాలు చూసిన తరువాత మీరు ఇబ్బందుల్లో ఉన్నారు, మీరు కేసుల్లో ఉన్నారు, మీకు రేపేంటో తెలియని పరిస్థితుల్లో ఈ రాష్ట్రం కూడా అదేవిధంగా అయిపోవాలని కోరుకోవడం న్యాయం కాదని మీకు తెలియజేస్తున్నాను.

ఈరోజు ఎస్.సి. ఉపప్రణాళికలో రూ.5878 కోట్లు, ఎస్.టి ఉపప్రణాళికలో రూ.1904 కోట్లు, బి.సి ఉపప్రణాళికలో రూ.6640 కోట్లు పెట్టాము. ఎస్.సి, ఎస్.టిలకు వంద శాతం నిధులు కేటాయిస్తున్నాం. బి.సిలకు కూడా ఖర్చుపెట్టాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా ఈ రోజు రేషన్‌లో 5 కేజీల బియ్యం ఇవ్వడమేగాక, ఎన్.టి.ఆర్ భరోసా పేరుతో నెలకి రూ.1000ల చొప్పున అర్హులైన వారికి పింఛన్లు కూడా ఇవ్వడం జరుగుతోంది. దానికి ఇంచుమించు రూ.5500 కోట్లు ఖర్చుపెడ్తున్నాము. వికలాంగులకు రూ.1500 రూపాయలిస్తున్నాము. దీపం పథకంలో భాగంగా ఇప్పటివరకూ 11 లక్షల మందికి దీపం కనెక్షన్‌లు ఇచ్చాము. గ్యాస్ కాకుండా కట్టెల పొయ్యితో వంట చేసుకుంటే 15రెట్లు అధికంగా కాలుష్యం ఉంటుందని చెప్పి ఇటీవల ఒక పత్రికలో చదివినట్లు నాకు గుర్తు. 2017 సంవత్సరం మార్చి నాటికి 100 శాతం గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలని చెప్పి ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

అలాగే, చేనేత ఋణమాఫీలు ఇంచుమించు రూ.110.96 కోట్లు విడుదల చేశాము. రైతుల ఋణమాఫీ విషయానికి వస్తే ఈ ఋణాల మాఫీ అసాధ్యమన్నారు. ఈ రాష్ట్రమేమీ మిగులు బడ్జెట్‌లో లేదు. తెలంగాణ మాదిరిగా వడ్డించిన విస్తరికాదు. ఇబ్బందులేంటో అన్ని పార్టీలకు, ప్రజలకు, అందరికీ తెలుసు. ఉన్నంతలోనే చెయ్యడానికి ఈ ప్రభుత్వం కమిటెడ్‌గా కృషి చేస్తోంది. దాదాపు రూ.7433 కోట్లు విడుదల చేశాము. మళ్ళీ ఇప్పుడు సెకండ్ ఫేజ్ చెయ్యాలని చూస్తున్నాము. ప్రతిపక్షాలు ఎన్నైనా మాట్లాడచ్చు. నేను ఒకటే ప్రశ్న వేస్తున్నాను. రూ.50,000లోపు ఋణాలు తీసుకున్న సుమారు 32 లక్షలమంది కుటుంబాలకు ఒకేసారి క్లియర్ అయిపోయిందా, లేదా? కనీసం దాన్నైనా మీరు ప్రశంశిస్తారా? ఒప్పుకుంటారా? అన్ని లక్షల పేద కుటుంబాలు బయటపడ్డాయా, లేదా? మొత్తం అయిదు ఫేజులుగా రూ.24,000 కోట్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వన్ ఫిఫ్త్ ఆఫ్ ది ఇన్‌స్టాల్‌మెంట్ ప్లస్ వడ్డీ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయం నేను తెలియజేస్తున్నాను.

అలాగే ఆక్వా విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను హబ్ ఆఫ్ వరల్డ్‌గా చెయ్యాలనే ఉద్దేశంతో ఉంది. మనకు 972 కిలోమీటర్లు ఆక్వా తీరముంది. అన్ని విధాలా రొయ్యలసాగు చేసే రైతుల్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది.

అదేవిధంగా మహిళలకు సంబంధించిన పొదుపులక్ష్మి పథకానికి ఇప్పటివరకు రూ.3761 కోట్లు విడుదల చేశాము. కాపు కార్పొరేషన్‌కు సంబంధించి ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.1000 కోట్ల ప్రొవిజను పెడుతున్నామని గవర్నర్‌గారి ప్రసంగంలోనే ఉంది. ఆ రూ.1000 కోట్లు ఇచ్చి తీరతాము. మా సర్వేపల్లి ప్రాంతంలో 22 కుటుంబాలుంటే ఐదు కుటుంబాలకే ఋణాలు అందచేస్తే, నేను మాట్లాడి 22 కుటుంబాలకి 22 లోన్లు ఏర్పాటు చేశాను. కాపులకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం చిత్తశుద్ధితో ప్రారంభమైంది.

మ.02.20

కాపులకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం చిత్తశుద్ధితో ప్రారంభమైంది. వచ్చే రెండు సంవత్సరాలలో ఆర్థిక సహాయం అందని ఒక్క కాపు కూడా నూటికి నూరు శాతం ఉండకూడదనేది ప్రభుత్వం లక్ష్యం. ఎన్.టి.ఆర్. వైద్య సేవ విషయంలో కూడా రెండు లక్షల యాభైవేల రూపాయలకు పరిమితి పెంచిందని కూడా అందరికీ తెలుసు. "తల్లీ-బిడ్డల ఎక్స్‌ప్రెస్" లాంటివి అనేకం ఉన్నాయి. పేదల ఆరోగ్యం విషయంలో కూడ మనం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాము.

ఇక నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ విషయానికి వస్తే, ఏడింటిలో 5 విశ్వవిద్యాలయాలైన IIT తిరుపతి, IISER తిరుపతి, IIM వైజాగ్, NIT తాడేపల్లిగూడెం, IIIT కర్నూల్ వంటి చోట్ల ఇప్పటికే కోర్సులు ప్రారంభించుకోగలిగాము. మరొక రెండు ఇన్‌స్టిట్యూట్స్ కేంద్రం నుంచి మంజూరు కావలసి ఉంది. మరొక విషయం ఏమిటంటే, 8,75,000 హెక్టార్లు వ్యవసాయ సంజీవని క్రింద టార్గెట్ పెట్టుకున్నాము. కేంద్రం దేశం మొత్తానికి 5,00,000 గుంటలు పెట్టుకుంటే, మన రాష్ట్రానికి 8,75,000 గుంటలు పెట్టుకున్నాము. మేము కూడా చూశాము. మొన్న మెట్ట ప్రాంతంలో రైతులు గుంటలు చేసుకునే వాటిని చూసి వచ్చాము. అవి కూడా సక్సెస్‌ఫుల్‌గా ముందుకుపోతున్నాయి. దాని వలన ఫలితాలు ఉంటాయని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. ఈరోజున మనం NREGS మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి, సుమారు 7,400 కి.మీ మేర సిమెంట్ రోడ్లు వేశాము. అవి నిర్మాణంలో ఉన్నాయి. ఈ సంవత్సరం కాకుండా వచ్చే రెండు సంవత్సరాలలో మరొక 5వేల కి.మీలు సిమెంట్ రోడ్లు పేదలు, ఎస్సీ,ఎస్టీ, బీసీల కాలనీలలో వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు శాంక్షన్ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అదేవిధంగా రాజకీయాలు ఎలా ఉన్నా మరుగుదొడ్ల విషయంలో నేను స్పీకర్‌గారిని తీసుకువెళ్ళి, జిల్లాల్లో సమీక్ష పెట్టించాము. ముఖ్యంగా వారి నియోజకవర్గంలో వారు ఏవిధంగా చేశారో, ఆస్ఫూర్తి తీసుకురావాలని మొదలు పెట్టించాము. Unfortunately, కేంద్రం అంతకుముందు unlimited గా individual sanitation క్రింద 12000 నుండి 15000 వరకు మరుగుదొడ్లు ఇచ్చింది. కేంద్రప్రభుత్వం అన్‌లిమిటెడ్‌గా ఇస్తుందని ఎక్స్‌పెక్ట్ చేశాము. అయితే ఇప్పుడు వాళ్లు ఒక మండలం యూనిట్‌గా తీసుకొని ఫస్ట్‌ఫేజ్ క్రింద 3గ్రామాలకు, సెకండ్ ఫేజ్ మూడు గ్రామాలకు, తరువాత థర్డ్ ఫేజ్‌లో మూడు గ్రామాలకు ఇస్తామన్నారు. నా ఉద్దేశమైతే అది రాష్ట్రప్రభుత్వమైనా, కేంద్రప్రభుత్వమైనా బడ్జెటు కేటాయింపు కొన్నింటికి పెరుగుతూ, కొన్నింటికి తగ్గుతుంటాయి. అవి పెట్టిన బడ్జెట్‌లో ఎక్స్‌పెండిచర్‌కి వచ్చేసరికి కోత పెరిగింది. ఈ రోజు ఇరిగేషన్ ఈ one and half year లో పెట్టిన బడ్జెట్‌కంటే క్రాస్ అయిపోయింది. కానీ మరుగుదొడ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజీ పడకూడదు. బిడ్డలు, ఆడవాళ్లు, ముసలివారు పడే బాధలు పడుతున్నారు. వర్షాలు, తుఫానులు వచ్చినపుడు, ఏదైనా అనారోగ్యం వచ్చినటువంటి సమయాలలో ఇంట్లో మరుగుదొడ్లు లేకపోవడం, మనతో పాటు పుట్టిన ప్రజలు, అన్ని బాధలు పడడం, మానసిక వేదన పడడం కరెక్ట్ కాదు. ఇప్పటి వరకు

ముఖ్యమంత్రిగారికి కూడా మేము అదే చెప్పాము. ఈ మధ్యనే డెసిషన్ కూడా ఇచ్చారు. ఇప్పటి వరకు కట్టిన వారందరికీ ఈరోజు వరకు నూటికి నూరు శాతం రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు చెల్లించింది. కేంద్రప్రభుత్వం కూడా ఈ విషయంలో పునరాలోచించాలనేది నా ఉద్దేశ్యం. ఇప్పటి వరకు నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల లావెట్రీస్ నిర్మాణంలో ఉన్నాయి. పట్టణ ప్రాంతాలలో 82 వేల మరుగుదొడ్లు నిర్మాణంలో ఉన్నాయి. ఎన్.టి.ఆర్. నవ నిర్మాణ పథకానికి అంతకు ముందు 70 వేలు, లక్ష రూపాయలు వస్తే, ఇప్పుడు ఇంటికి రూ.2,75,000 దానికి మరుగుదొడ్ల అదనంగా కలిపితే రూ.2,90,000 వస్తున్నాయి. అయితే, నా ఉద్దేశ్యం దానిలో కూడా Pre-fabricated structures అందించడానికి అనేక పెద్ద కంపెనీలు ముందుకు వస్తున్నాయి. ఆదాయం ఆలోచించకుండా సేవ చేసే విషయంలో పెద్ద కంపెనీలు ముందుకు వస్తున్నాయి. వాటి విషయమై ప్రజా ప్రతినిధులు మాట్లాడుతుంటే, అదే రూ.2,90,000/-కి comfortable house పేదవారికి అందించడానికి అవకాశం ఉంది. అటువంటి ఏజెన్సీలతో మేము అప్రోచ్ అవుతున్నామని మీ అందరికీ నేను తెలియజేస్తున్నాను.

ఈరోజు విద్యుత్ సరఫరా విషయంలో లాసెస్ తగ్గించడంలో 10.29శాతం మనం తగ్గించుకోగలిగాము. ఈ విషయంలో భారతదేశంలో మనం ఆదర్శంగా నిలిచాము. మనకు 974 కి.మీ సముద్రతీర ప్రాంతం ఉండటం అడ్వాంటేజ్. ఈ విషయంలో యాక్ట్ ఈస్ట్ పాలసి ఒకటి తీసుకువస్తుంది. దానిలో పోర్ట్ ఆధారిత పరిశ్రమలు మనకు వచ్చే అవకాశం ఉంది. పరిశ్రమలు మన రాష్ట్రానికి వస్తే, మన కోస్తా తీరాన్ని logistic hub గా భారతదేశానికి gateway గా అభివృద్ధి చేస్తే బావుంటుందనేది ఈ ప్రభుత్వం ఆలోచన. మనకు దుగ్గిరాజపట్నం కేంద్రప్రభుత్వం ప్రకటించిన, బిల్లులో పెట్టిన ఓడరేవు. కొన్ని వేల కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం ఖర్చుపెట్టి ఓడరేవు నిర్మించాలి. రెండు సంవత్సరాలు అయిపోతుంది, 21 మాసాలు అయిపోయింది. కేంద్రం, రాష్ట్రం కలిసి ఆలోచించుకోవాలి. దుగ్గరాజపట్నం అసాధ్యమని అనుకుంటే, అన్ని ఆలోచించే ప్రకటించారు. మద్రాసు మరియు దాని ప్రక్కనున్నటువంటి ఇతర పోర్టులన్నీ కూడా over crowd అయిపోయింది. కృష్ణపట్నం పోర్టు ఉంది, మధ్యలో దుగ్గరాజపట్నం పోర్టు వస్తే, కర్ణాటకకి లాభదాయకంగా ఉంటుంది. మనకి, కర్ణాటకకి మధ్యలో దుగ్గరాజపట్నం పోర్టు రావాల్సిన అవసరం ఉంది. లేదూ కేంద్రం పరిశీలించిన పిదప ఇది అసాధ్యమని భావిస్తే రామాయపట్నం తీసుకురండి. ఏదేమైనా ఆంధ్ర రాష్ట్రం విభజన బిల్లులో పెట్టిన ఓడ రేవు విషయంలో నిర్ణయం తీసుకోకుండా ఉండడం ప్రజలకు బాధగా ఉంది.

అదేవిధంగా, రాష్ట్రవిభజన తరువాత విజయవాడ, రాజమండ్రి, తిరుపతి పట్టణాల్లో 59 శాతం ట్రాఫిక్ పెరిగింది. దానికి సంతోషం. అదేవిధంగా ఇంకా కూడా పరిశ్రమలు వస్తే, పెట్టుబడులు వస్తే ఇంకా అవసరాలు పెరుగుతాయి.

అదేవిధంగా మన రాష్ట్రానికి ఐదు విమానాశ్రయాలు కావాలని కేంద్రప్రభుత్వాన్ని మన రాష్ట్రం కోరడంతో భోగాపురం, దగదర్తి, ఓర్వకల్లు, నాగార్జునసాగర్, దొనకొండ వీటన్నింటికీ దాదాపు 1300 ఎకరాల భూమి కావాలంటే అధికారులతో కలసి మేము ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగింది. రైతులతో కూడా మాట్లాడుతున్నాము. కేంద్రప్రభుత్వం కూడా రూ.274 కోట్లు ప్రకటించింది. అందుకు కేంద్రానికి కూడా ఈ విషయంలో కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. అట్లే కేంద్ర ప్రభుత్వం 1250 కిలోమీటర్లు జాతీయ రహదారులుగా ప్రకటించడాన్ని కూడా

ఆహ్వానించాల్సిన అవసరం ఉంది. వాటిని దాదాపు రూ.70 కోట్లతో పూర్తి చేయడం జరుగుతుంది. వీటన్నింటినీ కేంద్రప్రభుత్వం ఇతర రాష్ట్రాలతో రొటీన్‌గా తీసుకోకుండా, మన రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా, రెవెన్యూ లోటులో ఉన్నటువంటి రాష్ట్రంగా, వనరులు లేని రాష్ట్రంగా, పెట్టుబడులు, ఉద్యోగాలు, ఉపాధి లేని ప్రత్యేక రాష్ట్రంగా చూడాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రిగారు ఆ దిశగా ఆలోచించాలి. మొన్న విశాఖలో జరిగినటువంటి ప్రోగ్రాంలో కోరడం జరిగింది.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు : ప్రత్యేక హోదా విషయం గురించి చెప్పారా?

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి: ప్రత్యేక హోదా విషయంలో అందరం కలసి సాధించుకోవాల్సిన అవసరం ఉంది. వెంకయ్యనాయుడి గారితో కూడా చెబుతుంటాను. భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లోని డిమాండ్లతో దీనిని ముడిపెట్టకుండా, ఎందుకంటే పార్టీలకు అతీతంగా ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు బిల్లులో చేర్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ఇప్పటికే 21 మాసాలు పూర్తి అయ్యాయనేది నా ఉద్దేశ్యమని తెలుపుతున్నాను.

ఏదేమైనా నేను ఏమని అంటున్నానంటే, క్లిష్టమైన పరిస్థితుల్లో రాష్ట్రవిభజన తరవాత రాష్ట్రంలో ఎన్ని పార్టీలున్నప్పటికీ గెలుపు, ఓటములు ప్రక్కనబెట్టి మనం అనుకున్న పెట్టుబడులు వచ్చి ఓడరేవులు, విమానాశ్రయాలు, పరిశ్రమలు వస్తే, ఉద్యోగాలు వస్తే ప్రజలు సంతోషంగా ఉంటారు.

మ. 2.30

అధ్యక్షా, ఎన్నికల సమయంలో పోరాడుకుంటాము. అందులో ఎటువంటి అనుమానం లేదు. కానీ, ప్రతి దానినీ రాజకీయం చేసి, మీడియాలో కన్‌ఫ్యూజ్ చేసి, ప్రజలను అయోమయపరచి ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి రావాలనుకున్నా కూడా, అమరావతిలో అదంట, లేకపోతే ఇదంట, కులాల చిచ్చంట, రైళ్ళు తగలబెడుతున్నారంట, ఇంకోటి ఏదో చేస్తున్నారంట అని అంటుంటే, మన భవిష్యత్తు ఏమవుతుందనేది ఒకటే బాధ కలుగుతోంది. ఏది ఏమైనా గవర్నరుగారి ఉపన్యాసంలో ఈ రాష్ట్రం గురించి, ఈ రాష్ట్ర భవిష్యత్తు గురించి మాట్లాడారు. మనందరం కలిసి ఈ రాష్ట్ర భవిష్యత్తుకి మనవంతు కృషి చేయవలసిన అవసరం ఉందని తెలియజేస్తూ, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను, నమస్కారం.

శ్రీ అంగర రామ్మోహన్ : అధ్యక్షా, ఇప్పటికే సమయం మధ్యాహ్నం 2.30 అయింది. అసెంబ్లీ కూడా ఈరోజుకు వాయిదా పడింది.

డా. పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, ఇప్పటికే సమయం మ.2.30 అయింది. ఇప్పటివరకూ సభ్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారు మాట్లాడారు. ఇక సభ్యులు శ్రీ గౌనివారి శ్రీనివాసులు మాట్లాడితే ఇంకా సమయం ఎక్కువ అవుతుంది కావున రేపు ఉదయం అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ జి. శ్రీనివాసులు మొదలు పెట్టి, వదిలేస్తారు. ఒక్క నిముషం మాట్లాడండి.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపైన గౌరవనీయులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరచే అవకాశం నాకు ఇచ్చినందుకు సంతోషిస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again tomorrow, the 9th March, 2016 at 10.00 a.m.

(Then, the House adjourned at 2-33 p.m.)

* * *